ఆంధ్రప్రదేశ్  శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధ వారం,  మార్చి 3, 2010

పదకొండవ సమావేశము, సంపుటము II, నంబరు.5

విరోధినామ సంవత్సర పాల్గుణ బ.3

**WEDNESDAY, THE 3RD MARCH, 2010**

**ELEVENTH SESSION, VOLUME II, NO.5**

**12 PHALGUN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**
**అధికార నివేదిక**
**బుధ వారం, మార్చి 3, 2010**

**విషయ సూచిక**

1. సభా కార్యక్రమం ః
   విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. సభా సమక్షంలో ఉంచిన పత్రం ః

4. ప్రత్యేక ప్రస్తావనలు ః

5. అర్జీల సమర్పణ ః

6. 2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ ః
   (సాయంత్రం గం. 4.30 లకు సభ తిరిగి ప్రారంభం)
   బడ్జెట్‌పై సాధారణ చర్చ కొనసాగింపు.

7. మహిళా రిజర్వేషన్ బిల్లుపై తీర్మానం ఆమోదం ః

8. 2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు ః

* * * * *

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
**2010,** మార్చి **3** వ తేది, బుధ వారం
పదకొండవ సమావేశపు పదకొండవ రోజు

(సభ ఉదయం **10.00** గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

*( సభ సమావేశమవగానే ప్రతిపక్ష సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు చేపట్టవలసిందిగా కోరుతూ తమ తమ స్థానాలలో లేచి నిలుచున్నారు. )*

MR. CHAIRMAN: Now Question Hour.

SRI P. NAGESHWARA RAO (ASSEMBLY) : We have given one Adjournment Motion.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : ఎస్ఇజడ్‌లకు సంబంధించి గతంలో చర్చించిన దాని వల్ల సమాధానం పొందలేకపోయాము. అసలు రాష్ట్రంలో ఇచ్చిన సెజ్‌లకు, ఎన్ని ఎకరాలు కేటాయించడం జరిగింది. ఎన్ని పరిశ్రమలను పెట్టారు? ఎంత మందికి ఉద్యోగాలు కల్పించారు? అగ్రిమెంట్‌ని వయిలేట్ చేసి ఈనాటి వరకూ పరిశ్రమల పెట్టకపోవడానికి కారణాలు ఏమిటి? అటువంటప్పుడు ఆ ల్యాండ్స్ తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకున్నారా?

మిస్టర్ ఛైర్మన్ : రూల్ 311 క్రింద తీసుకుందాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: హైదరాబాదు పరిసర ప్రాంతాలలో, రంగారెడ్డి, మెదక్ మొదలగుచోట్ల రిసార్ట్స్ చాలా కట్టారు. అందులో సభ్య సమాజం సిగ్గుపడే విధంగా కామకేళి విలాసాలకు, పేకాటకు, ఇతరత్రా వాటికి వినియోగిస్తున్నారు. పోలీసులు, ఇతర లైసెన్సు ఇచ్చేవారు విచక్షణా అధికారాన్ని ఉపయోగించి వాటి మీద చర్యలు తీసుకోకపోవడంవల్ల విచ్చలవిడిగా ఇటువంటివి పట్టుపడుతున్నాయి. మొన్న దాడి చేస్తే 21 జంటలు అటూ, ఇటూ పట్టుపడ్డాయి. ఈ విషయంలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు చెడిపోతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్: రూల్ 70 క్రింద notice ఇవ్వండి.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః హైదరాబాద్ పరిసర ప్రాంతాలు చెడిపోతున్నాయి. దీని మీద చర్యలు తీసుకోవాలి.

మిస్టర్ ఛైర్మన్ః మీరు మరొక ఫార్మ్‌లో రండి. నేను అలా చేస్తాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అలాగే సార్.

శ్రీ బి. మోహన్‌రెడ్డి (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ః అధ్యక్షా, మేము జూనియర్ లెక్చరర్ల అపాయింట్‌మెంట్‌కి సంబంధించి రూల్ 311 క్రింద మూడు రోజుల క్రిందట నోటీసు ఇచ్చాము. ఇంతవరకూ చర్చకు రాలేదు. దానిని టేకప్ చేయలేదు.

MR. CHAIRMAN: I am referring to the Adjournment Motions received by me from the Floor Leaders.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) ః అధ్యక్షా, కల్కి భగవాన్ పేరుతో అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. అవినీతి, అక్రమం, చీకటి వ్యాపారంతో భక్తులను మోసం చేసి కోటానుకోట్ల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. చాలా తీవ్రమైన విషయం. మొత్తం భక్తులందరిని, ప్రజలందరిని మోసం చేసి అక్రమ సంపాదన కట్టలు కట్టలు పోగు చేసుకొన్న పరిస్థితి ఉంది. ఇటువంటి బాబాల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. అటువంటి వాటిని సభలో చర్చించుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి చర్చించడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: You come in another form so that I will examine and consider.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, చిత్తూరు జిల్లా చాలా ఆధ్యాత్మికమయినది. ఆ జిల్లా పేరు మీద ఇటువంటివి చేయడం బాగా లేదు. అక్కడ భూములన్నీ కబ్జా చేశారు.

మిస్టర్ ఛైర్మన్ః ఇలాగే అందరూ మెన్షన్ చేస్తూ ఉండండి. ఆయన మెన్షన్ చేశారుకదా? సమయం వృధా అవుతుంది. ఒకొక్కరూ ఒక్కో నిమిషం వృధా చేస్తున్నారు. Question No.91.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు</u>

## CLOUD SEEDING PROGRAMME

Q. No. 91 (3781)

SRI MALLULA LAKSHMI NARAYANA (WEST GODAVARI), SRI MUNDLA VENKATA SIVA REDDY (KADAPA, ANANTAPUR, KURNOOL),SRI BOMMIDI NARAYANA RAO (WEST GODAVARI) ;

Will the Minister for Agriculture, Rain Shadow Areas development be pleased to state:

a) Whether it is a fact that Cloud Seeding Programme in the State is being stopped;
b) The details of the areas in which the said programme has been conducted so far together with the amount spent for the same; and
c) The details of the rain fall registered in various areas due to the said programme during the last 3 years?

MINISTER FOR AGRICULTURE, HORTICULTURE, SERICULTURE & RSAD (SRI N. RAGHUVEERA REDDY)

a) Cloud Seeding Operations are suspended for one year during 2010-2011.

b) i) The Cloud Seeding Programme has been conducted in 12 Rain Shadow Districts of A.P., namely Medak, Karimnagar, Mahabubnagar, Rangareddy, Nalagonda, Kurnool, Kadapa, Chittoor, Anantapaur, Guntur, Prakasham and Nellore.

ii) The total amount spent by the Government on Cloud Seeding from 2003 onwards is Rs.83,73,57,179/-. The details are placed on the Table of the House.

c) The details of estimate of rainfall in 12 RSAD Districts are placed on the Table of the House.

Answer to the Question (b)

The Statement showing the total amount spent by the Government on Clud Seeding from 2003 to 2009.

| **Sl.No.** | **Cloud Seeding** | **Year wise expenditure incurred so far** |
|---|---|---|
| 1 | 2003 | 2,67,00,000/- |
| 2 | 2004 | 20,02,52,282/- |
| 3 | 2005 | 21,50,12,215/- |
| 4 | 2006 | 6,50.,00.000/- |
| 5 | 2007 | 29,73,51,238/- |
| 6 | 2008 | 2,08,09,500/- |
| 7 | 2009 | 1,22,31,944/- |
| | Total | 83,73,57,179/- |

Answer to the question (c)

The Statement showing the estimate of enhancement of rainfall in various areas during the last 3 years.

Cloud Seeding Operations-2007, 16 Jul - 12 Nov 07 (120 days)

| District Name | Cumulative Rainfall (mm) during seeding period (120 days) | Cumulative Rainfall (mm) under zone of influence due to seeding | Influenced Mandals | % rainfall enhanced due to seeding |
|---|---|---|---|---|
| Anantapur | 29914.9 | 7844.9 | 63 | 25.0 |
| Chittoor | 36519.8 | 3784.6 | 66 | 10.4 |
| Kadapa | 33060.7 | 5736.7 | 48 | 17.4 |
| Kurnool | 29145.0 | 6012.7 | 54 | 20.6 |
| Mahaboobnagar | 30502.8 | 11029.8 | 64 | 36.2 |
| Karimnagar | 33958.3 | 5009.9 | 53 | 14.8 |
| Nalgonda | 32180.0 | 9771.6 | 59 | 30.4 |
| Medak | 19508.4 | 2298.5 | 43 | 11.8 |
| Nellore | 10687.3 | 632.0 | 13 | 5.9 |
| Rangareddy | 17472.4 | 5031.9 | 34 | 28.8 |
| Prakasham | 22548.9 | 2391.9 | 45 | 10.6 |
| Adilabad | 8312.0 | 558.1 | 12 | 6.7 |
| Guntur | 19110.6 | 2163.8 | 31 | 11.3 |
| **Total** | **322921.1** | **61910.4** | **575** | |

(% rainfall enhanced due to seeding in the year 2007 = 19.17)

Cloud Seeding Operations-2008, 25 Jul - 24 Nov 08 (120 days)

| District Name | Cumulative Rainfall (mm) during seeding period (120 days) | Cumulative Rainfall (mm) under zone of influence due to seeding | Influenced Mandals | % rainfall enhanced due to seeding |
|---|---|---|---|---|
| Anantapur | 26488.0 | 5424.4 | 61 | 20.0 |
| Chittoor | 229931.3 | 3243.9 | 64 | 10.8 |
| Kadapa | 2083.5 | 5427.3 | 50 | 26.1 |
| Kurnool | 21451.5 | 3748.4 | 54 | 17.5 |
| Mahaboobnagar | 21878.7 | 4491.6 | 64 | 20.5 |
| Karimnagar | 4046.2 | 14.8 | 8 | 0.4 |
| Nalgonda | 30224.8 | 3348.4 | 59 | 11.1 |
| Medak | 23335.7 | 1509.4 | 41 | 6.5 |
| Nellore | 22028.3 | 2063.8 | 37 | 9.4 |
| Rangareddy | 18445.9 | 3157.0 | 32 | 17.1 |
| Prakasham | 9531.7 | 9531.7 | 26 | 7.3 |
| Guntur | 3824.7 | 396.8 | 9 | 10.4 |
| **Total** | **232022.3** | **42357.5** | **505** | |

(% rainfall enhanced due to seeding in the year 2008 = 18.25)

Cloud Seeding Operations-2009, 20 Jul - 23 Nov 09 (120 days)

| District Name | Cumulative Rainfall (mm) during seeding period (120 days) | Cumulative Rainfall (mm) under zone of influence due to seeding | Influenced Mandals | % rainfall enhanced due to seeding |
|---|---|---|---|---|
| Anantapur | 26621.3 | 7678.8 | 63 | 28.84 |
| Chittoor | 19857.6 | 1570.6 | 43 | 7.91 |
| Kadapa | 22592.6 | 3233.0 | 51 | 14.31 |
| Kurnool | 28015.6 | 5063.8 | 50 | 18.07 |
| Mahaboobnagar | 31015.9 | 10306.8 | 63 | 27.84 |
| Karimnagar | 17616.8 | 835.2 | 40 | 4.74 |
| Nalgonda | 21994.2 | 5821.0 | 57 | 26.47 |
| Medak | 19557.6 | 1219.6 | 45 | 6.24 |
| Nellore | 9668.6 | 337.6 | 16 | 3.49 |
| Rangareddy | 18459.5 | 2597.7 | 33 | 14.07 |
| Prakasham | 6177.9 | 282.6 | 13 | 4.57 |
| Guntur | 2979.2 | 292.7 | 7 | 9.82 |
| **Total** | **230556.7** | **39239.0** | **481** | |

(% rainfall enhanced due to seeding in the year 2009 = 17.01)

* Zone of influence is taken as 50 km radius from the point of seeding.

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణః మంత్రిగారు ఈ సంవత్సరం మేఘ మథనం కార్యక్రమాన్ని నిలుపుచేస్తామని తెలియచేయడం జరిగింది. గత 6 సంవత్సరాల నుండి మేఘ మథనం కార్యక్రమాల అనుభవం వల్ల ఈ కార్యక్రమాలు నిలిపివేస్తారా? ప్రజల దృష్టిలో గత 6 సంవత్సరాల నుండి కూడా ఈ మేఘ మథనం వల్ల సరైన సత్ఫలితాలు లేవని ఒక అభిప్రాయం ఏర్పడింది. దానికి సంబంధించి రాష్ట్రంలో, మన పక్క రాష్ట్రాలయిన మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడులలో ఈ కార్యక్రమాలను మొదట్లో ప్రారంభించి దీని వల్ల సరైన ఉపయోగాలు లేవని పక్కన పెట్టడం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువ పరిశోధనలు జరిగిన ఆస్ట్రేలియా, అమెరికా మొదలైనచోట్ల ఈ కార్యక్రమాలను పక్కన పెట్టడం జరిగింది. ఈ 6 సంవత్సరాల కాలంలో వర్షాలు కురుస్తున్నప్పుడు, కుంభవృష్టి పడుతున్నప్పుడు మేఘ మథనం చేసి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారు. దాని వల్ల ఫలితం లేదనే అభిప్రాయం ప్రజలలో ఉంది. ఈ మేఘమథనం వల్ల ఫలితాలు ఉంటే ఈ రోజు ఈ రాష్ట్రంలో కరవు మండలాలు ప్రకటించవలసిన అవసరం ఏమి ఉందని తమ ద్వారా మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డిః మంత్రిగారు సమాధానం చెబుతూ, ఒక సంవత్సరం సస్పెండ్ చేశామన్నారు. ఇది మొత్తం అవినీతిమయం అయింది. అవాస్తవపాలైంది. ఈ పరిస్థితుల్లో దీనిని ఆపారు అన్న మాట వాస్తవం. గత ఆరు సంవత్సరాల నుండి దీనికి సంబంధించి ఎంత అవినీతి జరిగింది. దాని మీద ఎంక్వయిరీ చేసి చర్య తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉన్నదా? మంత్రిగారి సమాధానాల్లో క్రిందటి మూడు సంవత్సరాల వర్షపాతం 19,18,17 శాతం వరకూ అని పేపర్లో ఇవ్వడం జరిగింది. ఇంత శాతం వర్షపాతం ఉపయోగపడే పరిస్థితి ఉన్నప్పుడు ఎందుకు దీనిని ఆపాలి? 16 నుండి 19 శాతం వర్షపాతం తక్కువగా ఉందని రబీలో 1,048 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. 19 నుండి 20 శాతం వర్షపాతాన్ని మనం రాబట్టుకోగలిగినప్పుడు ఇదంతా నిజంగా జరిగిందా, ఇది కేవలం మాకు జవాబు చెప్పడానికి చెప్పారా? పూర్తి స్థాయిలో ఎంక్వయిరి చేసి, బాధ్యులైన అధికారులను శిక్షించవలసిన అవసరం ఉందని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగినట్లు మేఘమథన కార్యక్రమం అనేది గత ఏడు సంవత్సరాలుగా అంటే 2003వ సంవత్సరం నుండి రాష్ట్రంలో జరుగుతోంది. ప్రక్క రాష్ట్రాలలో దీనిని ఆపివేశారని సభ్యులు అన్నది వాస్తవమే. అక్కడ రెండు, మూడు సంవత్సరాలు చేసి ఆపేశారు. భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్ **కైపెక్స్** అనే ప్రోగ్రాంను "*cloud erosion interaction and precipitation enhancement experiment*" గత సంవత్సరం నుండి ప్రారంభించడం జరిగింది. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెట్రోలజీ డిపార్టుమెంటు వాళ్లు గత సంవత్సరం నుండి ప్రారంభించిన కార్యక్రమంలో క్లౌడ్స్ మెజర్‌మెంట్ మాత్రమే చేశారు. రాష్ట్రంలో చేస్తున్న కార్యక్రమాలను కూడా అనుసంధానం చేసుకొని క్లౌడ్స్ మెజర్‌మెంట్ చేశారు. మామూలుగా మేఘాలలో సీసీఎన్ 1-3 మైక్రాన్లు ఉండాలి. వర్షాభావ జిల్లాలైన అనంతపురం లాంటి జిల్లాలలోని మేఘాలలో సీసీఎన్ కేవలం 0.5 మైక్రాన్ సైజు మాత్రమే ఉన్నందున ఈ ప్రాంతాలు వర్షాభావ ప్రాంతాలుగా ఉండిపోతున్నాయని వాళ్లు గమనించారు. దీనిని మరల మేఘమథనం చేయడం ద్వారా ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయని కూడా చెప్పడం జరిగింది.

అధ్యక్షా, 2010, 2011,2012 సంవత్సరాలలో అంటే వచ్చే మూడు సంవత్సరాలలో ఈ సీజనుతో మొదలుకొని భారత ప్రభుత్వం ఈ క్లౌడ్ సీడింగ్ ఆపరేషన్‌ను చేస్తుంది. దీనికి సంబంధించి టెండర్లను పిలవడం, ఫైనలైజ్ చేయడం కూడా జరిగింది. రెండు విమానాల ద్వారా ఈ క్లౌడ్ సీడింగ్ ఆపరేషన్‌ను చేయబోతున్నారు. ఈ కార్యక్రమాన్ని 2012 వ సంవత్సరం వరకు కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పటికే రాష్ట్రంలో ఇటువంటి కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్నాం కాబట్టి వచ్చే మూడు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం చేయబోయే దానిని మన రాష్ట్రంలోనే ఎక్కువగా చేయాలని కోరడం జరిగింది.

అధ్యక్షా, ఇతర దేశాలలో మేఘమథనం కార్యక్రమాన్ని ఆపేశారని గౌరవ సభ్యులన్న మాట వాస్తవం కాదు. ఆస్ట్రేలియా, చైనా, అమెరికా, ఇజ్రాయల్, జపాన్, రష్యా, కెనడా లాంటి 25 దేశాలలోఈనాటికీ క్లౌడ్ సీడింగ్ ఆపరేషన్ జరుగుతోంది. అమెరికాలో అయితే గత 50 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం జరుగుతోంది. www.weathermode.com అనే వెబ్‌సైట్‌లో ఏఏ దేశాలలో మేఘమథన కార్యక్రమం చేస్తున్నారనే విషయంపై స్పష్టమైన సమాచారం ఉంది కాబట్టి దయచేసి ఆ వెబ్‌సైట్‌ను చూడమని సభ్యులను కోరుతున్నాను. అమెరికా లాంటి దేశాలలో బీమా కంపెనీలు కూడా వెదర్ బేస్డ్ ఇన్సూరెన్స్ చేస్తారు. రావలసిన వర్షం రానప్పుడు ఇన్సూరెన్సు కంపెనీలే అక్కడ మేఘ మథనం కార్యక్రమాన్ని చేపట్టి, ఇన్సూరెన్స్ చేసిన వాళ్లకు నష్టం కలుగకుండా చూస్తున్నాయి. Please go through the concerned Website also.

అధ్యక్షా, మేఘమథనానికి సంబంధించి రాష్ట్రంలో ఏదో అవినీతి జరిగిందని ప్రజలు అనుకుంటున్నారు కాబట్టి దీని మీద విచారణ చేయాలని గౌరవ సభ్యులు కోరుతున్నారు. 2004వ సంవత్సరం నుండి చాలా పారదర్శకంగా అంటే గ్లోబల్ టెండర్లను పిలవడం ద్వారా ఈ కార్యక్రమాన్ని జరిపించడం జరుగుతోంది. Prl. Secretary, RSAD, Commissioner, Disaster Management, Prl. Secretary, Agriculture, Prl. Secretary, Finance, Director of Science & Technology, Director General of WALMTARI, Director of IMD, Institute of Tropical Metrology, Pune and JNTU లతో కూడిన కమిటీ, దీనికి సంబంధించి టెండర్లను పిలవడం, ఫైనలైజ్ చేయడం జరుగుతుందనే విషయాన్ని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. టెండర్లను పిలవకుండా ఒక్క 2003 వ సంవత్సరంలో మాత్రమే నామినేషన్ పద్ధతిలో ఇవ్వడం

జరిగింది తప్ప మిగిలిన అన్ని సంవత్సరాలకు కూడా గ్లోబల్ టెండర్లను పిలవడం ద్వారా దీనిని కొనసాగించడం జరిగిందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, 2004 సంవత్సరంలో కురవవలసిన వర్షం కంటే 4.76 శాతం అదనంగా కురిసినట్లు అనాలసిస్ ఉంది. మేఘమథనం వల్ల ప్రతి సంవత్సరం అదనంగా వర్షం కురుస్తూనే ఉంది. 2005లో 13 శాతం, 2006లో 14 శాతం, 2007లో 19 శాతం, 2008లో 18 శాతం, 2009లో 17 శాతం అదనంగా వర్షపాతం నమోదయింది. ఈ అనాలసిస్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసింది కాదు. మేఘమథనం మీద నాలుగు సార్లు అంతర్జాతీయ వర్కుషాపులను, రెండు సార్లు జాతీయ వర్కుషాపులను రాష్ట్రంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ఆ వర్క్‌షాపులలో అనలైజ్ చేసిన తరువాత మాత్రమే అదనంగా వర్షపాతం నమోదైన విషయాన్ని తెలియపరచడం జరిగింది. ఎక్కడైతే మేఘమథనం జరిగిందో, దాని ఇంపాక్ట్ 50 కి.మీ ల రేడియస్‌లో ఉంటుంది. ఇవన్నీ కూడా సైన్టిఫిక్ సపోర్టుతో చెపుతున్నటువంటివి.

అధ్యక్షా, ఈ సంవత్సరం మేఘమథన కార్యక్రమాన్ని ఆపడానికి గల కారణం .. ఫేయిలయ్యిందని కాదు లేక విజయవంతమైందని కాదు, గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం ప్రకారం ఈ సంవత్సరానికి మాత్రమే సస్పెండ్ చేయడం జరిగింది. భారత ప్రభుత్వం కూడా ఇటువంటి కార్యక్రమాన్నే చేస్తుంది కాబట్టి Let us take their support. అవసరాన్ని బట్టి మరల చూస్తాం. దీనిని శాశ్వతంగా క్యాన్సిల్ చేయలేదు కాబట్టి దీనిలో సభ్యులకు ఎటువంటి అనుమానాలు ఉండాల్సిన అవసరం లేదు. ఈ ప్రోగ్రాం వల్ల దుర్భిక్ష ప్రాంతాలలో ఉపయోగం ఉంటుందని భారత ప్రభుత్వం కూడా గుర్తించింది కాబట్టి రాబోయే రోజులలో మరల భారత ప్రభుత్వం యొక్క సపోర్టును తీసుకొని అవసరాన్ని బట్టి కంటిన్యూ చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : 2003 వ సంవత్సరంలో కూడా మేఘ మథనం చేసినట్లు చెపుతున్నారు.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, 2003లో నామినేషన్ పద్దతిలో చేశామని మంత్రి గారు చెబుతున్నారు. గత ఆరు సంవత్సరాలుగా **అగ్ని ఏవియేషన్ కంపెనీ** ఒక్కటి మాత్రమే గ్లోబల్ టెండర్లలో సెలక్టు అయిందా? వాళ్లే ఈ పనిని చేయవలసిన పరిస్థితి వచ్చిందా అనేది నా ప్రశ్న. అలాగే, 12 జిల్లాలలో 473 మండలాలలో ఈ మేఘమథనం కార్యక్రమాన్ని చేస్తున్నప్పటికీ, 18 శాతం, 19 శాతం, 20 శాతం అదనంగా వర్షపాతం నమోదైందని చెబుతున్న నేపథ్యంలో 1068 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఇది ఖచ్చితంగా ఫాల్సే. వాళ్ల అవసరాలను బట్టి చేసుకున్నారు. ప్రభుత్వ ధనం దుర్వినియోగం అయింది. రాష్ట్రం మొత్తం మీద 16 శాతం వర్షపాతం తక్కువగా ఉన్నప్పుడు మేఘమథనం వల్ల అధిక వర్షపాతం నమోదైతే దేశంలోను, రాష్ట్రంలోను, ప్రపంచంలోను కరవు అనేది లేకుండా చేయవచ్చు. కొంచెం ఆలోచించి వాస్తవాలను బయటకు చెబితే బాగుంటుందని మా ఉద్దేశ్యం.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, మనం క్షీరసాగర మథనాన్ని విన్నాం. అక్కడ కొంత నష్టం జరిగింది, కొంత ఉపకారం జరిగింది. మేథోమథనం.. మీలాంటి మేదస్సు ఉన్న వాళ్లంతా మేథోమథనం చేస్తే మంచి గ్రంథాలు బయటకు వచ్చి సమాజానికి కొంత ఉపకారమే జరిగింది. ఇక మేఘమథనం విషయంలో జలరాశులు బదులు ధనరాశులు ప్రవహించి కొందరి జేబులలోకి వెళ్లాయని విన్నాం. దీని మీద ఏమైనా విచారణ

జరిపిస్తారా అనేది నా ప్రశ్న. మంత్రి గారు ప్రపంచ పరిజ్ఞానాన్ని అంతటిని పరోక్షంగా సభ ముందు ఉంచారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి గారు బలపరుస్తున్నట్లుగానే నాకు అనిపించింది. దీని మీద మంత్రి గారు తీవ్రంగా వాచో మథనంతో చెప్పారు. అటువంటప్పుడు రద్దు చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది. మంత్రిగారికున్న వాచో మేథస్సుతో ముఖ్యమంత్రిగారైన రోశయ్య గారిని కూడా ఒప్పించి..

(సభలో నవ్వులు)

నేను స్వచ్ఛమైన తెలుగులోనే మాట్లాడుతున్నాను. మథనం అంటే తప్పు ఏమీ కాదు. మనదురదృష్టమేమిటంటే తెలుగు పదాలు మనకు దూరమైనాయి. అచ్చమైన తెలుగు పదాలను అర్థం చేసుకునే రీతిలో పెద్దలం కూడా లేము. అది మన దురదృష్టం. సభ్యులకు ఏమైనా అర్థం కాకపోతే చెప్పగల శక్తి నాకుంది. ఈ మేఘమథనం మీద ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి **జలరాశి మీద సభా సంఘాన్ని** వేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పటికి మూడు సంవత్సరాల నుండి చూస్తున్నాం. ఒక్క సభా సంఘాన్ని అయినా వేసే హక్కు ఈ సభకు ఉందా? లేదా? అని ప్రజలు అడుగుతుంటే సమాధానం, చెప్పలేకపోతున్నాం కాబట్టి ఇప్పుడైనా పరిశీలిస్తారనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాను.

ఉ.10.20

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఏదన్నా అడిగితే మంత్రిగారు వెబ్‌సైట్ చూడమని చెబుతున్నారు. యెంతమంది సభ్యులకు ఇంటర్‌నెట్ చూడడం వచ్చుసార్. లేదంటే, ఆ సదుపాయాన్నైనా కల్పించవలసిందిగా కోరుతున్నాను. రూ.83కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు పెడితే వాటివల్ల ఉపయోగమెంత, పండిన పంట ఎంత, వచ్చిన ఆదాయమెంత అనేటువంటి వివరాలను తెలియచేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి. లక్ష్మీనారాయణ (అసెంబ్లీ) : అధ్యక్షా, మంత్రిగారు 2003 నుండి ప్రారంభించామని చెప్పారు. 2003లో టెండర్లు పిలవలేదు, నామినేషన్ పద్ధతిలో ఇచ్చామని చెప్పారు. అప్పుడు మన రాష్ట్రం కరవు పరిస్థితిలో ఉన్నది. అప్పుడు ఖర్చయింది రెండు కోట్ల అరవై ఏడు లక్షల రూపాయలు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఒకేసారి ఇరవై కోట్లు రూపాయలు ఖర్చు పెట్టారు. 2005 లో ఇరవై ఒక్క కోటి యాభై లక్షలు రూపాయలు ఖర్చుపెట్టారు. 2005 నుండి వర్షాలు ఎక్కువయి, ప్రాజెక్టులు నిండిపోయాయి. కరవు ఉన్న రోజులలో రెండు కోట్లు రూపాయలు, వర్షాలు పడి ప్రాజెక్టులు నిండి పొంగి పొర్లిపోతుంటే ఇరవై ఒక్క కోటి రూపాయలా? 2007 లో చూస్తే దాదాపు ముప్ఫైకోట్లు ఖర్చు పెట్టారు. దీనికి లెక్కలు అంచనాలు లేవా? ఇందులో అవినీతి అక్రమాలు జరగకపోతే ఇన్ని కోట్ల రూపాయలు ఎలా ఖర్చు పెట్టారు? వరుణ దేవుడు వాళ్ల ఇంట్లో ఉంటే, పిలిచినప్పుడల్లా వచ్చి వర్షం కురిపిస్తుంటే , ఇన్ని కోట్ల రూపాయలను దుర్వినియోగం చేస్తున్నారు. కాబట్టి, దీనిమీద హౌస్ కమిటీ వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్ష, గౌరవ సభ్యులు చెప్పినట్లు 2003 లో 2 కోట్ల 67 లక్షలు రూపాయలు ఖర్చుపెట్టడం జరిగింది. 60 రోజుల మేఘమథనం వల్ల అనంతపురం ప్రాంతం ఒక్కటే కవర్ అయింది. ఒకే ఏయిర్ క్రాఫ్ట్ వాడడం జరిగింది. అప్పటికి రాడార్ సౌకర్యం లేదు. 2004 లో 16 జిల్లాలు కవర్ అయ్యాయి. అందుకు రెండు రాడార్లు, మూడు ఏయిర్‌క్రాఫ్ట్‌లు వాడడం జరిగింది. అప్పుడు146 రోజులపాటు

మేఘమధనం జరిగింది. 2005 లో 120 రోజులకు గాను పది జిల్లాలు కవర్ అయ్యాయి. అందుకుగాను, రెండు రాడార్లు, మూడు ఏయిర్ క్రాఫ్ట్లు వాడడం జరిగింది. 2006 లో కేవలం 90 రోజులకు గాను, ఆరు కోట్ల రూపాయలు ఖర్చు అయింది. 2007 లో 120 రోజులపాటు జరిగిన మేఘమధనం కార్యక్రమంలో 12 జిల్లాలు కవరయ్యాయి, రూ.29 కోట్లు ఖర్చయింది. అందుకు రెండు రాడార్లు, రెండు ఎయిర్క్రాఫ్ట్స్ ఉపయోగించడం జరిగింది. 2008-09 లో కూడా ఖర్చయింది అంటే ఇప్పటివరకు పే చేసినది అని చెప్పడం జరిగింది. 2008 లో రెండు కోట్లు రూపాయలు అని ఇచ్చాము. Its not Rs. 2.00 crore , it is almost Rs. 22.00 crores. 2009 లో కూడా కోటీ ఇరవై రెండు లక్షలు అని ఇవ్వడం జరిగింది. అది కూడా దాదాపు ఇరవై రెండు కోట్లు. ఖర్చు చేయనివి అంటే ఇప్పటివరకు బిల్ పే చేసినవి, ఇంకా ఇవ్వవలసిన అవసరమున్నది.

శ్రీ బి. లక్ష్మీనారాయణ : అలా అయితే ఇచ్చిన సమాచారంలో కింద కాలమ్లో ఇంకా మేము పేమెంట్ చెయ్యవలసింది ఉందని వ్రాసి ఉండవలసింది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మీరు అడగకపోయినా నేను చెబుతున్నాను.

శ్రీ బి. లక్ష్మీనారాయణ : ఇన్ని కోట్ల రూపాయలకు సంబంధించిన విషయంలో సమాచారం సరిగ్గా ఇవ్వకపోతే ఎలా?

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : మా దగ్గర అంత మేధస్సు లేదు.

(శ్రీ బి. లక్ష్మీనారాయణ, శ్రీ బి. నారాయణరావు, శ్రీ వై.వి. బి. రాజేంద్రప్రసాద్, శ్రీ ఎం . వి. శివారెడ్డి తదితరులు మంత్రిగారు చాలా సర్కాస్టిక్ గా మాట్లాడుతున్నారని అనసాగారు.)

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఖర్చు అని స్పష్టంగా చెప్పారు. ఖర్చు అంటే డబ్బు పేమెంట్ చేసినా, చెయ్యకపోయినా ఎక్స్పెండిచర్ బుక్ అయింది. ఎక్స్పెండిచర్ బుక్ అయినటువంటి విషయం మాకు తెలియదు. We should be thankful to the Hon'ble Minister. ఆయన ఎంత ఖర్చు అయిందో చెప్పడం జరిగింది. ఇలా ఎందుకు జరుగుతోంది. సమాధానం ఇవ్వడంలో ఇటువంటి ఎర్రర్స్ ఎందుకు వస్తున్నాయి? చాలా సందర్భాలలో మంత్రులు ఇన్కంప్లీట్ సమాధానాలు ఇవ్వడం, మళ్లీ సభ్యులు అడిగినప్పుడు చెబుదాములే అనుకోవడం జరుగుతున్నాయి. ఇటువంటి సంఘటనలపై గతంలో పార్లమెంట్లోనూ, ఇతర రాష్ట్రాలలో కూడా కేసులు ఉన్నాయి. ఈ విధంగా సభను మిస్లీడ్ చేస్తున్నారని సదరు మంత్రులపై బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ కేసులు పెడితే, ఆయా స్పీకర్స్ మంత్రులపై బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజ్ అట్రాక్ట్ అవదు కానీ, మంత్రులకు సంబంధిత అధికారులు తప్పుడు అంకెలు ఇచ్చి సంతకం చేశారు కాబట్టి ఆయా అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని ఆర్డర్స్ జారీ చేసిన సందర్భాలు ఉన్నాయి. అటువంటి

చర్యలను అధికారులపై తీసుకోకపోతే, ఈ విధమైన తప్పులు పదే పదే వచ్చే అవకాశముంటుంది. మా దృష్టికి వస్తే మేము అడుగుతాము, తెలిస్తే మంత్రిగారు చెబుతారు, లేదంటే ఇదే ప్రజలకు వెళ్లిపోతుంది. సరైన సమాధానం ఇచ్చేటువంటి చర్యలు అధికారులు తీసుకోవాలి. ఏదేమైనా ఇది తప్పుడు సమాధానం కిందకు వస్తుంది. రూ.138 కోట్లు రావలసిన ఫిగర్స్‌ని తప్పుగా ఇవ్వడం జరిగింది. దీనిమీద తగిన సంజాయిషీని అధికారులను అడగవలసిన బాధ్యత మంత్రిగారిపై ఉన్నది.

మిస్టర్ ఛైర్మన్ : నోటీసు పంపించండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అలాగే సార్. కానీ, మేము ఇప్పుడు చెబుతున్న దానిని కూడా రికార్డు చేసి తగిన యాక్షన్ తీసుకోవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. కానీ, ఈ మేఘమథనం మీద మాకు కూడా అనుమానాలు ఉన్నమాట వాస్తవమే. ఒక సంవత్సరం పాటు దీనిని సస్పెండ్ చేశారు. కేంద్రం మీద ఆధారపడి కేంద్రం తాలూకు ప్రాజెక్టుని టేకప్ చేసే ఉద్దేశంతో ఉన్నామని మంత్రిగారు చెప్పడం జరిగింది. ఏదేమైనా కేంద్రం నుండి నిధులు వస్తాయో, రావో మాకు తెలియదు కానీ సద్వినియోగం కావాలి. ఎంత ఖర్చు పెట్టినా కరవు కాటకాలు వస్తున్నాయి. ఇదేమీ తక్కువ మొత్తం కాదు. ఇంత మొత్తాన్ని మనం సేవ్ చేయగలిగితే మరో పర్పస్‌కి దానిని మనం ఉపయోగించుకోవచ్చు. నిజంగా దీనివల్ల ఉపయోగం ఉంటే ఖర్చు పెట్టినా ఫరవాలేదు. ఉపయోగం లేకుండా ఎవరో ఏజెన్సీ వాళ్లను పోషించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటివాటిని అవాయిడ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందా, లేదా అనే విషయం తెలుపవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు అధికారులు అమౌంట్స్ రిలీజ్ చేశారు. అధికారులది కూడా తప్పు ఉన్నదని మనం భావించవలసినవసరం లేదు. అమౌంట్స్ రిలీజ్ విషయమై గౌరవ సభ్యులు అడగకపోయినా నేను చెప్పాల్సిన రెస్పాన్సిబిలిటీ ఉంది కావున...

(అంతరాయం)

అధ్యక్షా, నేనే చెబుతున్నాను 2008 లో మరో రూ.20కోట్ల రూపాయలు, 2009లో రూ.20కోట్లు రిలీజ్ చేయవలసి ఉంది. దాదాపు 120, 125 కోట్ల రూపాయలను ఈ 7 సంవత్సరాలకు కలిపి ఖర్చు పెట్టడం జరిగింది. We are very conscious. It is a Research Development and Operation. 2003-04లో మనకున్న లిమిటెడ్ నాలెడ్జ్‌తో, లేదా బయట వాళ్ళని అడిగి తీసుకుని మన వాళ్లు స్టార్ట్ చేశారు. సిల్వర్ అయోడైడ్ అనేటటువంటి ఎజెక్టబుల్స్‌తో ఉపయోగించారు. 2004-05లో మనము ఎనలైజ్ చేసినప్పుడు అర్థమయినదేమిటంటే మనదగ్గర కోల్డ్ క్లౌడ్స్ తక్కువగా ఉన్నాయి. ఈ సిల్వర్ అయోడైడ్ అనేది only Cold Cloudsలో ఉపయోగించవలసింది. మనదగ్గర warm clouds ఉన్నాయి కావున ఎక్కువగా కాల్షియం క్లోరైడ్‌ని ఉపయోగించాలనేటటువంటిది ప్రపంచంలో ఉన్నటువంటి శాస్త్రవేత్తలందరూ నిర్ణయించిన తరువాత almost 80 percent of the time లో ఇప్పుడు దానిని ఉపయోగించడం జరుగుతోంది. అదేవిధంగా రాడార్లు ఎక్కడ పెట్టాలి? ఏ సమయంలో వెళ్ళాలి? ఏ size of cloudsని కూడా మనము ఈరోజు దానిని precipitate చేయాలని. అధ్యక్షా, ఈ స్కీము గురించి ఎవరూ అవహేళనగా మాట్లాడవలసినటువంటి అవసరం లేదని నా అభ్యర్థన. మీకు ఏదన్నా అనుమానాలుంటే దానిని ఈ విధంగా

నివృత్తి చేసుకోండి, that is a different issue. అధ్యక్షా, ఈ మధ్య ఒలింపిక్ గేమ్స్ జరుగుతున్నప్పుడు, ఆ రోజున వర్షం రాబోతోందని తెలిసినప్పుడు చాలా పెద్ద ఎత్తున సుమారు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి, వర్షాన్ని ఆపడం కూడా మొన్న చైనాలోనే చూశాను. అదేవిధంగా వడగళ్లు, hail stormsని ఆపుచేసేటటువంటిది, even fog మరీ ఎక్కువగా ఉంటే, ఆపుచేసేటటువంటిది, ఇది ప్రపంచం మొత్తంగా జరుగుతున్నటువంటి విషయం. దీనిగురించి మన దగ్గర టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ ఎక్కువగా ఉన్నారని మీరు అడిగితే, నేను చెపుతాను. సంపూర్ణమైన టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్ లేరని చెప్పడానికి నాకెటువంటి ఇబ్బంది కానీ, బేషజం గానీ లేదు. It is a Research Development and Operation. ఈ రోజు కూడా మన రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. పెట్టినటువంటి పంట చేతికి అందనటువంటి పరిస్థితి ఉన్నది. ఇది ఈ రోజు, రేపు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాలు, 50 సంవత్సరాలకో దీని ద్వారా మెట్ట ప్రాంతాలలో కూడా రైతులు పంటల మీద పెట్టినటువంటిది చేతికి అందాలి. దానికి జలయజ్ఞం లాంటి కార్యక్రమాలు చేస్తూనే, ఇటువంటివి కూడా ఖచ్చితంగా మనం కొనసాగించవలసినటువంటి అవసరం ఉన్నది. అందుచేతనే ఈ రాష్ట్ర ప్రభుత్వం దీనిని కంటిన్యూ చేస్తోంది. భారత ప్రభుత్వం కూడా దీనిని గమనించింది. మన దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారున్నప్పుడు, కపిల్ సిబాల్‌గారు మినిస్టర్‌గా ఉన్నప్పుడు నేను, వారు కూడా వెళ్లి రిక్వెస్ట్ చేశాము. వాళ్లు కూడా దీనిని మన దానితో టేకప్ చేసి రూ.135 కోట్లతో ఈ నాలుగు సంవత్సరాలకు కూడా వాళ్లు టెండర్లు ఫైనలైజ్ చేస్తున్నారన్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. Why only Agni aviation? 2003లో కూడా Agni aviationని చేశారు. ఆ రోజు టెండర్లు ఎందుకు పిలవలేదని నేను అడగడం లేదు. మిగిలిన అన్ని సంవత్సరాలు గ్లోబల్ టెండర్లు పిలిచినా, టెక్నికల్ క్వాలిఫికేషన్ విషయంలోనూ మరియు ఫైనాన్షియల్ బిడ్‌లో కూడా వాళ్లదే తక్కువగా ఉంది. ఇంకా మూడు నాలుగు కంపెనీలు కూడా పార్టిసిపేట్ చేశాయి. I will read out the names of those Companies i.e. Pre Flight Aviation, Electro Power, WMI Aviation India, Sarabji, Sky Made, Global Aviation etc. వీళ్లందరూ పార్టిసిపేట్ చేయడం జరిగింది. అల్టిమేట్‌గా దీనికి ఒక కమిటీ ఉన్నది. ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయితో ఉన్నటువంటి వాళ్లు తొమ్మిదిమంది ఉన్నారు. It is very clear. నేను గౌరవ సభ్యులకు మనవి చేసేదేమంటే, దీనిమీద మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే నాకు అభ్యంతరం లేదు. మొదట్లో ఇవన్నీ పంచాయతీరాజ్ శాఖ వారు చేశారు. తరువాత 2005 లో మనకు అంత టెక్నికల్ నాలెడ్జ్ లేదు కాబట్టి జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీకి అప్పగించడం జరిగింది. They are doing all these. మొత్తం వాళ్లే చేస్తారు. టెండర్ల విషయానికి వస్తే మాత్రం ప్రిన్సిపల్ సెక్రటరీ స్థాయిలో నిర్ణయించడం జరుగుతుంది. గౌరవ సభ్యులు కావాలంటే భారత ప్రభుత్వానికి సంబంధించిన సంస్థ, యూనివర్శిటీ వాళ్లు అందరితో కలిపి ఒకసారి ఇంటరాక్ట్ చేయడం జరుగుతుంది. వాళ్లకు కలిగిన అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు. గౌ. శాసన సభ్యులతో కూడా నేను మాట్లాడతాను if they are interested.

## <u>భూ సంస్కరణలపై కేంద్ర ప్రణాళిక సంఘం నివేదిక</u>

ప్రశ్న నెం. 92 (3874)

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు,

గౌరవనీయులైన రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారు దయజేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో భూ సంస్కరణల చట్టాన్ని సక్రమంగా అమలు చేయలేదని కేంద్ర ప్రణాళిక సంఘం తెలియజేసిన విషయం వాస్తవమేనా;

ఆ) షెడ్యూలు కులాలు/షెడ్యూలు తెగలకు పంపిణీ చేసిన భూమి సాగుచేయడానికి ఉపయోగపడదని సంఘం తెలియజేసిన విషయం కూడా వాస్తవమేనా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

రెవిన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాద రావు) :

అ) లేదండీ.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : అధ్యక్షా, స్వతంత్రానికి ముందు రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య వాదులు 200 సంవత్సరాలు ఈ భారతదేశాన్ని పాలించారు. వాళ్లకు వ్యతిరేకంగా మనం జరిపిన పోరాటం, అందులో ప్రధానంగా బ్రిటీష్ వాళ్లు చేసిన ల్యాండ్ సర్వే ద్వారా ఈ దేశంలో లక్షల హెక్టార్ల భూమి కొంతమంది వ్యక్తుల చేతుల్లో ఉన్నది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, ఈ దేశంలో రెండవసారి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ల్యాండ్ సర్వే జరగాలని, దీనివల్ల సామాన్య జనాలతోబాటు ఈ దేశంలో ఉన్న పౌరులందరికీ కూడా ఉపయోగపడాలని డా. బి. ఆర్ అంబేద్కర్ చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు, ల్యాండ్ సర్వే జరగలేదు. అయితే, ఇందిరాగాంధీగారు కేవలం కొంతమంది గుత్తాధిపత్యంలో ఈ భూమి ఉండడానికి వీలు లేదు, భూమి కొంత మంది చేతులలో ఉన్నట్లైతే ఖచ్చితంగా విప్లవాలు, ఉద్యమాలు వస్తాయి కాబట్టి వాటిని ఆపాలంటే భూమిని పంచవలసిన అవసరమున్నది, అందుకు ల్యాండ్ సర్వే జరగాలని అన్నారు. ల్యాండ్ సర్వే జరగలేదు కానీ, భూసంస్కరణలు జరపాలని 1972 లో ఇందిరాగాంధీగారు తీసుకొన్నటువంటి ఆ కార్యక్రమాన్ని ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుగారు ఈ రాష్ట్రంలో ఏర్పాటు చేసినటువంటి భూసంస్కరణ చట్టాలను రాజశేఖరరెడ్డిగారి హయాంలో జరిగింది. అంతకుముందువరకు ఈ రాష్ట్రంలో సరిగా అమలు జరగలేదని ప్లానింగ్ కమీషన్ ఒక అభిప్రాయానికి వచ్చిన మాట వాస్తవం. ఒకవేళ అది సరిగ్గా జరిగినట్లైతే పంచిన భూమి ఎంత? దళితులకు పంచిన భూమి, కొండలు, గుట్టలు వ్యవసాయానికి పనికి రానటువంటివి. వ్యవసాయ యోగ్యం కానటువంటి భూమిని పంచడం వాస్తవం కాదా? ఒకవేళ భూమిని పంచినట్లైతే దాని end result మనకు ఉండవలసిన అవసరం ఉంది. End result లేకుండా మనం ఎన్ని చేసినా, బూడిదలోపోసిన పన్నీరు అవుతుంది. దీనిమీద గౌరవ మంత్రిగారికి ఉన్న సామాజిక స్పృహ, వీటన్నింటి మీద ఆయనకు ఉన్న కమిట్మెంట్స్‌ను ఆహ్వానిస్తూ నిజంగా మనం దళితులకు పంచిన భూములు వ్యవసాయ యోగ్యమైనవా, కాదా అని ప్రశ్నిస్తున్నాను. లేనట్లైతే, వాళ్లకు మనం ఏదైనా అదనంగా ఇవ్వగలుగుతున్నామా? వ్యవసాయం చేసుకోవడానికి కాడెద్దులు గానీ, లోన్ గానీ ఇవన్నీ ఏమైనా ఇవ్వగలుగుతున్నామా అనే విషయాలపై సమాధానం చెప్పవలసిందిగా మంత్రిగారిని తమద్వారా అడుగుతున్నాను.

ఉ. 10 . 40

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, మన రాష్ట్రంలో ల్యాండ్ సీలింగ్ చట్టం 1975లో అమలులోకి వచ్చింది. గత ఐదు సంవత్సరాల నుండి దీనిని నల్ అండ్ వైడ్‌గా చేస్తున్నారు . డిక్లరేషన్‌కు

సంబంధించి ఇప్పటివరకు వచ్చిన వివరాలు గమనించితే, 5 లక్షల 93 వేల 776 ఎకరాలు డిస్ట్రిబ్యూట్ చేశాము . చట్టంలో సెక్షన్ 14(1) క్రింద డిస్ట్రిబ్యూషన్ చేసేప్పుడు 50 శాతం ఎస్సి, ఎస్టి వర్గాలకు వెళ్లాలి . మిగిలిన భూమి బిసిలకు ఇవ్వాలని చట్టం చేయడం జరిగింది . పంపిణీలో కూడా అదే రేషియో మేయిన్‌టెయిన్ చేస్తూ, పంపిణీ చేస్తున్నాము . వ్యవసాయ భూమిని ఇప్పటివరకు 2,02,376 ఎస్సి కుటుం బాలకు 2,35,162 ఎకరాలు, 75 వేల ఎస్టి కుటుంబాలకు 1,21,164 ఎకరాలు, బిసిలకు 2,37,000 ఎకరాలు ఇవ్వడం జరిగింది . గడిచిన ఐదు సంవత్సరాలలో కాంగ్రెస్‌ప్రభుత్వం కొంతచేసింది . అందులో పేదవారికి భూ పంపిణీ చేసినదాని గురించి కొన్ని నిర్ణయాలు జరిగాయి. ఆ విషయం సభ్యులకు కూడా తెలుసు . ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకు 53 లక్షల ఎకరాల అదనపు భూమి పంపిణీ చేసి, దేశంలోనే ప్రథమస్థానంలో ఉంది . అభివృద్ధి చేయడంలో ఇప్పటివరకు కొన్ని చర్యలు తీసుకున్నాము, ఇంకా తీసుకోవలసి ఉంది . మొదటిది నీటి సదుపాయం . భూమికి నీరు అందకపోతే ఏమిచేసినా ప్రయోజనం లేదు . వర్షాధార ప్రాంతమైతే పేదలు భూమిపైన పెట్టుబడి పెడితే, ఎస్యూర్డ్ రిటర్న్ ఉండదు కనుక అభివృద్ధి చేయడానికి ఇష్టపడరు. అటువంటి సందర్భంలో, ప్రభుత్వం సహాయం అందించి సాగు వనరులు పెట్టినపుడు, నిరంతరంగా రిటర్న్ వస్తుంది కనుక శ్రద్ధ కనిపిస్తుంది . ఈ ప్రక్రియ క్రింద ఆర్ ఐ డి ఎఫ్ క్రింద మూడుసార్లు పెద్దమొత్తం ఖర్చుచేశాము . వీటన్నింటిని వేరు వేరు శాఖల సమన్వయంతో చేయవలసి ఉంటుంది . ఇది రెవిన్యూ శాఖ పరిధిలోకి రాదు. ఎన్ ఆర్ ఇజి క్రింద పట్టా ఇచ్చినపుడు, ఆ వ్యక్తి, ల్యాండ్ డెవలప్ చేసుకోడానికి, అతను భూమిలో పనిచేసుకున్నా దానికి డబ్బులు ఇచ్చే పథకానికి రూపకల్పన చేశాము . ల్యాండ్ అనేది నిరంతరం అభివృద్ధి చేస్తూ ఉండాలి. ఈ ప్రభుత్వం ఆ కార్యక్రమం చాలా పెద్దఎత్తున చేసింది. ఇంకా చేయాల్సింది ఉందని అంగీకరిస్తున్నాము . ల్యాండ్ డిస్ట్రిబ్యూషన్ నాలుగవ ఫేజ్ ఇటీవల టేకప్ చేశాము . చాలా పెద్ద ఎక్స్‌టెంట్‌లో 6,08,613 ఎకరాలు పంపిణీ చేశాము . ఇందులో 50 శాతం ఎస్సి, ఎస్టిలకు ఇచ్చాము . ఐదవ ఫేజు వచ్చే ఏప్రిల్ 14వ తేదీ డా. బి. ఆర్. అంబేద్కర్‌గారి జన్మదినం నాడు చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు . పెద్దఎత్తున జిల్లా, డివిజన్ కేంద్రాలలో పంపిణీ చేసేందుకు, ఎన్ ఆర్ ఇ జితో టైఅప్ చేసి డెవలప్ చేయాలని నిర్ణయించాము. కాబట్టి 55 సంవత్సరాల నుండి పంపిణీ చేసిన భూమి సాగుబడిలోకి క్రమక్రమంగా వస్తున్నది . అయితే ఎసైన్డ్ భూమి పి ఓటి యాక్ట్ ప్రకారం ఇతరులకు ఇవ్వడానికి వీలులేదు. ఇటువంటి వయొలేషన్స్ పైన సమగ్రంగా సర్వే చేసినపుడు, 5,32,000 ఎకరాల భూమి వయొలేషన్‌లో ఉన్నట్లుగా కనిపించింది . ఇందులో కూడా రెండు రకాలుగా పెద్దరైతులకు వెళ్లింది కొంతకాగా, చిన్నరైతుల వద్ద కొంత ఉంది . దీనిపైన కూడా సమగ్రంగా ఆలోచన చేస్తున్నాము . డెవలప్‌మెంట్ కొరకు కొన్ని శాఖలు ముఖ్యంగా రూరల్ డెవలప్‌మెంట్ శాఖ పనిచేస్తుంది . వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది .

శ్రీ బి. చెంగల్ రాయుడు (అసెంబ్లీ): జిల్లాల్లో జడ్‌హెచ్‌డిసి క్రింద ఉన్న ల్యాండ్‌కు సంబంధించి పొసెషన్‌లో ఉన్నవారికి సర్టిఫికెట్ ఇచ్చారు . అలాగే ఎండోమెంట్స్ ల్యాండ్స్ స్వాధీనం చేసిన రైతులకు కూడా పట్టాలు ఇచ్చే ఆలోచన ఈ ప్రభుత్వానికి ఉందా ? ఉంటే ఎప్పటివరకు ఇస్తారు ?

డా. మసాల పద్మజ (అసెంబ్లీ) : అధ్యక్షా, పంపిణీ చేసిన భూమి 50 శాతం ఎస్సి, ఎస్టిలకు ఇవ్వడం జరిగిందని చెబుతున్నారు. వ్యక్తులను పరిగణనలోకి తీసుకుంటున్నారా? కుటుంబం ప్రాతిపదికగా ఇస్తున్నారా ? క్లారిఫై చేయాలి. సాగుయోగ్యం కాని భూమి ఇచ్చింది వాస్తవమా అంటే లేదని అన్నారు .

ఇది అవాస్తవం. కర్నూలుజిల్లా గార్గేయపురంలో డా. రాజశేఖర రెడ్డిగారి చేతులమీదుగా పట్టాలు ఇచ్చారు. ఆ స్థలంలో మూడుకొండలు ఉన్నాయి. కర్నూలు జిల్లా పెద్దతుమ్మల గ్రామంలో కూడా కొంతమందికి పట్టాలు ఇచ్చారుగానీ భూమి ఎక్కడా చూపించలేదు. ఇచ్చిన భూములు సాగుచేసుకునేందుకు ఆర్థికసహాయం చేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో కొన్ని లక్షల ఎకరాల భూమి సాగుకు యోగ్యం గా లేదని ఇచ్చింది. అది వాస్తవమా? అయితే మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఎంతవరకు సమంజసమో తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, ఈ భూ పంపిణీ అనేది ప్రభుత్వం నేరుగా చూచే కార్యక్రమం కాదు . స్థానిక శాసనసభ్యులే వారి నియోజకవర్గాలలో అధ్యక్షులుగా ఉంటారు . కల్టివేషన్‌కు ఉపయోగపడే భూమి ఉంటే స్థానిక అధికారులు , ప్రతినిధులు గుర్తించి పంపిణీ చేస్తారు . దానికి టాప్ లెవెల్లో చేసేది కాదు . పంపిణీ ఫిట్ ఫర్ కల్టివేషన్ ఉంటే ఉంటుంది, లేకపోతే వదిలివేయాలి . దానిని ప్రభుత్వానికి అప్పగించడం తప్ప మార్గం లేదు . ఇటువంటివి జరిగేప్పుడు శాసనసభ్యులు జాగ్రత్తగా చూచి చేయండి . దీనిని ఉద్యోగస్థులు లేకపోతే ఇతర రాజకీయపార్టీలు చేయలేరు . రాష్ట్రంలో వారి నియోజకవర్గంలో వున్న భూ పంపిణీలో శాసనసభ్యులు డీటెయిల్డ్‌గా వెళ్లాలి . అన్నిపార్టీల సభ్యులు ఉంటారు . ఎంపిపి, జడ్‌పిపి సభ్యులు, అన్ని పార్టీల ప్రతినిధులు ఉంటారు . మీరంతా చేయాలి . అటువంటి పొరపాటు ఉన్నా మీరే రెక్టిఫై చేయాలి . సాగు యోగ్యం కాదని అనుకుంటే ప్రభుత్వానికి అప్పగించాలి . మనకు నిబంధనల ప్రకారం రెండున్నర ఎకరాల మాగాణి, ఐదెకరాల మెట్ట ఇవ్వడానికి అవకాశం ఉంది . అయితే పంపిణీ చేయవలసిన వారు ఎక్కువగా ఉన్నపుడు అక్కడ శాసనసభ్యులు ఉన్నభూమినే సర్దుబాటు చేస్తున్న పరిస్థితి కూడా ఉంది . పరిస్థితుల ప్రకారం ఆలోచించి చేయాలి . మ్యాగ్జిమం సిలింగ్ లిమిట్ ప్రభుత్వం చేస్తుంది . జడ్‌హెచ్ డిసి ల క్రింద కడప జిల్లాలో కొన్ని సొసైటీలను ఫాం చేసింది . ఇక్కడ సంఘం ఉమ్మడిగా పనిచేయకపోతే పెట్టుబడి పోతుంది . ఇండివిడ్యుయల్‌గా పంపిణీ చేయాలని అనుకున్నారు గానీ దీనిపైన ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంది . రకరకాల ప్రతిపాదనలు వేరు వేరు ప్రాంతాలనుండి ప్రభుత్వానికి అందుతున్నాయి . ఇటువంటి అంశాలను కూడా దృష్టిలో పెట్టుకుని చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు : ప్రశ్న ఒకటయితే సమాధానం ఇంకొకటి వచ్చింది సార్ . అసలు విషయం వేరు . ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి సార్ . అసలు విషయం రాలేదు సార్ .

MR.CHAIRMAN: Seetha Ramulu garu I can't give you more than fifteen minutes on this subject. Darmana Prasada Rao garu you can discuss with me in my Chambers. I have given a direction to the Minister for Revenue. Now, Question No.93 (3746) Minister for Municipal Administration and Urban Development.

ఉ.10.50

శ్రీ ధర్మాన ప్రసాదరావు : సర్, అవసరమైతే సభ్యులు నన్ను కలిస్తే, డిపార్టుమెంటు నుంచి వారికి సమాధానం పంపించడం జరుగుతుంది.

**PENALTY ON GAMM ON INDIA LIMITED**

Q. No. 93 (3746)

SRI YELAMANCHILI VENKATA BABU RAJENDRA PRASAD (KRISHNA), SRI POTLA NAGESWAR RAO (KHAMMAM), BOMMIDI NARAYANA RAO ;

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

a) Whether the Government has imposed penality of Rs.2.90 crores on Gammon India Limited for the collapse of 8 segments of Punjagutta flyover;
b) Whether it is also a fact that the Government waived the total penalty; and
c) If so, the reasons therefor?

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND UBRAN DEVELOPMENT (SRI ANAM RAMA NARAYANA REDDY) :

a) No Sir.
b) The penalty proposed by the enquiry committee could not be levied on the Contractor in view of the terms and conditions of agreement.
c) As per Clause 25 Chapter IV of the Agreement conditions of contract signed in between the Gammon India Ltd and MCH, the penal amount can be levied on the contractor for not fulfilling the contractual obligations and the liability of the Contractor is limited to payment of compensation to the person injured or died in accident and any damage caused to the public property.

శ్రీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ ః అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో 'కాంట్రాక్టరు బాధ్యతలను నెరవేర్చనందుకు కాంట్రాక్టరుపై జరిమానా మొత్తాన్ని విధించవచ్చును ' అని చెప్పారు. అయ్యా, అసలు వచ్చిన ప్రాబ్లమే అది. వారు ఒక గొయ్యి తీసి మట్టి వేసి, ఆ మట్టి మీద పిల్లర్లు కట్టడం వల్ల ఈ సమస్య వచ్చి ఈ దుర్ఘటన జరిగింది. దీనిని బేస్ చేసుకుని ఫైన్ వేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంది. మరి దీని నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు దూరంగా వెళ్లిపోయింది ? అసలు ఈ ఒప్పందం ఎందుకు కుదుర్చుకున్నారు?

రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ ఇచ్చిన నివేదికలో కాంట్రాక్టరుపై 10 శాతం జరిమానా విధించమని చెప్పడం జరిగింది. మరి దానిపై ఏమి చర్య తీసుకున్నారు ? ఢిల్లీలో ఇదే పద్ధతిలో గామన్ ఇండియా లిమిటెడ్ వారు చేసినపుడు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం గామన్ ఇండియా లిమిటెడ్ వారిని 2 సంవత్సరాలు బ్లాకులిస్టులో పెట్టడం జరిగింది. ఇతర సంస్థలను 5 సంవత్సరాలపాటు బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం జరిగింది. మరి మన రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తోంది ? వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టకపోగా, గామన్ ఇండియా లిమిటెడ్ వారికి రూ.2000 కోట్ల పనులను అదనంగా అప్పగించడం జరిగింది. ఇట్లా ఇవ్వడానికి కారణం, కడప జిల్లాకు చెందిన 'ఈశ్వర్ కన్‌స్ట్రక్షన్స్' అధికార పార్టీకి చెందిన అత్యంత ముఖ్యమైన నేతలకు సంబంధించింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఈ రకంగా వ్యవహరిస్తోందని అంటున్నారు. దానికి మంత్రి గారు సూటిగా సమాధానం చెప్పాలి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విధంగా గామన్ ఇండియా లిమిటెడ్ వారు పంజాగుట్ట ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని మొదలు పెట్టడం జరిగింది. 2005 నవంబరు నెలలో ఈ

ఒప్పందాన్ని కుదుర్చుకోవడం జరిగింది. టెండర్ల ప్రాసెస్ అంతా జిహెచ్ఎంసి వారు కంప్లీట్ చేసిన తరువాత పనులను మొదలు పెట్టడం జరిగింది. ఈ ఫ్లైఓవర్ నిర్మాణ దశలో వుండగా ఒక రోజు కురిసిన భారీ వర్షాల వల్ల ఫ్లైఓవర్‌కు అమర్చిన స్కఫ్‌హోల్డింగ్స్‌కు క్రిందన వున్న ఇసుక కొట్టుకుపోయి, స్కఫ్‌హోల్డింగ్స్ జారిపోయి ప్రక్కకు పడిపోవడం వల్ల ఫ్లైఓవర్ సెగ్‌మెంట్స్ ప్రమాదవశాత్తు క్రింద పడడం జరిగింది. అందువల్ల ఇద్దరు చనిపోవడం, దాదాపు 11 మంది గాయపడడం జరిగింది.

గాయాలైన వారికి, చనిపోయిన ఇద్దరికి, మన నిబంధనల మేరకు గామన్ ఇండియా లిమిటెడ్ వారు, ఈ ప్రాజక్టు టేకప్ చేసినపుడు, ఇన్‌సూర్ చేసారు కాబట్టి, ఆ ప్రకారంగా వారికి నష్టపరిహారం చెల్లించడం జరిగింది. అంకిత్ అరోరా అనే వ్యక్తికి రూ.20 లక్షలు, ఎంబి. కుమార్ అనే వ్యక్తికి రూ.8 లక్షలు నష్టపరిహారం చెల్లించడం జరిగింది. అ తరువాత ప్రమాదవశాత్తు గాయాలైన వారికి కూడా నష్టపరిహారం చెల్లించడం జరిగింది. మొత్తం అందరికీ కలిపి ఇచ్చిన నష్టపరిహారం మొత్తం రూ.39,72,461 లను గామన్ ఇండియా లిమిటెడ్ వారు భరించడం జరిగింది. ఈ ప్రమాదం జరిగిన నేపథ్యంలో, ఈ సంఘటనలో మొత్తం రూ.1,48,78,000 నష్టం జరిగిందని నిర్ధారించడం జరిగింది.

అయితే దీనిపైన రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ ఎంక్వైరీ కమిటీలో ఆర్ అండ్ బి ఇంజనీర్ ఇన్ చీఫ్ శివారెడ్డి గారిని, ఎంవి రమణారావు, జెఎన్‌టియు ప్రొఫెసర్, రమేష్ రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్, ఎన్. రాజగోపాల్, ఐఐటి ఎక్స్ ప్రొఫెసర్, చెన్నయ్, మేజర్ జనరల్ సిటి చారి, ఎక్స్ డైరక్టర్ జనరల్, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ సభ్యులుగా వున్నారు.

శ్రీ వైవిబి రాజేంద్ర ప్రసాద్ : సర్, మంత్రి గారు తన దగ్గర వున్న సమాధానాన్ని చదివేస్తున్నారు. సూటిగా, స్పష్టంగా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎన్ . రఘువీరా రెడ్డి : మేము ఏమి చెప్పాలో మీరు వ్రాసి ఇవ్వండి, అది చదువుతాము. మీరు చాలా వైల్డ్ ఎలిగేషన్స్ చేసిన తరువాత, డిటెయిల్డ్ ఆన్సర్ వినాలి.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : సర్, ఏ విధంగా ఎంక్వైరీ జరిగింది అనే విషయం గురించి గౌరవ సభ్యులు అడిగారు, దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ఐదుగురు నిపుణులైన సభ్యులతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ ప్రమాద సంఘటన పూర్వాపరాలలోకి వెళ్లి విచారణ చేయడం జరిగింది.

గౌరవ సభ్యులు చెప్పినట్లుగా కమిటీ రికమండేషన్లలో గామన్ ఇండియా లిమిటెడ్ మీద 10 శాతం పెనాల్టీ వెయ్యాలని వుంది. అట్లాగే తనికెళ్ల ఇంటిగ్రేటెడ్ కన్‌సల్టెన్సీ వారి నుంచి కూడా 10 శాతం పెనాల్టీ విధించాలని ఎంక్వైరీ కమిటీ రికమండ్ చేయడం వాస్తవం, ఇందులో దాపరికం లేదు. కమిటీ రికమండేషన్లు వచ్చిన తరువాత, గామన్ ఇండియా లిమిటెడ్ వారికీ, జిహెచ్ఎంసి వారికి మధ్య జరిగిన ఒప్పందాన్ని ప్రభుత్వం పూర్తిగా పరిశీలన చేయడం జరిగింది. అ అగ్రిమెంటును బేస్ చేసుకుని, ఎంక్వైరీ రిపోర్టును, ఒప్పందాన్ని రెండింటినీ ప్రభుత్వం పరిశీలించిన తరువాత, లా డిపార్ట్‌మెంట్ యొక్క సలహా తీసుకోవడం జరిగింది.

కమిటీ చాలా విషయాలకు సంబంధించి రికమెండ్ చేయడం జరిగింది. వాటిని అన్నిటినీ కూడా రెక్టిఫై చేయడం జరిగింది. 10 శాతం పెనాల్టీ రికవరీ చేయాలనే అంశానికి సంబంధించి, ఎట్టి పరిస్థితులలోనూ, అగ్రిమెంటు ప్రకారం గామన్ ఇండియా లిమిటెడ్ వారిపై పెనాల్టీ ఇంపోజ్ చేయకూడదని లా డిపార్టుమెంటు వారి సలహా. లా డిపార్టుమెంటు ఇచ్చిన సలహా మేరకు, రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయం చేసి, 10 శాతం పెనాల్టీ మొత్తాన్ని వారి నుంచి తీసుకోవలసిన అవసరం లేదని నిర్ధారించి, ఆ మేరకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది. ఈ ప్రమాదంలో ప్రాణాపాయ పరిస్థితులలో వుండి, గాయాలైన వారికి కాని, ప్రాణాలు కోల్పోయిన వారికి కాని కంపెనీ ద్వారానే నష్టపరిహారం పూర్తిగా చెల్లించడం జరిగింది. అందుకు గాను దాదాపుగా రూ.1.48 కోట్ల మొత్తాన్ని గామన్ ఇండియా లిమిటెడ్ వారి నుంచి వసూలు చేయడం జరిగిందని కూడా గౌరవ సభ్యులకు తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఉ.11.00

శ్రీ పొట్ల నాగేశ్వర రావు: అధ్యక్షా, ప్రభుత్వం తరపున మేం వేయలేదు అన్నారు. అది అవాస్తవమని గౌరవ మంత్రి గారు తమ ద్వారా చెప్పారు. అయితే, దానిని రద్దు చేస్తూ జనవరి 18 వ తేదీ 2010 లో 10 శాతం వారు వేసిన జరిమానాను రద్దు చేస్తూ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ , ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి పుష్పా సుబ్రహ్మణ్యం గారు ఒక జీవోను యిచ్చిన మాట వాస్తవమేనా అని నేను తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

రెండవ ప్రశ్న, ఈ గామెన్ ఇండియా దేశం మొత్తంలో కూడా చాలా తప్పులు చేస్తున్నటువంటి కాంట్రాక్టు కంపెనీ అని, చాలా చోట్ల ప్రమాదాలు జరిగినటువంటి పరిస్థితులున్నాయని, ఈ రాష్ట్రంలో ఫ్లై ఓవర్ కూలిపోయిన తర్వాత కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ కంపెనీకి రూ. 2 వేల కోట్ల పనులు అప్పగించిన మాట వాస్తవమేనా?

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ముందు అడిగిన ప్రకారం ఢిల్లీలో ఏదో ఒక వర్కు జరిగేప్పుడు యిలాంటి ప్రమాదం జరిగిందని చెప్పారు. అది మన రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనిది కాదు. దానికి సంబంధించిన సమాచారం మనకు అందుబాటులో వుండదు. కాబట్టి దానికి సంబంధించిన పూర్వాపరాలు నేను వారికి వివరించలేను.

అలాగే, ఈ జీవో వారిని వేరు చేస్తూ యిచ్చింది అనేటువంటిది అవాస్తవమని నేను అన్నట్లుగా వారు చెప్పారు. జీవో విడుదల చేసింది అవాస్తమని నేను అనలేదు. జీవో విడుదల చేసింది వాస్తవమే. అయితే, లా డిపార్టుమెంటు వారు ఈ పెనాల్టీ 10 శాతం వేయవలసిన అవసరం లేదు. అగ్రిమెంటు ప్రకారం వాళ్ల దగ్గర నుంచి వసూలు చేయడానికి లేదు అని చెప్పారు కాబట్టి, 10 శాతం పెనాల్టీని మనం వారి దగ్గర నుంచి వసూలు చేయవలసిన అవసరం లేదనే విధంగా జీవోను మా మునిసిపల్ శాఖ విడుదల చేయడం జరిగింది. అది వాస్తవమే. ఇందులో దాపరికం ఏమీ లేదు. ఈ విషయం ముందే తమకు చెప్పడం జరిగింది.

మా మునిసిపల్ సెక్రటరీ గారి ఆర్డరు ప్రకారమే, మేము లా డిపార్టుమెంటు యిచ్చిన సూచన మేరకు, మాకు వున్నటువంటి అగ్రిమెంట్ కండిషన్సు ప్రకారం 10 శాతం పెనాల్టీని వసూలు చేయడానికి వీలు కాదని జీవో యివ్వడం జరిగింది.

అధ్యక్షా, ఇంకేదో ఈశ్వరీ కంపెనీ అని గౌరవ సభ్యులు అన్నారు. అసలు మా అగ్రిమెంటులో కాని,ఈ వర్కు చేసే విధానంలో కానీ యిది లేదు. బినామీ అని వారే చెబుతున్నారు. అలాంటి బినామీ సంస్థకు నన్ను జవాబు చెప్పమంటే నా దగ్గర ఏమి సమాధానం వుంటుంది? నేను తమరి ద్వారా ఏమి సమాధానం చెప్పగలుగు తానండీ? అటువంటి సంస్థ ఏదైనా వారి దృష్టిలో వుంటే , ఆ వివరాలన్నీ నాకు పంపమనండి. అసలు అది ఎక్కడ వుంది? ఏమిటన్న వివరాలు నేను కనుక్కుంటాను. దానిలో ఎవరెవరు వున్నారు అన్న దానిని కనుక్కుని వారికి చెప్పడానికి నా ప్రయత్నం అయితే నేను చేస్తాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నేనడిగేదేమంటే, మంత్రి గారు ఇంతకు ముందు చెప్పిన దానికి, తర్వాత చెప్పిన దానికి సమాధానంలో కొంత తేడా వచ్చింది సార్. మొట్టమొదట అన్నిటికీ లేదండీ, లేదండీ అంటూ సమాధానం చెప్పారు. చిట్టచివరికేమో జీవో ఇష్యూ చేశామని చెప్పారు. జీవో ఇష్యూ చేసినప్పుడు , అసలు వారు ఈ రూ. 2.కోట్ల 90 లక్షల పెనాల్టీని వసూలు చేయవలసిన అవసరం లేదని జీవో ఇష్యూ చేయవ లసిన అవసరం ఏమి వచ్చింది? అంటే పెనాల్టీ విధించిన మాట వాస్తవమే ఆ తర్వాత దానిని వసూలు చేయవ లసిన అవసరం లేదని జీవో ఇష్యూ చేయడం జరిగింది.

ఇప్పుడు ఒక విచారణ కమిటీ వేసినప్పుడు, ఆ విచారణ కమిటీ ఒక ప్రధాన అంశాన్ని లేవనెత్తి ఒక పనిష్మెంట్‌ని అవార్డ్ చేసినప్పుడు, దానికి మనం ఎగ్జెమ్షన్ యిచ్చేసి, అమలు జరుపకపోతే ఇక విచారణ కమిటీల తాలూకు శాంగ్టిటీ ఏముంటుంది సార్? దానిని గురించి ఆలోచన చేయాలి కదా! ఇప్పుడు ఏదో లా డిపార్ట్ మెంట్ యిచ్చింది కదా అంటే, ఇప్పుడు గామన్ కంపెనీ మెన్షన్ చేయదు. ఇది చాలా పెద్ద కంపెనీ అండీ. దేశ విదేశాలలో వున్నా కూడా ఖమ్మం జిల్లాలో వున్నటువంటి ఒకఇరిగేషన్ ప్రాజెక్టును నిర్వహించడంలో వీరు చాలా అవకతవకలు చేశారని, రూ. 6 కోట్లు పెనాల్టీ విధించవలసిందిగా విజిలెన్సు డిపార్ట్‌మెంట్ వారు మన స్టేట్‌లోనే రెకమెండేషన్ చేయడం జరిగింది. ఈ విధంగా వర్క్సులో కూడా సరైనటువంటి విధానం లేదు. కాబట్టి మేం తమ ద్వారా చెప్పేదేమంటే, ఇందులో మాకు కొన్ని అనుమానాలున్నాయి. ఎక్కువ సమయం మేం తీసుకోదల చుకోలేదు. ఆ ఆర్డరును, తర్వాత లా డిపార్టుమెంటు యిచ్చిన అంశాన్ని, అగ్రిమెంటును తమ ముందు పెడతారా అని నేను తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. తర్వాత దీనిని మళ్లీ రెవ్యూ చేయవలసిన అవ సరం వుంది సార్. ఈ జీవోను పున:పరిశీలించవలసిన అవసరం వుంది. కాబట్టి తమ ముందు పెడ్తారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులకు తెలియనటువంటిది కాదు ప్రభుత్వంలో జరిగేటువంటి ప్రక్రియా విధానం వారికి తెలుసు. ఒక ఎంక్వయిరీ కమిటీ వేసిన తర్వాత, ఆ కమిటీ వారు తాము యిచ్చేటువంటి, రెకమెండేషన్సు, సూచనలు ప్రభుత్వానికి యిస్తారు. అందులో ఏ సూచనలు, రెకమెండేషన్సు అనేవి తీసుకోవాలన్నా, ఆ నిర్ణయాధికారం రాష్ట్ర ప్రభుత్వం మీద వుంటుంది. వాళ్లు చేసిన సూచనలన్నింటినీ కూడా ప్రభుత్వం ఆలోచన ప్రకారం , విధానం ప్రకారం మేము సమీక్షించాము. జీహెచ్ఎ మ్‌సితో వారికి వున్నటువంటి అగ్రిమెంటును కూడా తీసుకుని పరిశీలించడం జరిగింది. అలా పరిశీలించిన తర్వాత అగ్రిమెంటును డీవియేట్ చేసే అధికారం మనకెవరికీ వుండదు అధ్యక్షా. ఒకవేళ అగ్రిమెంటును డీవి యేట్ చేయవలసిన పరిస్థితే వస్తే కంపెనీలు న్యాయస్థానాలను ఆశ్రయించే ప్రమాదాలు కూడా వుంటాయి. వీట న్నింటినీ దృష్టిలో పెట్టుకుని, న్యాయశాఖతో మాట్లాడిన తర్వాత మేము ఎందుకు ఈ జీవో విడుదల చేయవలసి వచ్చింది అంటే, ప్రభుత్వానికి ఒక ఎంక్వయిరీ కమిషన్ రికమెడేషన్స్ యిచ్చిన తర్వాత దానిలో ఏ అంశాలను,వేటి

ని మనం ఆమోదించాము, నేటిని ఆమోదించ లేకపోయాము అనే విషయమ్మై జీవో విడుదల చేయవలసిన అవసరం వుంటుంది. అందుకని ఆ జీవోను విడుదల చేయవలసి వచ్చింది. తర్వాత న్యాయ శాఖ యిచ్చిన సూచనలు కాని, ఈ జీవో కాపీని కాని మీ సమక్షంలో పెడ్తారా అని వారు అడిగారు. అలా పెట్టడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. తప్పనిసరిగా పెడ్తాము. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో పారదర్శకత వుంది. న్యాయ శాఖ యిచ్చిన సూచనలు కాని, విడుదల చేసిన జీవో కాపీని కాని తమ సమక్షంలో పెట్టడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఈ విషయమ్మై తమరు ఆదేశాలు యిస్తే నేను ఆ ప్రకారం తమ ముందు పెట్టడానికి ప్రయత్నం చేస్తాను.

## రాష్ట్రంలో అడవుల అభివృద్ధి

ప్రశ్న నెం 94 (3652)

శ్రీ గుండుమల తిప్పేస్వామి (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో అడవుల అభివృద్ధి, విస్తరణ కోసం ఎన్ఆర్ఇజిపి, నిధులను కేటాయించే ప్రతిపాదన ఏదైనా వుందా;

ఆ) అయితే, ఆ విధి విధానాలేమిటి;

ఆ) ఎన్.ఆర్ఇజిపి నిధులతో అటవీ అభివృద్ధి కార్యక్రమాన్ని ఎప్పటిలోగా చేపడ్తారు?

అడవులు, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక విజ్ఞాన శాఖ మంత్రి (శ్రీ పి. రామచంద్రా రెడ్డి):

అ) అవునండీ

ఆ) అటవీ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలు కలిపి ఎన్ ఆర్ఇజిపి ద్వారా రాష్ట్రంలోని అడవులను అభివృద్ధి పరచి, విస్తరించడానికి విధివిధానాలను 14-10-2008 తేదీ గల పిఆర్ అండ్ ఆర్డి (ఆర్డి-2) శాఖ జీవో ఎంఎస్ నెంబర్ 385 లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామీణాభివృద్ధి శాఖ ఆర్థిక మద్దతును అందిస్తుంది. జిల్లా కలెక్టర్లు పరిపాలక మంజూర్లు యిచ్చి కార్యక్రమం అమలును కూడా పర్యవేక్షిస్తారు. అటవీ శాఖ క్షేత్ర స్థాయిలో పనులను నిర్వహించి, పర్యవేక్షిస్తుంది.

ఇ ) 2009, నవంబరు నుండి ఎన్ఆర్ఇజిపిఎస్ నిధులతో అటవి అభివృద్ధి పనులను ఇప్పటికే ప్రారంభించడమయింది.

శ్రీ గుండుమల తిప్పేస్వామి: అధ్యక్షా, అడవులలో ఎన్ఆర్ఇజిపి నిధుల ద్వారా పనులు చేస్తామని మంత్రి గారు చెప్పారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకూ ఈ నిధుల ద్వారా ఎంత మొత్తాన్ని ఖర్చు పెట్టారు? ఏ ఏ పనులు టేకప్ చేశారు? అందులో భాగంగా అనంతపురం జిల్లాకు ఆ విధంగా ఎంత ఖర్చు పెట్టారు? ఏ ఏ పనులను టేకప్ చేశారు? ఇంతవరకూ ఎంత అభివృద్ధి చేశారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను.

ఉ.11.10

శ్రీ పి. రామచంద్రారెడ్డి: అధ్యక్షా, గతంలో అప్పటి ముఖ్యమంత్రి పెద్దలు దివంగత రాజశేఖరరెడ్డిగారు 20 జూన్, 2009 నాడు రెండు డిపార్ట్‌మెంట్‌లతో ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి వారికి ఉన్న అపోహలను తొలగించటంవలన ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. కార్యక్రమాలు చేపట్టటానికి చర్యలు తీసుకోవటం జరిగింది. మూడు ఆర్థిక సంవత్సరాలలో రూ.500 కోట్లు ఖర్చుచేయాలని ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయటం జరిగింది. 2009-10లో రూ.10 కోట్లు, 2010-11లో రూ.148.5 కోట్లు, 2011-12లో రూ.141.5 కోట్లు ఖర్చుచేయటానికి ఒక యాక్షన్‌ప్లాన్ తయారుచేసిన పిదప ఈ సంవత్సరం రూ.20 కోట్లు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌కు రిలీజ్ చేయటం జరిగింది. అందులో రూ.1,31,62,000 మాత్రమే ఇప్పటివరకు ఖర్చుచేయటం జరిగింది. ఇంత తక్కువ ఖర్చుచేయటానికి కారణం templates తయారుచేయటంలో జాప్యం జరిగింది. పేమెంట్స్ కోసం ఇప్పుడు సెంట్రల్ ఎకౌంటింగ్ ఫండ్ అనేది ఏర్పాటుచేశారు. ఇదంతా కేంద్రీకృతమై ఉన్నది కాబట్టి దానివలన కూడా జాప్యం జరిగింది. అదేకాకుండా, పోస్టల్ డిపార్ట్‌మెంట్ వేజెస్ ఇచ్చేవారికి ఎకౌంట్‌ద్వారా పేమెంట్ చేయటానికి నిరాకరించింది. వారిని ఒప్పించటానికి ఆలస్యం అయినది. అనంతపురం జిల్లా విషయానికి వస్తే ఈ జిల్లాకు రూ.2,31,90,000తో ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేయటం జరిగింది. రూ.1,54,75,000 టెరిటోరియల్ అనంతపురం డివిజన్‌కు రూ.74,14,900 సోషల్ ఫారెస్ట్రీ విభాగానికి తయారుచేయటం జరిగింది. దాంట్లో ఇప్పటివరకు రెండు డివిజన్లకు కలిపి రూ.20 లక్షలు, రూ.20 లక్షల చొప్పున రూ.40 లక్షలు విడుదలచేయటం జరిగింది. సుమారు 80 పనుల వరకు మంజూరు అయ్యాయి. టెరిటోరియల్ డివిజన్‌లో 19 పనులకు రూ.15,84,000; అదేవిధంగా సోషల్ ఫారెస్ట్రీ అంటే సామాజిక వన విభాగంలో 61 పనులకు రూ.77,48,000 మంజూరుచేయటం జరిగింది. ఇప్పుడు పనులు మొదలయ్యాయి. వారికి పేమెంట్స్ ఇవ్వాలి. అక్కడ పేమెంట్స్ ఏవీ అక్కడ విడుదలకాలేదు.

## జి.వి.ఎం.సి., వి.ఎం.సి. లలోని ఉపాధ్యాయులకు జీతాలు

ప్రశ్న సంఖ్య : 95 (3616)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ;

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖా మంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్, అలాగే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌ల నుండి ఆయా మునిసిపల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010-ఖాతా పద్దునుండి జీతాలు విడుదలచేయాలనే అభ్యర్థన ఉన్నదా;

ఆ) అయితే, ఈ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించడం జరిగిందా;

ఇ) లేనట్లయితే, అందుకుగల కారణాలేమిటి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖామంత్రి (శ్రీ ఆనం రామనారాయణరెడ్డి):

అ) అవునండీ.

ఆ) ఈ ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: అధ్యక్షా, మిగిలిన టీచర్లు అందరికీ 010– ఖాతా పద్దుక్రింద జీతాలు అందుతున్న నేపధ్యంలో విశాఖపట్నం, విజయవాడ మునిసిపల్ టీచర్లకు నెలవారీగా సక్రమంగా జీతాలు ఇప్పుడు అందటంలేదన్న విషయం వాస్తవమేనా? వారికి నెలనెలా సక్రమంగా జీతాలు అందేందుకు ప్రస్తుతం ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు? మంత్రిగారు 010– ఖాతా పద్దుక్రింద జీతాలు అందించే విషయం పరిశీలనలో ఉందన్నారు కాబట్టి ఎప్పటినుండి ఈ విధానాన్ని అమలుచేస్తారన్న విషయం నిర్దిష్టంగా చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి: మునిసిపల్ టీచర్లకు ప్రభుత్వం ట్రెజరీనుండి జీతాలు ఇచ్చే విధానం అన్ని మునిసిపాలిటీలలో అమలులో ఉన్నది, విశాఖపట్నం, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్లలో అమలుకావటంలేదని గౌరవసభ్యులు ప్రస్తావించారు. ఈ విషయంలో ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తులు వచ్చాయి. మునిసిపల్ ఎంప్లాయీస్‌కు ట్రెజరీల ద్వారా జీతాలు ఇవ్వాలనే చారిత్రాత్మక నిర్ణయం గత సంవత్సరం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకోవటం జరిగింది. దాదాపు రూ.450 కోట్ల అదనపు భారం ఈ రాష్ట్రప్రభుత్వం పైన పడుతున్నప్పటికీ ఈ నిర్ణయం తీసుకోవటం జరిగింది. మునిసిపల్ పరిపాలనలో ఉన్నటువంటి పరిపాలనాసంఘాల ద్వారా మునిసిపల్ ఎంప్లాయీస్‌కు, పెన్షనర్స్‌కు, టీచర్స్‌కు మొదలైనవారికి జీతాలు చెల్లించటంలో ఆలస్యమౌతోందని అనేక సందర్భాలలో యూనియన్స్, ఎంప్లాయీస్ రిక్వెస్ట్‌లను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రిగా ఆనాడు రాజశేఖరరెడ్డిగారు ఒక నిర్ణయం తీసుకుని పురపాలక సంఘాలలో పనిచేసేటువంటి ఉద్యోగస్తులందరికీ, టీచర్స్, పెన్షనర్స్ అందరికీ కూడా ట్రెజరీద్వారానే చెల్లింపులుచేయాలనే ఒక నిర్ణయం తీసుకుని, దానిని అమలుచేయాలని ఆదేశాలు ఇవ్వటం, వారి ఆదేశాలను అమలుచేయటం కూడా జరుగుతోంది. అయితే వైజాగ్ మరియు విజయవాడలలో పనిచేస్తున్న టీచర్ల జీతాలకు సంబంధించినంతవరకు ఎటువంటి ఇబ్బంది లేదు. కార్పొరేషన్స్ ద్వారా జీతాలు ఇస్తున్నాము. ఇక్కడ పనిచేసే టీచర్ల జీతాలు కూడా ట్రెజరీల ద్వారా ఇవ్వమని ఈ రెండు మునిసిపల్ కమీషనర్స్‌నుండి కూడా మాకు ఒక లేఖ రావటం జరిగింది. ఆ ఫైల్ సర్క్యులేషన్‌లో ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌వద్దకు పంపించటం జరిగింది. బహుశా కొద్దిరోజులలోనే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ క్లియరెన్స్ తీసుకుని రాబోయే మాసం నుండి వారి జీతాలు కూడా ఇప్పించటానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

<u>**తెలికుల, గాండ్ల కులాలను బి సి – ఎ లో చేర్చుట**</u>

ప్రశ్న సంఖ్య.3646

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్;

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) తెలికుల, గాండ్ల కులాలకు చెందిన ప్రజలను బి.సి. (ఎ) జాబితాలోకి చేర్చేందుకు ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

ఆ) అయితే, ప్రస్తుతం ఈ ప్రక్రియ ఏ దశలో ఉన్నది?

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖామంత్రి (శ్రీ ఎమ్. ముఖేష్‌గౌడ్):

అ) ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషనకు ఒక విజ్ఞాపన అందినది.

ఆ) ఇది ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల కమీషన్ పరిశీలనలో ఉన్నది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ''గానుగ ఎద్దు జీవితం'' అనే సామెత మనం వింటూంటాము. అది తతిమ్మావారి విషయంలో ఎంతవరకు నిజమో నాకు తెలియదుగాని ఆ గానుగమీదే జీవితం ఆధారపడి ఉన్నటువంటి కులాలకు మాత్రం ఆ రకమైనటువంటి సామెత పూర్తిగా వర్తిస్తుంది. వారు ఏ రకమైన అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో వచ్చిన మార్పువలన వారి కులవృత్తి కూడా పూర్తిగా అడుగంటిపోయింది. వారు సంఖ్యాపరంగా తక్కువగా ఉండటంవలనగాని, వారికి పెద్దగా వాయిస్ లేకపోవటంవలనగాని వారియొక్క హక్కులను పరిరక్షించుకునే విధంగా వారి మాట వినపడటంలేదు. అందువలన వారిని వెనుకబడిన తరగతులలో 'ఎ' కేటగిరీలో చేర్చాలని కోరుతున్నాను. గతంలో రాజమండ్రిలో ఉన్న గోదావరిలో ఈ నువ్వులను కడుక్కునే విధానం ఉండేది. ఇతర కులాలవారు అడ్డగించటం వలన, వారికి ప్రత్యేకమైన చెరువును, తెలుకులోల్ల చెరువులు అనే చెరువులను త్రవ్వుకుని అందులో ఈ నువ్వులను క డుక్కుని గానుగలో ఆడించటం జరిగేది. ఈరోజు ఆ చెరువులను మూసి వేశాము. అయితే వారు అడిగే డిమాండ్ ఏమంటే అక్కడ వారి చెరువుగా పిలవబడే ఆ చెరువులను మూసేశారు కాబట్టి వేరే ఆర్థికపరమైన కార్యక్రమాలకు ఆ స్థలాలను ఉపయోగించటానికి బదులు అందులో కొంత భాగాన్ని వారి ఇళ్ల స్థలాలకు ఇవ్వమని కోరటం జరుగుతోంది. దానిని దృష్టిలో ఉంచుకుని వారికి న్యాయం చేయవలసినదిగా కోరుతున్నాను. వారు వాయిస్‌లెస్‌గా ఉన్నారు కాబట్టి వారి వాయిస్‌ను మనం ప్రతిబింబించవలసిన అవసరమున్నదని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎమ్. ముఖేష్‌గౌడ్: అధ్యక్షా, గాండ్ల, తెలికుల కులాలవారే కాకుండా రాష్ట్రంలో 38 కులాల నుండి ఇటువంటి డిమాండే వచ్చింది. ఇవన్నీ వెనుకబడిన తరగతుల కమీషన్ పరిశీలనలో ఉన్నాయి. సభ్యులు అడిగిన దానిపై తొందరగా ఈ విషయాన్ని తేల్చాలని నేను కమిషన్‌ను కోరతాను.

## రాష్ట్రంలో ఆహార దాన్యాల దొంగ నిల్వలు

ప్రశ్న సంఖ్య. 97 (3871)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, పోచింరెడ్డి సుబ్బారెడ్డి, జల్లి విల్సన్ ;

గౌరవనీయులైన ఆహార, పౌర సరఫరాలశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) తిరుపతి, శ్రీకాకుళం, విజయవాడవంటి అనేక ప్రాంతాలలో ఆహారధాన్యాలు, నిత్యావసర సరకులను అక్రమంగా దాచిపెట్టి కృత్రిమ కొరతను సృష్టిస్తున్న వివిధ వర్తకులను బయటపెట్టడానికి సి.పి.ఐ. కార్మికులు సహాయపడుతున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, అట్టి వర్తకులపై తీసుకుంటున్న చర్య ఏమిటి;

ఇ) అక్రమ నిల్వలను వెల్లడి చేయడానికి సంబంధించి ఏఏ ప్రదేశాలలో సి.పి.ఐ. కార్మికులపై కేసులు నమోదుచేశారో వాటి వివరాలు ఏమిటి?

ఆహార, పౌర సరఫరాలశాఖామంత్రి (శ్రీ జూపల్లి కృష్ణారావు):

అ) అవునండీ. సి.పి.ఐ. కార్మికులకు ప్రమేయం ఉన్న అట్టి రెండు సంఘటనలు దృష్టికి వచ్చాయి. అవి కర్నూలు జిల్లాలో ఒకటి, చిత్తూరు జిల్లాలోని తిరుపతిలో మరొకటి. శ్రీకాకుళం, కృష్ణా తదితర జిల్లాలలో అటువంటి సంఘటనలు ఏవీ జరిగినట్లు దృష్టికి రాలేదు.

ఆ) చిత్తూరు జిల్లాలో నిల్వలను స్వాధీనం చేసుకుని ధృవపరచడం కోసం ఎఫ్.సి.ఐ. (క్యు.సి.)కి పంపడమయినది. ఎఫ్.సి.ఐ.నుండి అందిన నివేదిక ఆధారంగా ఎటువంటి ఉల్లంఘనలు జరగలేదని తెలిసిన దృష్ట్యా స్వాధీనం చేసుకున్న పరిమాణాన్ని జాయింట్ కలెక్టర్‌కు విడుదల చేశారు. కర్నూలు జిల్లాలోని కర్నూలు పట్టణంలో నెం.33 చౌకధరల దుకాణం డీలరుపై 6 (ఎ) కేసును నమోదు చేయడమయినది. స్వాధీనం చేసుకున్న పరిమాణాన్ని వశంచేసుకుంటూ చౌకధరల దుకాణం డీలరుపై ఉన్న కేసును పరిష్కరించడమయినది. తదనుసారంగా చౌకధరల దుకాణం డీలర్‌ను కూడా సస్పెండ్ చేయడమయినది. అయితే, డీలరు గౌరవ హైకోర్ట్‌ను ఆశ్రయించి స్టే ఉత్తర్వుల క్రింద పనిచేస్తున్నాడు. స్టే ఎత్తివేయడానికి చర్యలను చేపట్టడమవుతున్నది.

ఇ) చిత్తూరు జిల్లా మదనపల్లిలో 22-7-2009 తేదీన వర్తకులు, సి.పి.ఐ. కార్మికుల మధ్య పరస్పరం ఘర్షణల కారణంగా జరిగిన రెండు కేసులను ఒకటి వర్తకులపైన, మరొక టి సి.పి.ఐ. కార్మికులపైన దాఖలు చేయడమయినది. ఈ కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

ఉ.11.20

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః అధ్యక్షా, మీ మాటలు జవదాటము. రెండు నెలల క్రిందట మదనపల్లిలో కిరోసిన్ డీలర్ గురించి అడిగాము. అక్కడ తప్పు చేస్తున్నారని చెప్పాము. ఆయన మీద ఏమి చర్య తీసుకున్నారు? మేము పట్టించిన విషయం వాస్తవమా? కాదా? ధరణీ ట్రేడర్స్ వారు పౌరసరఫరాల నుండి 50 కేజీల బియ్యాన్ని రూ.100కి కొని రూ.1600లకి అమ్ముతున్నారు. ఇది వాస్తవం కాదా? సివిల్ సప్లైస్ అధికారి శివశంకర్ రెడ్డి మీద ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ జల్లి విల్సన్ః ఈ పరిస్థితికి మూల కారణం 2002లో గత ఎన్‌డిఏ ప్రభుత్వం నిత్యావసర వస్తువులను దాచుకోవచ్చునని చట్టాన్ని సవరించింది. దాని ఫలితంగా ఇష్టం వచ్చినట్లు ఈ రోజు వర్తకులు వస్తువులను దాచిపెట్టి కృత్రిమ కరవుని సృష్టిస్తున్నారు. ఆ రోజు ఎన్‌డిఏ ప్రభుత్వం సవరించిన చట్టాన్ని ఇప్పటి యుపిఏ ప్రభుత్వం సవరించడానికి ఉన్న ఆటంకాలు ఏమిటి?

శ్రీ జూపల్లి కృష్ణారావు: మదనపల్లిలో కిరోసిన్‌కి సంబంధించి సంఘటన జరిగింది. వాస్తవం. ఆర్‌డిఓ., 10.8.2009న 11 బ్యారల్స్ , ఒక బ్యారల్‌లో 20 లీటర్ల బ్లూ కిరోసిన్ చొప్పున ఉంది. దానిని శ్రీమతి మోబీనా ఇంటి నుండి తారకరామా థియేటర్ వద్ద పట్టుకోవడం జరిగింది. సివిల్ సప్లైల్ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆ ఇంటికి వెళ్లి సదరు స్టాక్‌ని మూడు గంటలకు సీజ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి వారి వద్ద నుండి వచ్చిన స్టేట్‌మెంట్ ఎలా ఉందంటే, ఎవరో తెలియకుండా పెట్టారని చెప్పడం జరిగింది. ఆ స్టాక్‌ని సీజ్ చేయడం జరిగింది. రెగ్యులర్ రేషన్ షాప్‌లో సప్లై చేసే కార్యక్రమం ద్వారా ఆ స్టాక్‌ని సరఫరా చేయడం జరిగింది. దాని మీద '6-ఎ' కేసు కూడా ఇనీషియేట్ చేసాము. క్రిమినల్ కేసుకి సబంధించి '6-బి' నోటీస్ సర్వ్ చేయడం జరిగింది. అది ప్రాసెస్‌లో ఉంది. వారి నుండి సమాచారం వచ్చిన దాని మీద క్రిమినల్ కేసు కూడా ఫైల్ చేయడం జరుగుతుంది. దీనికి సంబంధించి చిత్తూరు, తిరుపతిలో ధరణీ ట్రేడర్స్ మీద కంప్లైంట్ ఇచ్చారు. ఈ సంఘటన 2.9.2009న ఉ.11.30 ని.లకు జరిగింది. సిపిఐ కార్యకర్తలు ధరణి ట్రేడర్స్‌కి వెళ్లి పిడిఎస్ రైస్‌ని తక్కువ ధరకి కొని అధిక ధరకి అమ్ముకుంటున్నారని ఆరోపణ చేయడం జరిగింది. తక్షణం జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను పంపించడం, అక్కడ స్ధాక్‌ని సీజ్ చేసి దాని మీద ఎంక్వయిరీ నిర్వహించి ఈ రైస్‌కి సంబంధించి ఏ ఆరోపణ ఉందో , దానికి సంబంధించిన రైస్ శాంపిల్స్‌ని కలెక్ట్ చేసి ఎఫ్.సి.ఐ., వారికి టెక్నికల్ పరీక్ష నిమిత్తం పంపించడం జరిగింది. దాని రికార్డ్ వచ్చిన తరువాత, 7వ తేదీ అసిస్టెంట్ మేనేజర్, టెక్నికల్ రిపోర్ట్ ను 8వ తేదీన ఎన్‌ఫోర్సింగ్ అధికారి అయిన ఏ.ఎస్.ఓ.,గారు జాయింట్ కలెక్టర్‌కి రిపోర్ట్ చేశారు. జాయింట్ కలెక్టర్ వారికి ఉన్న జుడీషియల్ పవర్స్ ఆధారంగా కేసు మీద విచారణ చేసి ఎఫ్‌సిఐ., రిపోర్ట్ ఇచ్చారు అందులో అది పిడిఎస్., రైస్ కాదని జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. దానితో కేసు క్లోజ్ అయింది. తరువాత 29న కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నాయకులు మా దృష్టికి తీసుకువచ్చారు. అప్పుడు రిపోర్ట్ కాల్‌ఫర్ చేశాము. అప్పటివరకూ మాకు తెలియదు. ఈ సంఘటన రాజశేఖరరెడ్డిగారు మరణించిన రోజే జరిగింది. 20 రోజుల తరువాత మా దృష్టికి వచ్చింది. జాయింట్ కలెక్టర్‌గారికి క్వాజీ జ్యుడీషియల్ పవర్స్ ఉన్నాయి కాబట్టి అందులో మేము జోక్యం చేసుకోడానికి వీలు లేదు. ఈ వాస్తవం సభ్యులు గ్రహించాలని కోరుతున్నాను. విల్సన్ గారు మాట్లాడుతూ, ఎన్‌డిఏ., ప్రభుత్వ హయాంలో స్టాక్స్‌కి సంబంధించి రూల్స్ రిలాక్సేషన్ చేశారు. దానిని ఆసరాగా చేసుకొని ఈ ట్రేడర్స్ స్టాక్‌ని తమ వద్ద ఉంచుకొంటున్నారనే మాట చెబుతున్నారు. దానికి సంబంధించి యుపిఏ ప్రభుత్వం మారుస్తుందాఅని అడిగారు. రాష్ట్రానికి సంబంధించినంత వరకూ సెంట్రల్ ఆక్ట్ ఏదయితే ఉందో, దానిని ఇంప్లిమెంట్ చేస్తూ, అదనంగా ఎక్కడయితే నిత్యావసర వస్తువుల మీద ప్రొడక్షన్, సప్లై, డిమాండ్‌నిబట్టి అవసరాల మేరకు స్టాక్‌ని దాచిపెట్టినట్లయితే ఆ విధంగా రైస్ ఉంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూల్స్ లేకున్నా ఆ స్టాక్ లిమిట్స్‌ని రెడ్యూస్ చేయడం జరిగింది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా...

( అంతరాయం )

MR. CHAIRMAN : Your name is there that is why, I am allowing you. After 11 'o clock, I am going with the names. Up-to 11 'o clock, it is the choice of the Members and thus, I am liberal till then. But, after 11 'o clock, I am going strictly with the listed names with one supplementary each.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఈ కేసుకి సంబంధించి వారికి సహాయం చేయాలని మేము ఇరుకున్నాము. అక్కడకి నేను వెళ్లలేకపోయాను. మా నాయకులు వెళ్లారు. తరువాత వారు కృష్ణారావుగారిని

కలిసారు. దొంగ స్టాక్స్‌ని పెట్టుకొని అమ్ముకుంటున్నారు. వారిని పట్టించడానికిగాను నారాయణగారు తిరుపతికి వెళ్లారు. అది రెండవ తేదీ, ఆ రోజు రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన రోజు. నారాయణగారు అక్కడకి వెళ్లి నాకు ఫోన్ చేసి అంతా చెప్పారు. ఏదో ప్రమాదం ఉంది. కనిపిస్తోందని చెప్పారు. తరువాత ఇక్కడకు వచ్చి మంత్రిగారికి సిడి ఇచ్చారు. పట్టించిన బస్తాలు, మిల్లు యజమానితో కలిసి పార్టిసిపేట్ చేసిన సిడి వారికి ఇచ్చారు. బియ్యం దొంగ మార్కెట్‌లోకి పోతోంది. పట్టించి సహాయం చేసినందుకు సిపిఐ., కార్యకర్తల మీద కేసులు పెట్టారు. మాతో ఏమన్నారంటే, వారు కొట్టుకున్నారు, మేము ఏమి చేయలేమని అన్నారు. రైట్.

ఉ.11.30

అధ్యక్షా, పేద ప్రజలకు సహాయం చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం చాలా సిన్సియర్‌గా ఉందని తెలుస్తోంది. చౌక బియ్యం బ్లాక్ మార్కెట్‌లోకి పోతున్నాయి కాబట్టి పట్టించినందుకు స్థానిక పోలీసులు సీపీఐ కార్యకర్తల మీద కేసులు పెట్టారు. ఈ కేసులను ఎత్తి వేయాలనే విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తే వాళ్లు ఏదో కొట్టుకున్నారు కాబట్టి మేమేమి చేయలేమన్నారు. ప్రభుత్వానికి అప్పగించినటువంటి స్టాకుల మీద జాయింట్ కలెక్టరు తీర్పు ఇచ్చారని చెబుతున్నారు. దీని గురించి పై స్థాయిలో ఒక కమిటీ వేయండి. జాయింట్ కలెక్టర్ ఫైనల్ కాదు కదా! పై స్థాయిలో ఉన్న కమీషనర్, సివిల్ సప్లయిస్ చేత విచారణ జరిపించండి. ప్రభుత్వానికి పట్టించినటువంటి వాటిని, దాని తాలూకు సీడీని కూడా మంత్రిగారిని కలిసి ఇచ్చిన తరువాత కూడా ఈ విధంగా చేస్తే, బ్లాక్ మార్కెటీర్లకు భయం ఏముంటుంది? దొంగతనం ఇంకా ఎక్కువ జరగడానికి అవకాశం ఉంటుంది. అనవసరంగా సీపీఐ కార్యకర్తల మీద కేసులు పెట్టారు. పెట్టిన కౌంటర్ కేసులను విత్‌డ్రా చేయమని కోరుతున్నాం. అలాగే, ఎక్కడైనా సీజ్ చేసిన సరుకులను మరల పేదవారికి అమ్మిస్తామని గతంలో ప్రామిస్ చేశారు. చట్టంలో మార్పు చేయకపోవడం వల్లనే డైరక్టుగా మరల వాటిని మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారు. చట్టాన్ని సవరించేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, డైరక్టుగా సీడీ, రిపోర్టు మంత్రి గారికి ఇచ్చామని గౌరవ సభ్యులు చెప్పిన మాట వాస్తవమే కాని నాకు ఆ సీడీ సెప్టెంబరు 29 వ తేదీన ఇవ్వడం జరిగింది. ఈ కేసు జరిగింది సెప్టెంబరు 2 వ తేదీన. అంటే సెప్టెంబరు 2 వ తేదీన గౌ. రాజశేఖర రెడ్డి గారు చనిపోవడం జరిగింది. సెప్టెంబర్ 29న సీడీ ఇచ్చిన తరువాత కేసుకు సంబంధించిన వివరాలను అడుగుతూ రిపోర్ట్ కాల్ ఫర్ చేశాం. రిపోర్టు కాల్‌ఫర్ చేసిన తరువాత సెప్టెంబర్, 2 న జరిగిన సంఘటన మీద ఎఫ్.సీ.ఐ కి శాంపిల్స్ పంపించడం జరిగింది. ఎఫ్.సీ.ఐ రిపోర్టు వచ్చిన తరువాత జిల్లా జాయింట్ కలెక్టర్ తనకున్న పవర్స్‌ను ఉపయోగించి ప్రొసీడింగ్సు ఇవ్వడం జరిగింది. ఆ ప్రొసీడింగ్సు కూడా సెప్టెంబరు,11వ తేదీన ఇవ్వడం జరిగింది. జాయింట్ కలెక్టరు గారు సెప్టెంబరు, 11 వ తేదీన ప్రొసీడింగ్స్ ఇచ్చిన తరువాత 29 వ తేదీన నాకు సీడీ ఇవ్వడం జరిగింది. అంటే, కేసు క్లోజ్ అయిన తరువాత మాత్రమే సదరు అంశం నా దృష్టికి వచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. జాయింట్ కలెక్టరుకున్న జుడిషియల్ పవర్స్ మీద I do not have any power or role to play. జాయింట్ కలెక్టరు ఇచ్చిన ప్రొసీడింగ్సు సరిగా లేకపోతే దాని పైన బాధితుడు రిడ్రెసల్ పరంగా హైకోర్టుకు వెళ్లవచ్చు. అడ్మినిస్ట్రేటివ్ పరంగా ఏమైనా లాప్సెస్ ఉంటే we can definitely intervene and take action. నాకు సీడీ, రిపోర్టు ఇచ్చే నాటికి ఆ కేసు క్లోజ్ అయింది కాబట్టి ఈ విషయాన్ని గమనించవలసిందిగా మరొకసారి కోరుతున్నాను.

రెండవది, సీపీఐ కార్యకర్తల మీద పెట్టినటువంటి కేసులతో మా డిపార్టుమెంటుకు సంబంధం లేదు. ధరల పెరుగుదలపై జులై 22 నాడు సీపీఐ తరపున రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలుపునివ్వడం జరిగింది. ఆ బంద్ కాలంలో ఏమైనా అక్రమ నిల్వలు ఉంటే వాటిని స్వాధీనం చేసుకునే కార్యక్రమంలో భాగంగా సీపీఐ కార్యకర్తలు అప్పారావు హోల్‌సేల్ సిగనార్స్ స్ట్రీట్‌లోకి వెళ్లారు. ఆ స్ట్రీట్‌లో బంద్ కారణంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది. అక్కడ ట్రేడర్సుకు, సీపీఐ కార్యకర్తలకు మధ్య కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. అక్కడ ఒక షాపు దగ్గర సీపీఐ కార్యకర్తలు గ్రిల్‌ను బ్రేక్ చేస్తుంటే అక్కడున్న పోలీసు అఫీషియల్స్ గ్రిల్‌ను బ్రేక్ చేయవద్దని వారించిన సందర్భంగా ఇద్దరి మధ్య కొంత తోపులాట జరిగింది. దీనిమీద ఇరు వర్గాలు పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. ఇరుపక్షాల మీద కేసులు రిజిష్టరై ఉన్నాయి. ఈ కేసులు ఇంకా నడుస్తున్నాయి. ఇది పోలీసు డిపార్టుమెంటుకు సంబంధించింది కాబట్టి దీనిలో I have no role to play as far as this case is concerned. అధ్యక్షా, కేసులకు సంబంధించి, చిత్తూరు జిల్లాలో జనవరి 2009 నుండి డిసెంబర్ వరకు అంటే ఒక సంవత్సర కాలంలో దాదాపు 478 దాడులు చేసి 191 కేసులు రిజిష్టర్ చేయడం ద్వారా సుమారుగా రూ.2.30కోట్లు విలువ చేసే ప్రొడెక్టును సీజ్ చేయడం జరిగింది. దీనికి సంబంధించి నమోదు చేసిన కేసులు వివిధ స్టేజీలలో ఉన్నాయి. ఈ విధంగా సీజ్ చేసిన స్టాకులను ప్రజాపంపిణీ కొరకు వాడడానికి all the cases are still under process. రాష్ట్ర వ్యాప్తంగా గత ఆరు మాసాల కాలంలో అంటే నేను పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత సుమారుగా 5415 దాడులు చేసి, 2949 కేసులను బుక్ చేయడం ద్వారా 46 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. సుమారు రూ.215కోట్లు విలువైన నిత్యావసర వస్తువులను సీజ్ చేయడం కూడా జరిగిందనే విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఇంకా వీటిని యుద్ధప్రాతిపదికపై చేసే కార్యక్రమాన్ని చేపడతాం. పేదవారికి న్యాయం చేయాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం. సీపీఐ కార్యకర్తలకు సంబంధించిన రెండు కేసుల గురించి మాత్రమే గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. ఏ కార్యకర్త కూడా అక్రమ నిల్వలను పట్టించకపోయినా కొన్ని వందల కేసులు రిజిష్టర్ చేయడం జరిగిందనే విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, మంత్రి గారు దీనిని లైట్‌గా తీసుకోమన్నారు. దురదృష్టవశాత్తు రాజశేఖర రెడ్డి గారు చనిపోయిన తరువాత ప్రభుత్వంలో సీరియస్‌నెస్ లేదు. సివిల్ సప్లయిస్ మంత్రి గారి మీద ఉన్న గౌరవంతోనే మరల అపీల్ చేశాం.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులంటే మాకూ అపారమైన గౌరవం ఉంది. ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేకపోతే కేవలం ఆరు మాసాల కాలంలో కొన్ని వందల కేసులను ఎట్లా రిజిష్టరు చేయగలుగుతాం? ఈ ఆరు మాసాల కాలంలో రాష్ట్రంలో వివిధ సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో పని దినాలను కోల్పోయినా కూడా లిమిటెడ్ పీరియడ్‌లో చాలా కేసులను రిజిష్టర్ చేయడం జరిగింది.

**MR. CHAIRMAN: Question No. 3507 (98) has been postponed at the request of the Member. In respect of Question No. 3551 (99) it is deemed to have been answered since Sri Kapilavai Dileep Kumar is not present in the House.**

## CONSTRUCTION OF COMMERCIAL COMPLEXES CONTRARY TO ACT NO 1 / 70

Q. No. 99 (3551)

SRI KAPILAVAI DILIP KUMAR (WARANGAL, KHAMMAM, NALGONDA) ;

Will the Minister for Tribal Welfare and Remote Interior Areas Development be pleased to state;

a) Whether it is a fact that large number of commercial complexes have come up in Manugur, Bhadrachalam, yellandu and Kothagudem Towns in violation of 1/70 Act; and

b) If so, the steps being taken to evict the non-tribals from the above complexes?

HON'BLE MINISTER FOR TRIBAL WELFARE AND REMOTE INTERIOR AREAS DEVELOPMENT (SRI P. BALARAJU):

a) Sir, two cases have been identified in Bhadrachalam town in violation of Act 1/70; and

b) The Special Deputy Collector, Bhadrachalam has taken steps, since the Hon'ble High Court of Andhra Pradesh issued status quo orders, the eviction could not be done.

## రాష్ట్రంలో కబేళాల నిర్వహణ

ప్రశ్న నెం. 100 (3704)

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి);

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) రాష్ట్రంలో కొన్ని కబేళాలు పనిచేస్తున్నాయనే విషయం వాస్తవమేనా;

ఆ) కబేళాలను నడిపేందుకు ఏవేని నియమాలు, నిబంధనలు ఉన్నాయా;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి?

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి) ః

అ) అవునండి.

ఆ) అవునండి.

ఇ) మునిసిపాలిటీలకు సంబంధించి, 1965, ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలోని 271, 272 విభాగాలు, మునిసిపలు కార్పోరేషను కోసం, 1955, గ్రేటర్ హైదరాబాదు మునిసిపలు కార్పోరేషన్ల చట్టంలోని 525 నుండి 537 విభాగాలు, 547 నుండి 548 విభాగాలు కబేళాల నిర్వహణ, నియంత్రణల గురించి తెలియచేస్తాయి.

కబేళాల కార్యకలాపాలను నియంత్రించేందుకు పురపాలక మండలి ఒక నోటిఫికేషన్‌ను జారీచేస్తుంది. దీనిని సంబంధిత కలెక్టరు గెజిటులో ప్రకటిస్తారు.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి పశు సంపదంతా ఈ కబేళాల వల్ల మాయమై పోతుందనే విషయం వాస్తవం. ముఖ్యంగా పాడి ఇచ్చే ఆవులను కూడా వధించేటటువంటి సంస్కృతి బాగా పెరిగిపోతుంది. మాంసాహారాన్ని ఎగుమతి చేయడం కోసం ప్రత్యేకంగా కొన్ని కంపెనీలను స్థాపించారు. వాటి ద్వారా పశువులను వధించి ఆ మాంసాన్ని ఎగుమతి చేయడం జరుగుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం కాని, కేంద్ర ప్రభుత్వం కాని చట్టపరంగా దీనిని నిరోధించే అవకాశం ఏమైనా ఉందా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. దీనికేమైనా మార్గదర్శకాలు రూపొందించారా అని కూడా అడుగుతున్నాను. అదే విధంగా, 12వ ఆర్థిక సంఘానికి సంబంధించిన నిధుల నుండి ఈ కబేళాలను ఏర్పాటు చేయడానికి, వాటి నిర్వహణ కోసం ఏమైనా ఆర్థిక పరంగా నిధులను కేటాయిస్తున్నారా అని అడుగుతున్నాను. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి నడిబొడ్డులో ఒక కబేళా ఉన్న మాట వాస్తవం. జనవాసాల మధ్య ఉన్న ఆ కబేళాను ఎక్కడికైనా దూర ప్రాంతానికి తరలించే ఆలోచన చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

(శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు ఉప ప్రశ్నను అడగడానికి అనుమతి ఇవ్వమని తన స్థానం నుండి కోరారు.)

మిస్టర్ ఛైర్మన్ : శ్రీనివాసుల నాయుడు గారూ, ఈ ప్రశ్నలో మీరు భాగస్వాములు కాదు కదా. మీరు దేనికి అడుగుతున్నారు? మీరు అడిగితే మిగతా వాళ్లు కూడా అడుగుతారు. (మంత్రి గారిని ఉద్దేశించి) don't give answer to his question.

(INTERRUPTIONS)

O.k., with the consent of the House, I am permitting you. సింపుల్‌గా అడగండి.

ఉ. 11.40

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో జెఎన్‌టియూ ఇంజనీరింగ్ కాలేజీ అవరణలో ఉన్నటువంటి కబేళానుండి వచ్చే దుర్వాసన వల్ల విద్యార్థులకు చాలా అసౌకర్యం కలుగుతోంది. కాబట్టి అక్కడ ఉన్నటువంటి కబేళాను తొలగించవలసిందిగా మంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను.

(గౌ. సభ్యులు డా. కె.నాగేశ్వర్, శ్రీ కె.ఎస్ లక్ష్మణ్‌లు ముఖ్యమైన విషయాలలో ప్రశ్నలు అడగడానికి తమకు సమయం ఇవ్వడం లేదని అనసాగారు)

MR. CHAIRMAN: (Addressing the Hon'ble Minister for Municipal Administration & Urban Development) There is some objection. Please don't answer his supplementary.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : సార్, నిర్మాణాత్మకమైన సూచనలు ఇద్దామని వస్తే మాకు సమయం ఇవ్వడం లేదు. ఇక్కడ కూర్చొని ఉపయోగం ఉండడం లేదు. మాకు మైక్ ఇవ్వండి.

MR. CHAIRMAN: I think that you are reminding me of the Ruling that I have given during the last week. According to that Ruling I should not allow non-signatories after 11' o clock.

(ఈ దశలో డా. కె. నాగేశ్వర్ సభాసమయం అయిపోయిన తరువాత మరుసటిరోజు ఉదయం వరకు సభలో తమ స్థానంలోనే కూర్చుంటామని అన్నారు)

I am not allowing including Srinivasulu Naidu. The supplementary raised by the Member has gone on record but I am disallowing his supplementary. I am requesting the Minister to give reply only to the supplementary raised by Sri Gidugu Rudra Raju.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : మన రాష్ట్రంలో మొత్తం 113 మునిసిపల్ కార్పొరేషన్లలో 109 కబేళాలు ఉన్నాయి. వీటిని ఏ విధంగా నిర్వహించాలి అనేటువంటి దానికొరకు 1965 మునిసిపల్ యాక్టు ఉన్నది. కార్పొరేషన్లకు సంబంధించి గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ 1955 యాక్టు ఉన్నది. ఆయా చట్టాల ప్రకారం వీటిని నిర్వహించడం జరుగుతున్నది. అలాగే, 12 వ ఆర్థిక సంఘం గురించి సభ్యులు అడిగారు. 12 వ ఆర్థిక సంఘంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో దాదాపు 59 మునిసిపాలిటీలలో కబేళాలను ఏర్పాటు చేయడానికి రూ.8,42,8,000లను కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. మన రాష్ట్రంలో 50:50 బేసిస్ మీద అంటే రాష్ట్ర ప్రభుత్వం యాభై శాతం, కేంద్రప్రభుత్వం యాభై శాతం నిధులను వాటి నిర్వహణ నిమిత్తం ఇవ్వడం జరుగుతోంది. 7 మునిసిపాలిటీలలో ఇటువంటి కబేళాలను అప్‌గ్రేడ్ చెయ్యడానికి నిధులు మంజూరు చేసే నిమిత్తం తగు ప్రతిపాదనలు కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. అది గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ, తిరుపతి, వరంగల్, నెల్లూరు , తాడేపల్లి గూడెం, తణుకు ఈ ఏడింటిలో ఒక్కొక్కదానికి దాదాపు రూ. 15 కోట్ల రూపాయలతో అప్‌గ్రేడ్ చెయ్యడానికి పంపడం జరిగింది. ఇవి పూర్తిగా అక్కడున్న పురపాలక సంఘాల పర్యవేక్షణలో, వాటి అధీనంలో జరుగుతాయి. వీటికి ఇంకా నిధులను సమకూర్చడం గానీ, మెరుగైన పద్ధతులను అమలు చేయడానికి గాని ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుంది. అలాగే గౌ. సభ్యులు రాజమండ్రి గురించి ప్రత్యేకంగా అడగడం జరిగింది. ఇది ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి రావడం జరిగింది. తప్పనిసరిగా ఆ కబేళాను ఆ ప్రాంతం నుండి దానిని వేరొక ప్రాంతానికి తీసుకువెళ్లడానికి రాజమండ్రి కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

MR. CHAIRMAN: Now, the question hour is over. The Papers to be laid on the Table are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రం</u>

1. A copy in each of the $38^{TH}$ and $39^{TH}$ Annual Report and Accounts of the Non-Conventional Energy Development Corporation of Andhra Pradesh Limited for the years 2006-2007 and 2007-2008, as required under Section 619-A(3) of the Companies Act, 1956.

MR. CHAIRMAN: After the tea break I will take up the general discussion on the budget. Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 11.44 a.m., for fifteen minutes tea break)

మ. 12.20

(AFTER TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12.21 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN : Now Special Mentions.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఎస్‌జిటి పోస్టులు ఉన్నాయి. 35,000 మంది నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల ఉద్యమాలు నడుస్తున్నాయి. ఆ ఉద్యమాలు జరుగుతున్న సందర్భంలో మన శాసన మండలి గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ మద్దతు ఇవ్వడానికి వెడితే, వారిని కూడా అరెస్ట్ చేశారు. డివైఎఫ్‌పై కార్యకర్తలని అరెస్ట్ చేశారు. ఈరోజు ఉదయం మంత్రిగారికి దరఖాస్తు ఇద్దామన్నా కూడా అరెస్టు చేయడం జరిగింది. దరఖాస్తు ఇవ్వకుండా నిరాకరించడమనేది జరిగింది. 35,000 ఎస్‌జిటి పోస్టులు ఉన్నాయి. క్రిందటి సంవత్సరం అపాయింట్ చేయవలసిన వారిని ఇంతవరకూ అపాయింట్ చేయలేదు. కోర్టులని, అదని, ఇదని కాలయాపన చేస్తున్నారు. నిరుద్యోగులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు. వెంటనే ఎస్‌జిటి పోస్టులను భర్తీ చేయవలసినవసరం ఉంది. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ఇటీవల సెలవులు వచ్చినప్పుడు, నేను తూర్పు గోదావరి జిల్లాలో పలు గ్రామాలను సందర్శించడం జరిగింది. రేషన్ కార్డులకు సంబంధించి రీ-వెరిఫికేషన్‌లో పలుచోట్ల అవకతవకలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఇందిరమ్మ హౌసింగ్ స్కీం విషయమై, కొన్ని నార్మ్స్ ప్రకారం రేషన్ కార్డులను తీసివేయడం జరుగుతున్నది. అదేవిధంగా చాలామంది పేదవాళ్ళు ఆర్థికంగా బాగా ఉన్నట్లు చూపించి, వాళ్ళందరి రేషన్‌కార్డులను తీసివేస్తున్నారు. నా దగ్గర స్పెసిఫిక్ ఎవిడెన్స్ ఉంది. సంబంధిత కార్డులు కూడా తీసుకు వచ్చాను. (వాటిని సభలో చూపించారు.) మీ ద్వారా గౌరవ మంత్రిగారిని దీనిమీద యాక్షన్ తీసుకోవల్సిందిగా కోరుతున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చాలా చక్కగా అమలు జరుగుతోంది. దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి రూ.8,000 కోట్లు ఖర్చు చేశారు. ఇందులో క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. వీళ్ళకి ఇంతవరకూ హెచ్ ఆర్ పాలసీలు కానీ ఎటువంటి పాలసీలు లేవు. ఫీల్డ్‌లో ఏవైనా ఇబ్బందులు ఎదురైనా, సరైనా పాలసీలు అందడం లేదు. ఇందులో దాదాపు 35,000 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు. వీళ్ళకి హెచ్.ఆర్. పాలసీ వర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ : అధ్యక్షా, రాష్ట్రంలో సక్సెస్ స్కూళ్లు పెట్టిన తరువాత వాటిల్లో కంప్యూటర్ విద్యను అందించడానికి కంప్యూటర్ ఫ్యాకల్టీ మెంబర్స్‌ను కొంతమందిని రిక్రూట్ చేశారు. వారికి నెలకు రూ.2,000 మాత్రమే జీతాలుగా ఇస్తున్నారు. Bachelor of Computer Applications, B.Sc.,

Computer Science ఇవన్నీ చేసి కూడా, District Selection Processes లో సెలెక్ట్ అయి ఉండి కూడా, వాళ్ళకి ఇంత దారుణంగా రూ.2,000 మాత్రమే ఇవ్వడం, వాళ్ళకి ఎటువంటి సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం. అందుకని వారు సమాన పనికి సమాన వేతనం అన్న ప్రాతిపదికన కనీస వేతనాలు అమలుజరపాలని, అదే విధంగా శెలవు, ఇతర సౌకర్యాలను, ఉద్యోగభద్రతను కల్పించాలని కోరుతూ ఇచ్చిన పిటీషన్‌ను తమరు స్వీకరించి, వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

(పిటీషనును సమర్పించడమైనది)

MR. CHAIRMAN : Now, discussion on Budget.

శ్రీ దాడి వీరభద్ర రావు : (మైక్ లేదు) అధ్యక్షా, సాయంత్రం సెషన్ ఉందా...

మిస్టర్ ఛైర్మన్ : ఏం చేద్దాం, మధ్యాహ్నం 1.30 కల్లా కంప్లీట్ చేసుకుందాం and then we will go for evening session.

శ్రీ దాడి వీరభద్ర రావు : (మైక్ లేదు) అధ్యక్షా, ఈవినింగ్ సెషన్ కూడా పెడితే, ఎక్కువ మంది మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారు. వాళ్ళకి కూడా అవకాశం ఇస్తే బాగుంటుంది.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : (నామినేటెడ్) (మైక్ లేదు) ఈ రోజు చెప్పి, రేపటికి పెడితే ఒక రోజు ముందుగా చెపితే, అరేంజ్ మెంట్ కి అవకాశం ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఒక నెల ముందు నోటీస్ ఇద్దాము.

(సభలో నవ్వులు)

శ్రీ బుదాటి రాధాకృష్ణయ్య : (మైక్ లేదు) మధ్యాహ్నం ఏవో ప్రోగ్రాములకి వెడుతూ ఉంటాము.

MR. CHAIRMAN : We will try to complete as early as possible. ఈవినింగ్ సెషన్ పెట్టుకుందాము. బి. రాధాకృష్ణయ్య గారు, మనము నిన్నటికే కంప్లీట్ అనుకుని, ఈ రోజన్నా రిప్లయ్ పూర్తి చేద్దాము అనుకున్నాము. మనము ఎక్స్‌పెక్ట్ చేయలేదు కదా! కాకపోతే ఈవినింగ్ పెట్టుకుందాం.

శ్రీ బుదాటి మోహన్ రెడ్డి : (మైక్ లేదు) ఏదో ఒకటి చెప్పండి సార్.

శ్రీ దాచూరి రామిరెడ్డి (అసెంబ్లీ) : (మైక్ లేదు) అధ్యక్షా, ఈవినింగ్ పెట్టండి సార్. రేపనేది వద్దు.

శ్రీమతి పుల్లా పద్మావతి : (మైక్ లేదు) అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ ఇచ్చాను.

మిస్టర్ ఛైర్మన్ : అయిపోయిందమ్మా, లిస్టులో మీ పేరు లేదు. రేపు ఇద్దాము.

శ్రీమతి పుల్లా పద్మావతి : (మైక్ లేదు) అధ్యక్షా, నేను స్వయంగా మీ చేతికి ఇచ్చాను. మీరు సంతకం కూడా చేశారు. 500 మంది విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విషయం. ఒక్క నిముషం అవకాశం ఇవ్వండి.

శ్రీ బుదాటి రాధాకృష్ణయ్య (మైక్ లేదు) అధ్యక్షా, ఈ రోజు ఎయిడ్స్‌కి సంబంధించిన ఒక కార్యక్రమం ఉంది...

(అంతరాయం)

<u>ప్రత్యేక ప్రస్తావన</u>

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, వరంగల్ జిల్లాకు సంబంధించి మణికొండ గ్రామంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్ శాన్క్షన్ అయ్యి రెండు సంవత్సరములు అవుతోంది. గతంలో కూడా ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. లాస్ట్ అకడమిక్ ఇయర్‌లోనే బిల్డింగ్ కంప్లీట్ అయిపోయింది. 500 మంది విద్యార్థులు నివాసం ఉండే విధంగా సుమారు 60 లక్షల రూపాయల ఖర్చుతో కూడిన బిల్డింగ్ శాన్క్షన్ అయిపోయింది, కంప్లీట్ కూడా అయిపోయింది. కేవలం ఒక కాంట్రాక్టర్ దౌర్జన్యంతో, దురాశతో అతడు గవర్నమెంట్‌కి హ్యాండోవర్ చేయడం లేదు. దీనివల్ల 500 మంది విద్యార్థులు నానా యాతనలు పడుతున్నారు. వారు రోడ్లమీదకు వచ్చి ధర్నాలు చేస్తున్నారు. 150 మంది ఉండే హాస్టల్‌లో వీళ్ళందరిని ఉంచడం జరిగింది. అక్కడ పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కావున ఈ విషయమై ప్రభుత్వం వెంటనే స్పందించవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN : I am to announce to the House that as many Hon'ble Members have to speak on the Budget-2010, there will be evening session at 4.30 p.m. today.

<u>**2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు**</u>

శ్రీ బి. చంగల్ రాయుడు : అధ్యక్షా, ఈ బడ్జెట్ సెషన్‌లో పాల్గొనే అవకాశం కల్పించినందుకు మొట్టమొదటగా మీకు నా ధన్యవాదాలు. ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా, ముఖ్యంగా ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఒక pattern ఒకటి ఉంది - which is called as "Financial pattern of the state". అదే రాష్ట్రానికి రూపాయి ఏ విధంగా వస్తుంది, రూపాయి ఏ విధంగా ఖర్చు అవుతుందన్న లెక్కలను సభ ఆమోదం తెలిపిన తరువాత ఏప్రిల్ ఒకటవ తారీఖు నుంచి, ఖర్చు పెట్టుకునే అవకాశం రాజ్యాంగంలో పొందుపరచింది. ఇది మీకు బాగా తెలిసిన విషయమే.

మ. 12.30

ఈ రాష్ట్రంలో క్లిష్టమైన సంక్లిష్టమైన పరిస్థితులలో ఈ బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగింది. ఇక్కడే కాదు. దేశంలో కూడా ఇలాంటి పరిస్థితే ఉంది. అమెరికాలో కూడా ఒక ట్రిలియన్ డాలర్స్ మైనస్ బడ్జెటుతో వారు ప్రవేశపెట్టిన పరిస్థితి మీదృష్టికి తెస్తున్నాను. అలాంటి క్లిష్ట పరిస్థితులలో రాష్ట్రంలో డా. రోశయ్యగారు ముఖ్యమంత్రిగా బడ్జెటులో రూ. 1,13,675 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత వారికి దక్కుతుంది. కాంగ్రెస్‌పార్టీకి ఈ ఘనత దక్కుతుంది. కేంద్రంలో ఒకే రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఒకరు రైల్వే, ఇంకొకరు జనరల్ బడ్జెటు ప్రవేశపెట్టారు. ఇక్కడ మన ముఖ్యమంత్రి, గుంటూరు, ప్రకాశం,

మన కౌన్సిల్‌కు ప్రాతినిధ్యం వహించుతూ, ముఖ్యమంత్రిగా మొట్టమొదటిసారిగా బడ్జెటు ప్రవేశపెట్టిన ఘనత డా . రోశయ్యగారికి దక్కుతుంది. గతంలో ఒక ముఖ్యమంత్రిగారు భవనం వెంకట్రాంగారు కౌన్సిల్ నుండి ప్రాతినిధ్యం వహించారు. ఆర్థికమంత్రిగా 16వ సారి ఈ బడ్జెటు తెచ్చే స్థితి ఎవరూ వూహించని విషయం. 1956 లో రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ రోజు వరకు ఇలాంటి పరిస్థితి 1997-98 లో నెగెటివ్ జిఎస్‌పి వచ్చిన విషయం మనకు తెలుసు. అలాంటి పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. డా. రాజశేఖర రెడ్డిగారు చనిపోవడం దురదృష్టకరం. ఆయన చనిపోయిన నెలరోజులకే వరదలు ముంచెత్తడం, పదివేల సంవత్సరాలకు ఒకసారి వచ్చే వరదలు ఇదే సంవత్సరంలో రావడం, కరవు, విపరీతమైన వరదలు మరొకవైపు విలయతాండవం చేయడం జరిగింది. ఉద్యమాల పేరుతో ఆంధ్రరాష్ట్రం రావణకాష్టంలా మారడం, పత్రికలలో వచ్చిన ప్రచారంతో కొన్ని అలజడులు జరగడం, ఇవన్నీ రాష్ట్ర బడ్జెటును కుదింపు చేస్తాయనేఆలోచన అందరిలో కలిగింది. కానీ ఇవన్నీ గమనించిన తరువాత కూడా, ఈ రాష్ట్రంలో ఇంత పెద్ద బడ్జెటును తెచ్చిన ఘనత డా. రోశయ్యగారికి దక్కుతుందని సభ ద్వారా మీకు తెలియజేసుకుంటూ, అంశాల వారీగా ప్రస్తావన చేస్తాను. కొంత ఓపికగా వినాలి. వీరభద్రరావుగారు మాట్లాడిన కొన్ని అంశాలు నోట్ చేసుకున్నాను . వారి పక్షాన కూడా వస్తాను . సమాధానం చెప్పే అవకాశం మీరు కల్పిస్తే అది కూడా చెబుతాను .

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పాలి గానీ వారు అధికారంలో ఉన్నట్లు మాట్లాడుతున్నారు .

శ్రీ బి . చంగల్ రాయుడు : అధ్యక్షా, ల్యాస్ట్‌టైం కొన్ని చెప్పే ప్రయత్నం చేస్తే మంత్రిగా ఉన్నవారు చెప్పాలని అన్నారు . వారి బ్లెస్సింగ్స్, అవకాశం దొరికితే ఆన్సర్ చేస్తానని చెప్పాను తప్ప ఇంకేమీ కాదు . ప్రతిపక్ష నాయకుడి పాత్ర ప్రజాస్వామ్యంలో చాలా పెద్దది . The institution of the Opposition has its own role to protect the democratic norms and to take care of the governance by watching as watchdog. రెండు లక్షల కోట్ల రూపాయలతో నేను బడ్జెట్ ప్రవేశపెడతాను, నేను అదయితే, ఇదయితే అని వీరభద్ర రావుగారు చెప్పారు. I wish him to become Finance Minister, if not Chief Minister. కానీ అక్కడ వుంటే మటుకు అది రాదని ఖచ్చితంగా చెబుతున్నాను. బలహీనవర్గాలకు కాంగ్రెస్‌పార్టీలో అవకాశం ఉంటుంది అని తెలియజేసుకుంటున్నాను. ఆ పీఠం గానీ, ఏ పీఠం గానీ వారు ఇక్కడ వుంటేనే దక్కుతుంది . అక్కడ వుంటే బలహీనవర్గాలకు పెద్దపీఠం ఉండదు అని నేను చెప్పదలచుకున్నాను. ఈ సందర్భంగా ఒక విషయం తమదృష్టికి తేదలచుకున్నాను . 25 సంవత్సరాల క్రిందట తమిళనాడులో ఒకపార్టీకి సంబంధించిన ఒకే ఒక్క అభ్యర్థికి డిపాజిట్ వచ్చింది . దానికి అతనిని పూలమాలలు వేస్తూ, వూరేగిస్తున్నారు . మాపార్టీకి డిపాజిట్ వచ్చింది అని ఉత్సవాలు చేసుకున్నారు . 39 శాతం ఉద్యోగస్థులకు పిఆర్‌సి ఇచ్చిన తరువాత రోశయ్యగారు 39 శాతం ఇచ్చారు, ఇంకొకరైతే ఇంకా ఇచ్చేవారని మా మోహన్‌రెడ్డిగారు అన్నారు . రెండవది ఒక లెజిస్లేటర్‌కు ఎంఎల్‌సిని కూడా కలిపి రు . 1 కోటి ఇచ్చిన ఘనత ఈ రోశయ్యగారికే దక్కుతుంది . ఎంఎల్‌సిలకు ఎప్పుడూ లేని గౌరవం పెరిగింది . వారు కూడా పదిరూపాయలు తేగలుగుతారు అనేది ప్రజలలో కలిగింది .

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ప్రజా కార్యక్రమాలు చేయడానికి ఇచ్చారు తప్ప మన పర్సనల్‌కు కాదని నా అభిప్రాయం .

శ్రీ బి. చంగల్ రాయుడు: అభిప్రాయం కాదు. నగ్నసత్యం. స్థానిక నియోజకవర్గంలో పనిచేయడానికి, అభివద్ధికి ఇచ్చారు . సాదా సీదాగా కాకుండా పనులు స్వయంగా చూచినపుడు మనమే ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చేవిధంగా నిర్ణయం తీసుకున్నారని తప్ప మన బిడ్డ పెండ్లి చేసుకోమని ఇచ్చిన డబ్బు కాదని మీద్వారా సుబ్బారెడ్డిగారికి తెలియజేసుకుంటున్నాను. 1956 లో రాష్ట్రం ఏర్పడినపుడు ఈ చిన్నరాష్ట్రం ఆంధ్ర అనే రాష్ట్రానికి ఈ తమిళనాడు నుండి బయటకు వచ్చిన రాష్ట్రంగా, రాష్ట్ర బడ్జెటు ఎంత ? హైదరాబాదు స్టేట్ బైఫర్‌కేషన్ ఐపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో కలిసిన తెలంగాణా ప్రాంతానికి ఎంత? కర్ణాటకలో కొంచెం, మహారాష్ట్రలో కొంచెం కలిసిన రాష్ట్రానికి ఎంత అని ఆనాటి గవర్నరు ప్రసంగంలో వచ్చిన అంశాలు సిఎం త్రివేది గారు చేసిన ప్రసంగ విషయాలు మీదృష్టికి తెస్తున్నాను. మొత్తం ఆంధ్ర స్టేట్ రూ.118 .97 కోట్లు రావడం జరిగింది. అందులో హైదరాబాద్ స్టేట్‌కు రూ. 100 కోట్లు వస్తే హైదరాబాద్‌లో మెర్జ్ కాబడిన ప్రాంతానికి రూ. 57 కోట్లు, రెండు రాష్ట్రాలలో మెర్జ్ అయిన కర్ణాటక, మహారాష్ట్రలలో కలిసిన దానికి రూ. 44 కోట్లు రావడం జరిగింది. 28 మే, 1957 నాడు సిఎం త్రివేది గారు గవర్నరు ప్రసంగంలో అభిప్రాయాలు వెలిబుచ్చారు. దశాబ్దాల పాటు ఎదురుచూచిన తెలుగుమాట్లాడే వారికి తెలుగురాష్ట్రాన్ని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు ప్రధానమంత్రిగా నవంబరు, 1వ తేదీన ఏర్పాటుచేసిన విషయం ఆనందంగా తెలియజేస్తున్నాను అని చెప్పారు .

శ్రీ కె. ఆర్. అమోస్ (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ హౌస్‌ను అనవసరంగా మిస్‌లీడ్ చేసే ప్రయత్నం చేస్తే బాగుండదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, నా దగ్గర గవర్నరుగారి ప్రసంగపాఠం కాపీ ఉంది. మీరు ఆదేశిస్తే వారికి అందజేస్తాను.

మ.12.40

ఈ విధంగా ఈ రాష్ట్రానికి ఇన్ని కోట్ల రూపాయలు తీసుకొచ్చిన మన ముఖ్యమంత్రి గారు బడ్జెట్‌లో ఎక్కువ భాగం అభివృద్ధికి కేటాయించడం జరిగింది. ఏ రాజకీయ పార్టీ అయినా, అది ఎన్ని సంవత్సరాలు అధికారంలో వున్నామని కాకుండా, వారికి ఒక ఎలక్షను మానిఫెస్టో వుంటుంది. అందులో ఈ మంచి పని చేస్తాము, ఆ మంచి పని చేస్తామని చెప్పుకుంటూ వుంటారు. ఈసారి ఎటువంటి పన్నుల జోలికి పోకుండా, ఎవరినీ నొప్పించకుండా, మనకు ఇంత ఆదాయం వస్తుందని తేల్చి చెబితే, కేంద్రం నుంచి మనకు రూ.14000 కోట్ల ఆదాయం వస్తుందని లెక్క వేస్తే, ఇప్పుడు మనకు దాదాపు కేంద్రం నుంచి రూ.15000 కోట్లు వచ్చే అవకాశం వుందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

కేంద్రం ఇస్తున్న నిధులలో ఎక్కువ భాగాన్ని తీసుకుంటున్న ఘనత మన ముఖ్యమంత్రి రోశయ్య గారికే దక్కుతుంది. 1997-98 సంవత్సరంలో స్టేట్ గ్రాస్ ఇన్‌కం నెగెటివ్‌లోకి పోయింది. 1 నుంచి 1.5 శాతానికి పోయింది. తమకు తెలుసు, ఒక రూపాయి ఎట్లా వస్తుందో. జీతభత్యాలు, పెన్షన్లకు కలిపి రూ.24000 కోట్లు సంవత్సరానికి ఖర్చవుతున్నది. అందులో నెలకు రూ.2000 కోట్లు వస్తే, రోజుకు రూ.66 కోట్లు జీతభత్యాలకే

సరిపోతున్నది. ఇవి కాకుండా రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెట్టిన జీతాలు కొన్ని వున్నాయి. అవి మంత్లీ పెన్షన్లు. గవర్నమెంటు పెన్షన్లు, ఈ మంత్లీ ఇందిరమ్మ పెన్షన్లు. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఎంతగానో కలలు కన్న అభయ హస్తంతో కూడా కలుపుకుంటే మొత్తం రూ.200 కోట్లు పెన్షన్లకు కేటాయించడం జరిగింది. నెలకు రూ.200 కోట్ల చొప్పున సంవత్సరానికి రూ.2400 కోట్లు ఖర్చవుతుంది. పెన్షన్లకు ఎక్కువ సంఖ్యలో మొత్తాలను చెల్లించడం జరుగుతోంది.

అట్లాగే మనం తీసుకున్న అప్పులపై వడ్డీల క్రింద రూ.10000 కోట్లు పోతున్నది. మొత్తం తీసుకుంటే దాదాపు 35 నుంచి 40 శాతం వరకు ఈ విధంగా పోతున్నది. మిగిలిన దాంతోనే ముఖ్యమంత్రి గారు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలి. ఈ రోజు మన రాష్ట్రానికి సంవత్సరానికి రూ.5 లక్షల కోట్లు వుంటే మనం అనుకున్నట్లుగా అన్నీ జరుగుతాయి. కాని మనకున్నది రూ.1.13 లక్షల కోట్లు మాత్రమే. దాంతోనే సర్దుకుపోయే పరిస్థితి వున్నది. దేనికి ఇవ్వవలసిన ప్రయారిటీని రోశయ్య గారు దానికి ఇచ్చారు.

జలయజ్ఞం యొక్క సారం మనకందరికీ తెలుసు. ప్రతి చేనుకు నీరు ఇస్తే, ప్రతి చేతికీ పని కల్పిస్తే, వ్యవసాయాధార పరిశ్రమలు వస్తే, రాష్ట్రం ముందుకు పోతుందనే దృక్పథంతో జలయజ్ఞం కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. మన దివంగత ముఖ్యమంత్రి గారు గత 5 సంవత్సరాలలో 20 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చారు, అందులో ఎంత మాత్రమూ అనుమానం లేదు.

ప్రతి రాజకీయ పార్టీ తన ఎలక్షను మానిఫెస్టోలో ప్రతి ఒక్కరికి కూడు, గూడు, గుడ్డ, విద్య, వైద్యం కల్పిస్తామని చెప్పడం జరుగుతుంది. మేజర్ పోర్షన్ వీటి మీద ఆధారపడి వుంటున్నది. ఇక్కడ ఆరోగ్యశ్రీ తీసుకొచ్చారు. ఆరోగ్యశ్రీ ద్వారా మంచి ఆరోగ్యాన్ని ఇవ్వడానికి గట్టి ప్రయత్నం చేయడం జరిగింది. ఫస్ట్ ఫేజ్‌లో వున్న శ్రీకాకుళం, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలలో ఇప్పుడు పేషంట్లు లేరు. అక్కడ పేషంట్లు లేకపోవడం వల్ల అక్కడ ఇన్‌సూరెన్సు కంపెనీలు ఎక్కువ డిమాండు చేస్తున్నాయి. సెకండ్ ఫేజ్‌లో కూడా తక్కువ సంఖ్యలో పేషంట్లు వున్నారు. అయినా కూడా ఆరోగ్యశ్రీలో ఒక్క పైసా కూడా తగ్గించకుండా ఈ ప్రభుత్వం అదే మాదిరిగా, ఇంతకు ముందు లాగనే కేటాయింపులను ప్రతిపాదించిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇక కరవుకు, చెరువుకు రెండింటికీ లింకు వున్నది. ఎక్కడైతే కరవు వుందో, అక్కడ చెరువు నిర్మాణం చేస్తే, అంటే నీళ్లు ఇస్తే, ఆ కరవును తరిమి కొట్టవచ్చుననే ఒక దొడ్డ ఆశయంతో ఈ కార్యక్రమాలను తీసుకున్నారు. ఎక్కడ నీరు పుడితే అక్కడ అరువు పుడుతుంది. ఎక్కడ అరువు పుడితే, అక్కడ పరువు పెరగుతుంది. పరువు పెరిగిన చోట్ల బరువు పెరుగుతారు, రాష్ట్రానికి పది రూపాయల ఆదాయం వస్తుంది. అందువల్ల కరవుకు, చెరువుకు, అరువుకు, పరువుకు, బరువుకు లింకు వున్నది. రోశయ్య గారు వీటన్నిటికీ సమపాళ్లలో ప్రాధాన్యత ఇచ్చారు.

ప్రతి గ్రామానికి, లేక రాష్ట్రంలోని ప్రతి ప్రాంతానికి బడి, బస్సు, బాట, బల్బు, బాంకు, బోరు కల్పించాలి. అవి కల్పించినపుడే, ఈ షష్ట ' బ ' లు కల్పించినపుడే 75 శాతం దారిద్రాన్ని ఆ గ్రామం నుంచి తరిమివేసే ప్రయత్నం జరుగుతుంది కాబట్టి షష్ట ' బ ' లకు ప్రాధాన్యతనిచ్చి, సోనియా గాంధీ గారి నేతృత్వంలోని యుపిఎ

ప్రభుత్వం, మన్మోహన్ సింగ్ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం, రోశయ్య గారి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ...

శ్రీ దాడి వీరభద్రరావు : షష్ఠ ' బ ' లకు బదులుగా ఇంకొక ' బ ' కలిపి బార్ అనే మాటకు సప్తమ ' బ ' యాడ్ చేస్తే బాగుంటుంది.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : ఎన్‌టిఆర్ గారు వున్నపుడు సప్త ' బ ' కు బియ్యం అని పెడితే, చంద్రబాబు నాయుడు గారు వచ్చి దానిని బార్‌గా మార్చారు.

SRI B. CHANGAL RAYUDU: What is in their mind will come during the talks. వారి నాయకుడు ఏమి చేసారో అది గుర్తు పెట్టుకుని చెప్పారు. అది సప్తమమో, లేక అష్టమమో అనుకుని పెట్టి అష్టకష్టాలు పడకూడదని కోరుకుంటున్నాను. మద్యం ఇంట్రడ్యూస్ చేసారు, బార్లు తెరిచారు, కూల్ డ్రింకు షాపుల మాదిరిగా, టీ అంగళ్ల మాదిరిగా ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు అమ్మించారు. మందు కొట్టకపోతే పోలీసు స్టేషన్ల ముందు పెట్టి అమ్మించిన ఘనత వారికే దక్కిందని మనవి చేసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఈ రోజున అదే పరిస్థితి వుంది. ఇప్పుడు ఆ బార్లన్నీ తీసివేయమని అడుగుతున్నాము.

శ్రీ బి. చంగల్ రాయుడు : మేము ఎలక్షన్ మానిఫెస్టోలో బియ్యం గురించి మాట్లాడలేదు, కాని బియ్యం ఇస్తున్నాము. ఎన్‌టి రామారావు గారు ఎలక్షన్ మానిఫెస్టోలో సంపూర్ణ మద్య నిషేధం గురించి చెప్పారు. మీరు వచ్చి దానిని మళ్లీ ఇంట్రడ్యూస్ చేసారు. మేము చెప్పగలిగిందే చేసాము, చేయగలిగిందే చెప్పాము. మీరు చేయగలిగింది చెప్పలేదు, చెప్పగలిగింది చేయలేదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

30 కిలోల బియ్యం గురించి కాని లేక 9 గంటల కరెంటు గురించి కాని, రోశయ్య గారు ఇచ్చే రిప్లయ్‌లో మనం అందరం స్వాగతిద్దాము. వారి రిప్లయ్ ఏ విధంగా వుంటుందో రుచి చూద్దాము. రుచి చూడకముందే ఈ ప్రశ్నలు ఎందుకు ? ముఖ్యమంత్రి గారి రిప్లయ్ వుంది, సరియైన సమయంలో మంచి రిప్లయ్ వస్తుంది. మీకు కావాలంటే రిప్లయ్ నేను కూడా చెప్పగలుగుతాను. అయితే మళ్లీ వీరభద్రరావు గారు లేచి ఆయన ఎందుకు చెబుతున్నాడని అంటారు. ఈ రాష్ట్రంలో ఏమేమి పెంచాలి, ఆదాయ వనరులు పెంచుకునేందుకు ఏమేమి చర్యలు తీసుకోవాలని చెప్పడానికే ఈ బడ్జెటు వుంది. ' మిల్క్, శిల్క్, బర్రె, గొర్రె, పిగ్, ఎగ్, ఫిష్, ప్రాన్.

అధ్యక్షా, ఈ ప్రయారిటీ సెక్టారును తీసుకున్నట్లయితే, యానిమల్ హజ్బెండరీ ముఖ్యమైనది. వ్యవసాయ రంగానికి గతంలో కంటే ఎక్కువ నిధులను కేటాయించి, ప్రత్యేకంగా రీసెర్చ్ వింగ్‌ను ఏర్పాటు చేయడానికి ఒక వెటర్నరీ యూనివర్సిటీని ప్రత్యేకంగా ప్రారంభించారు. అందులో కొత్త ఇన్‌వెస్టిగేషన్లను తీసుకొచ్చారు. దూడ ఏ రకంగా పుట్టాలో, ఆ రకంగా పుట్టే విధంగా కొత్త సెమిన్‌ను రీసెర్చ్‌లో కనుగొన్నారు.

పశుక్రాంతి, జీవక్రాంతి రూపంలో దాదాపు 50000 పశువులు మన రాష్ట్రానికి వచ్చిన విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ. 12.50

రాష్ట్రంలో మాంసము, కోళ్ల పరిశ్రమ ప్రథమ స్థానంలో వుంటే, ప్రొడక్షన్ ఆఫ్ మిల్క్ రెండవ స్థానంలో వుంది అధ్యక్షా. రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలకు మించి మిల్క్ ప్రొడక్షను మన రాష్ట్రంలో వచ్చింది. ఈ సంవత్సరం మిల్క్ ప్రొడక్షన్‌లో మన రాష్ట్రం రెండవ స్థానంలోకి రావడం జరిగిందనే విషయాన్ని మరోసారి తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ప్రభుత్వం కేర్ తీసుకోవలసిన విషయం, ఏమిటంటే మనం మిల్క్ ప్రొడక్షన్‌లో సెకండ్ స్థానంలో వున్నాము. అటువంటిది మనం ప్రొడక్టివిటీలో 12 వ స్థానంలో వున్నాం. తమిళ నాడులో యావరేజ్‌గా ఒక్కొక్క యానిమల్ 8 నుంచి 9 లీటర్సు పాలు యిస్తున్నది. మన రాష్ట్రంలో యావరేజ్‌గా యానిమల్ 2 నుంచి రెండున్నర లీటర్ల పాలు యిస్తున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుంటే ప్రొడక్షన్‌లో రెండవ స్థానంలో మన రాష్ట్రం వున్నప్పటికీ, ప్రొడక్టివిటీలో 12 వ స్థానంలో వున్నాం కాబట్టి, ఈ ప్రొడక్టివిటీని పెంచేందుకు సంబంధించి ఒక చట్టం తీసుకు రావలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుందని తెలియజేస్తున్నాను. మన రాష్ట్రంలో వున్నటువంటి యానిమల్స్ కర్ణాటక, తమిళనాడులో యిచ్చే విధంగా పాలను యిచ్చినట్లైతే మనం దేశంలోనే పాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో నిలవడానికి అవకాశం వుందని మీ ద్వారా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, రైల్వే బడ్జెటులో మన రాష్ట్రానికి సముచిత స్థానం లభించిన మాట వాస్తవం . అయినప్పటికీ 50 శాతం కాంట్రిబ్యూషన్ ఫ్రం ది స్టేట్ అన్నారు అధ్యక్షా. నేను మీ ద్వారా, ప్రభుత్వం ద్వారా రైల్వే వారికి తెలియజేసేదేమంటే అధ్యక్షా, రైల్వే కు రెండు ఆదాయాలు వస్తాయి. ఒకటి గూడ్సు షిప్ ద్వారా వస్తుంది, రెండవది బుకింగ్ ద్వారా వస్తుంది. గూడ్స్ అంటే, మైనింగ్ ఓర్, ఫుడ్ గ్రైన్స్ , ఫెర్టిలైజర్సు ద్వారా వస్తుంది. ఈ రాష్ట్రం ద్వారా నడుస్తూ వస్తున్న ఈ గూడ్స్ ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి యిస్తే, మనం యిలాంటి యూనిట్స్‌ను మరిన్నిటిని తెచ్చుకోవడానికి అవకాశం వుంటుంది. అలా కాకుండా ఈ ఖర్చంతటినీ మనమే భరించాలంటే కొంచెం కష్టమైనటువంటి పని. అయినా కూడా మన ముఖ్యమంత్రి గారు రైల్వే మంత్రి గారికి తాము ఒక లెటర్ వ్రాయడం ద్వారా 50 శాతం షేర్ రాష్ట్ర ప్రభుత్వం యిస్తుందని చెప్పడం, యిక్కడకు తీసుకు రావడం జరిగింది.

అధ్యక్షా, మొన్న వచ్చినటువంటి వరదల గురించి మీకు తెలుసు. ఆ వరదలలో తుంగభద్ర నుంచి కృష్ణా బ్యారేజ్ వరకూ 1200 కిలో మీటర్లు అది మహా సముద్రంగా నిలచిపోయింది. ఆ మహా సముద్రంగా నిలిచిపోయిన వరదలలో అపారంగా నష్టాలు జరిగాయి. కానీ అధ్యక్షా, వరదలను మించిన డొనేషన్సు కూడా వచ్చాయి అధ్యక్షా. వరదలు ఎంత ఉధృతంగా వచ్చాయో మానవతా హృదయాలు అంతకు మించి స్పందించారు. ఆ విధంగా ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ కాస్ట్, రిలీజన్, ప్రజలందరూ స్పందించి అంతకు మించిన ప్యాడీ, వీట్, ఇతర వస్తువులన్నింటినీ డొనేషన్సుగా యిచ్చారు. మరి వాటన్నింటినీ సక్రమంగా ఖర్చు పెట్టారా లేదా అన్న దాని మీద నిఘా వేయవలసిందిగా ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను.

ఈ రాష్ట్రానికి మినరల్ సోర్సెస్ ద్వారా రూ. 1900 కోట్ల ఆదాయం వుందని అంటున్నారు. అది రూ. 1900 కోట్లు కాదు అధ్యక్షా. రూ. 5 వేల కోట్లు ఆదాయం మనకు రావలసి వుంది. దేశం అంతా కలసి 1.1 మిలియన్ సిమెంట్ ప్రొడక్ట్స్ వుంటే, ఒక్క ఆంధ్ర ప్రదేశ్‌లోనే 35 మిలియన్ మెట్రిక్ టన్నులు సిమెంట్ ప్రొక్యూర్ అవుతున్నది. కాబట్టి ఈ సోర్సును డెవలప్ చేసుకోవలసిన అగత్యం మనకు ఎంతైనా వుంది అధ్యక్షా.

మరొక ముఖ్యమైన విషయం అధ్యక్షా, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో అక్కడ షిప్పింగ్ కార్పొరేషన్‌కు కావలసిన టువంటి స్టీల్ ఉత్పత్తి కావడం లేదు. దానిని ఇతర దేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకుంటున్నారు. అధ్యక్షా, వైజాగ్ స్టీల్ ప్లాంట్‌లో షిప్పింగ్ కార్పొరేషన్‌కు అవసరమైనటువంటి నాణ్యమైనటువంటి స్టీల్‌ని మనం ఉత్పత్తి చేయగలిగితే దాదాపు టన్నుకు రూ. 45 వేలు మనం మిగుల్చుకోవడానికి అవకాశం వుందని నేను మీ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ దేశానికి అవసరమైన మినరల్స్ అన్నీ యితర దేశాలకు ఎక్స్‌పోర్టు అయిపోతున్నాయి. బెరైటీస్ 20 సంవత్సరాల నుంచి ఆ విధంగా ఎక్స్‌పోర్ట్స్ అవుతున్నాయి. దాని మీద శేష శయనా రెడ్డి కమిటీ వేయబడింది. ఆ శేష శయనా రెడ్డి కమిటీ ప్రభుత్వానికి ఒక రిపోర్టు యిచ్చింది. బెరైటీస్ ఎక్స్‌పోర్ట్స్‌ను బ్యాన్ చేయవలసిందిగా కూడా ఆ కమిటీ వారు చెప్పడం జరిగింది. మన దేశానికి కావలసినటువంటి అవసరమైన ఐరన్ ఓర్‌ను నిల్వ వుంచుకోమని చెప్పడం జరిగింది. కాబట్టి, మన దేశానికి ఉపయోగపడేటువంటి దేనినీ కూడా ఇతర దేశాలకు ఎక్స్‌పోర్టు చేయకుండా సరైనటువంటి చర్యలు తీసుకోవలసిందిగాను, అలా చేసినట్లైతే యిక్కడ రేటు పడేందుకు అవకాశం వుంటుంది అధ్యక్షా.

అధ్యక్షా, ఈ రోజు సిమెంటు బస్తా రేటు రూ. 140 నుంచి 150 కి వచ్చింది. స్టీల్ టన్ను రూ. 30 వేల నుంచి 32 వేలకు పెరిగింది. ఈ విషయాలను తమ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను అధ్యక్షా.

మ.1.00

అధ్యక్షా, సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ తరపున ఒక మంచి యాక్షన్ ప్లాన్ తయారుచేసుకుంటే, ఈ రాష్ట్రంలో ప్రతి కూరగాయను కిలో 5 రూపాయలకు అమ్మటానికి అవకాశం ఉన్నది. అటువంటి యాక్షన్ ప్లాన్ ఇనీషియేట్‌చేస్తే ఉల్లిపాయల నుండి మొదలుపెడితే వంకాయ, బెండకాయ మొదలగు అన్ని కూరగాయలను కిలో 5 రూపాయలకే అమ్మవచ్చును. ఆవిధంగా చేసి ఆంధ్రప్రదేశ్‌ను కూరగాయలప్రదేశ్‌గా మార్చటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, హరితాంధ్రప్రదేశ్‌ను రద్దుచేసి కూరగాయాంధ్రప్రదేశ్ చేశారా?

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, నేను మొన్న ప్రతాపరెడ్డితో కలసి మార్కెట్‌కు వెళ్లాను. బయట కిలో ఉల్లిపాయలు రూ.12కు అమ్మితే వారి నాయకులు పెట్టిన అంగట్లో మాత్రం రూ.15 చొప్పున అమ్ముతున్నారు. ఆఖరకు కూరగాయలు కూడా మీరే అమ్ముతున్నారు. బండ్లమీదవారికి బ్రతుకులేకుండా కూరగాయలు కూడా మీరే అమ్మితే ఎట్లా? మీరు కూరగాయలు అమ్ముతూ మమ్మల్ని అంటుంటే ఎట్లా?

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్: మీ నాయకులు ఎంత దోచేశారో అది కూడా చెప్పాల్సి వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్: రాజేంద్రప్రసాద్‌గారూ, కూర్చోండి. చెంగలరాయుడుగారూ, మీరు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ బి. చంగల్ రాయుడు: అధ్యక్షా, ఈ రాష్ట్రానికి శ్యాండ్, ల్యాండ్, వైన్, మైన్‌ద్వారానే ఎక్కువ ఆదాయం వస్తోంది. వీటిపైన ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్‌చేసి రాష్ట్ర ఆదాయం పెంచుకోవలసిన అవసరం ఉన్నది. ఈ రాష్ట్రానికి కావలసిన బడ్జెట్‌ను పునరాలోచించాలి. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ విషయానికి వస్తే ప్రైవేటు వ్యక్తి ఎవరైనా ఈరోజు ఒక బస్సు కొనుక్కుంటే వచ్చే సంవత్సరానికి రెండో బస్సు కొనుక్కుంటున్నారు. మన ట్రాన్స్‌పోర్ట్ అధికారులేమో సుప్రీంకోర్ట్‌లో పిటిషన్‌వేసి ఎక్కువ వేయిట్‌తో వెళ్లకుండా చూడటానికి అధికారులే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో కొంచమైన స్టెప్స్ తీసుకుంటే ట్రాన్స్‌పోర్ట్ ఆదాయం రూ.5,000 కోట్లు పెరగటానికి అవకాశం ఉంది. అదేవిధంగా మైనింగ్ ఆదాయం కూడా పెంచుకోవాలని చెబుతున్నాను. చిన్న హోటల్ పెట్టుకున్నవారు వచ్చే సంవత్సరానికి ఇంకో హోటల్ పెట్టుకుంటున్నారు. టూరిజం హోటల్స్ కావలసినన్ని ఉన్నాయి. టూరిజం ఆదాయం కూడా పెంచుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి సలహా ఇస్తూ మీరు ఈ అవకాశం నాకు కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, బడ్జెట్‌పైన మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఇది భారీ బడ్జెట్. రూ.1,13,000 కోట్ల బడ్జెట్ ఇది. గత సంవత్సరం రూ.1,03,000 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే మేము చెప్పాము.

(మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

("బడ్జెట్‌పై చర్చ సందర్భంలో మంత్రులు సభలో లేరు. ఇద్దరు మంత్రులే ఉన్నారు. ఇద్దరు మంత్రులే ఉంటే ఎట్లా?" అని ఈ సందర్భంగా శ్రీ పి. సుబ్బారెడ్డి, శ్రీ బి. మోహనరెడ్డి, శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ మొదలగు సభ్యులు అభ్యంతరం వ్యక్తంచేశారు.)

శ్రీ చేరుపల్లి సీతారాములు: మంత్రులు ఎవరూ లేనప్పుడు మాట్లాడటంవల్ల ఉపయోగం ఏముంటుంది? బాధ్యతగల మంత్రులు లేకుండా మేము మాట్లాడటంవలన ఉపయోగం ఏమిటి? శాసనమండలిపట్ల మంత్రుల పరిస్థితి చాలా అన్యాయంగా ఉంది.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: మోహనరెడ్డిగారూ, మంత్రులను రమ్మని డైరెక్షన్స్ ఇచ్చాము, కూర్చోండి. సుబ్బారెడ్డి కూర్చో.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సభలో సంబంధిత మంత్రులు ఉంటే మాట్లాడటానికి, సూచనలు ఇవ్వటానికి అవకాశం ఉంటుంది. వారు లేనప్పుడు మాట్లాడటంవలన ఎటువంటి ఉపయోగం ఉంటుంది?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: డైరెక్షన్స్ ఇచ్చాము, కూర్చోండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి: సర్, ఇన్ఫర్మేషన్ అంతా నోట్ చేసుకుంటున్నారు. నోట్ చేసుకున్న ఇన్ఫర్మేషన్ తీసుకుంటాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు: సర్, 16 మంది మంత్రులు ఉండాలి. కాని ఇప్పుడు సభలో ఉన్నది ఇద్దరు మాత్రమే.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: మీరు మాట్లాడండి.

శ్రీ బి. మోహనరెడ్డి: అధ్యక్షా, .....................(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: మోహన్‌రెడ్డి, డైరెక్షన్స్ ఇచ్చాము.

శ్రీ బి. మోహనరెడ్డి: డైరక్షన్స్ ఇస్తే మంత్రులేరి సర్?

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: వస్తారు, కూర్చో.

శ్రీ పి. రామచంద్రారెడ్డి: మంత్రులు ఉన్నారు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ ఉన్నారు, వారు నోట్ చేసుకుంటారు.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: సర్, అధికారులు రిప్లై ఇస్తారా, ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తారా? సీనియర్ మంత్రులెవరూ రాలేదు. అందువలనే మేము అడగవలసి వచ్చింది.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్: మీరు అడిగింది కరెక్టే. డైరెక్షన్స్ ఇచ్చాము. మీ గౌరవం కోసమే రూలింగ్ ఇచ్చాము, కూర్చోండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు: శాసనమండలిలో మంత్రులు ఉండకపోతే చర్చకు న్యాయం జరగదు, సమాధానాలు కూడా సరిగా రావు. రూ.1,13,000 బడ్జెట్. దీనికి సంబంధించిన అనేక విషయాలను చర్చించుకోవలసిన అవసరం ఉన్నది. అందుకనే అవన్నీ మాట్లాడుకునే సందర్భంలో మంత్రులు ఉంటే మంచిదని మా అభిప్రాయం. ఈ రూ.1,13,000 కోట్ల బడ్జెట్ విషయానికి వచ్చినప్పుడు దీనిని ఊహాజనితమైన బడ్జెట్‌గా నేను భావిస్తున్నాను. గత బడ్జెట్ కూడా రూ.1,03,000 కోట్ల బడ్జెట్. అది ఎన్నికల బడ్జెట్ అని మేము అప్పుడే చెప్పాము. కేంద్రప్రభుత్వంనుండి రావలసిన, మనవద్దనుండి రావలసిన వనరులుగాని రావు, అది ఎన్నికలకు సంబంధించిన బడ్జెట్ తప్ప మరొకటి కాదని చాలా స్పష్టంగా చెప్పాము. అప్పుడు వారు వినలేదు. కాని రివైజ్డ్ బడ్జెట్ రూపంలో రూ.25,000 కోట్లు తగ్గింది. అంటే రూ.1,03,000 కోట్ల బడ్జెట్ సుమారు రూ.80,000 కోట్లకు పడిపోయింది. దానిని దృష్టిలో పెట్టుకుని ఈసారి న్యాయంగా బడ్జెట్ ప్రవేశపెట్టాలి. కాని ఈసారి రూ.1,13,000 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టటం జరిగింది. కేంద్రప్రభుత్వం నుండి నిధులు వస్తాయని, రకరకాల రాబడులు వస్తాయని అంచనాలుకట్టి ఇచ్చిన బడ్జెట్ ఇది. ఇది అప్పుల బడ్జెట్ అని నేను భావిస్తున్నాను. ఎందుకంటే మన రాష్ట్రానికి రూ.1,22,830 కోట్ల అప్పు ఉన్నది. ఒక్కొక్క

మనిషిపై రూ.14,622 తలసరి అప్పు పడినది. ఇంత అప్పు మనకు ఉందని బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు. ఇంత అప్పు ఉందంటే ఇది ప్రజల మీద భారంకాక మరేమిటి?

చంగల్ రాయుడుగారు మాట్లాడుతూ పైసా పన్ను కూడా ప్రజల మీద వేయలేదని చెబుతున్నారు. ఇప్పుడు చెప్పినదాంట్లో సరుకులపెన పన్నులు ఉన్నాయి. రాష్ట్ర ఎక్సైజ్ రూ.7512 కోట్లు, అమ్మకం వాణిజ్యం 31,838 కోట్లు, ఇట్లా చెప్పుకుంటూ పోవచ్చు, రూ.42,676 కోట్లు, ప్రజలమీద భారాలే ఇవి. ప్రజలమీద భారం వేయలేదంటున్నారు. ఆర్టీసికి సంబంధించి రూ.500 కోట్ల ఛార్జీలు పెంచారు. కాని ఇది బడ్జెట్‌లో చెప్పలేదు. ఇది ప్రజల మీద భారం కాదా? ప్రజల మీద పన్ను కాదా? వ్యాట్ 12.5% నుండి 14%కు పెంచారు. ఇది ప్రజలమీద భారం కాదా? ప్రజల మీద భారాలను ఉపన్యాసాలలో చెప్పరు, బడ్జెట్‌లో చెప్పరు. పైసా పన్నులేకుండా ఇన్ని కోట్లు తెస్తామని అంటున్నారు. అదెట్లా సాధ్యం? ప్రజలమీద భారంవేసి గనులవారిని వదిలేశారు. గనులవారినుండి ఎందుకు పన్నులు రాబట్టుకోకూడదు? ఎందుకు ఆదాయం పెంచుకోకూడదు? గనులుమాత్రం మొత్తం బకాసురులకు అప్పచెప్పి పేదవాడిమీద పడిన పరిస్థితి కన్పిస్తోంది. ఈ విషయాన్ని ప్రభుత్వం అర్ధంచేసుకోవాలి. గనులద్వారా తగిన ఆదాయం రాబట్టుకోవటానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రజలమీద వేసిన పన్నులను తగ్గించాలని కూడా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

జలయజ్ఞం గురించి చెప్పారు. గత సంవత్సరం ఆర్థికశాఖామంత్రిగా ఉన్న రోశయ్యగారు గతంలో కూడా చెప్పారు. ఈసారి కూడా మేము అడుగుతున్నాము. జలయజ్ఞంలో ప్రాధాన్యతా క్రమంలో ఇప్పటికైనా పనులు చేపడతారా? ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడతామని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ మధ్య కాలంలో, గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ సమయంలో చెప్పారు. ప్రాధాన్యతా క్రమాన్ని అమలుచేయండి. ఎన్ని కోట్లు ఖర్చుపెడుతున్నాము? ఎంతమేరకు నీటి సౌకర్యం కల్పించాము? ఎంత ఉత్పత్తి అవుతోంది? ఈ విషయాన్ని ఎప్పుడైనా ప్రభుత్వం రెవ్యూ చేసిందా? ఇప్పటికైనా రెవ్యూ చేస్తారా? వేల కోట్లు ఖర్చుపెట్టినప్పటికీ తగిన ఫలితాలు రావటంలేదు. తగిన సాగు విస్తీర్ణం, ఉత్పత్తి పెరగటంలేదు. కేవలం అంకెలు చెబుతున్నాము. వేల కోట్ల రూపాయల ముచ్చట్లు మాట్లాడుతున్నాము తప్ప దానికి తగిన విధమైన ఫలితాలు రాబట్టడంలో ఈ ప్రభుత్వం విఫలమైనదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇప్పటికైనా ప్రాధాన్యతా క్రమాన్ని అమలుచేయాలని కోరుతున్నాము. జలయజ్ఞానికి రూ.15,011 కోట్లు కేటాయించారు. అందులో రూ.8,000 కోట్లు మాత్రమే జలయజ్ఞానికి కేటాయించారు. గుత్తేదార్లకు రూ.5,600 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఇంకా రూ.7,000 కోట్లు భూసేకరణకు, పునరావాసానికి ఇవ్వాలి. ఇవన్నీపోతే రూ.5,500 కోట్లు మాత్రమే జలయజ్ఞానికి మిగులుతాయి. ఈ రూ.5,500 కోట్లతో ఎన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయి? ప్రాధాన్యతా క్రమంలో ఏవిధంగా చేపడతారో చెప్పాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. గత ఎన్నికల కంటే ముందు చెప్పటం జరిగింది. తెలంగాణా జిల్లాలు వెనుకబడ్డాయి. ప్రాణహిత-చేవెళ్ల, దేవాదుల మొదలగు ఇతర ప్రాజెక్టులన్నీ చేపడతామంటూ కీర్తిశేషులు రాజశేఖరరెడ్డిగారు పునాదిరాళ్లు వేయటం జరిగింది. జలయజ్ఞంపై ఠక్కర్ దెబ్బ. చాలా స్పష్టంగా ఏమి చెబుతున్నారంటే పోలవరం, ప్రాణహిత, తెలుగుగంగ మొదలైన ప్రాజెక్టులు ఆపకుండా ఈ సమస్య పరిష్కారం కాదని ఠక్కర్, సెక్రటరిగారు రాష్ట్రప్రభుత్వానికి లెటర్ ఇచ్చినట్లు పత్రికల్లో వచ్చింది. తెలుగుగంగ, ప్రాణహిత-చేవెళ్ల, కాంతనపల్లి వంటి ప్రాజెక్టులు ఉంటాయా, పోతాయా? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? వీటికి ఎప్పుడు డబ్బులు కేటాయిస్తారు? ఇది చాలా ఊహాజనితమైన ప్రశ్న క్రింద మారింది. ఇది చాలా ఇబ్బందికరమైన ప్రశ్న. ఈ విషయంలో ప్రభుత్వం తగిన సమాధానం చెప్పాలి. ఉదాహరణకు మా నల్గొండ

జిల్లాలో ఎ.ఎమ్.ఆర్.పి., శ్రీశైలం సొరంగ మార్గం ఉన్నాయి. 2004లో ప్రారంభం అయినది. 5 సంవత్సరాల్లో పూర్తిచేస్తామన్నారు. 2009 వెళ్లిపోయి 2010 వచ్చింది. ఇప్పటివరకు పూర్తికాలేదు. కాని డబ్బులు కేటాయించింది మాత్రం చాలా నామమాత్రం. రూ.450 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇందులో రూ.230 కోట్లుకు ఆల్‌రెడి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. రూ.450 కోట్లలో రూ.230 కోట్లుపోతే రూ.220 కోట్లు మాత్రమే ఎ.ఎమ్.ఆర్.పి.కి కేటాయించినట్లు అవుతుంది. ఉదయసముద్రంకు రూ.700 కోట్లు ఇస్తామన్నారు. రూ.220 కోట్లతో ఈ ఎ.ఎమ్.ఆర్.పి. ఎన్నడు పూర్తవుతుంది? ఇంకా 2 దశాబ్దాలు పడుతుందా? ప్రాధాన్యతా క్రమం క్రిందకు ఇది ఎట్లా వస్తుంది? దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అదేవిధంగా ఎస్.ఆర్.ఎస్.పి.కి రూ.250 కోట్లు ఇప్పుడు ఇచ్చారు. ఇది ఎప్పుడు పూర్తవుతుంది? నేను ఎందుకు చెబుతున్నానంటే ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు. డబ్బులు కేటాయించకుండా ప్రాధాన్యతా క్రమంలో ఈ ప్రాజెక్టులు ఎట్లా పూర్తవుతాయి? మాటలు చెప్పేది ఒక తీరు ఆచరణ మరొక తీరుగా ఉన్నది. ఈ విషయంలో ప్రభుత్వం తగిన సమాధానం చెప్పాలని తమరిద్వారా కోరుతున్నాను.

మ. 1.10

ఉదయం ఒక ప్రశ్నకు జూపూడి గారు వేరుగా సమాధానం ఇచ్చారు. రెండు లక్షల ఎకరాల భూములు ల్యాండ్ సిలింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ పెద్ద వారి చేతుల్లో ఉన్నాయి. అవి ఈ రోజుకు ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నా పేదవారికి పంచే ఆలోచన లేదు. ఆ లెక్కలు ఇవ్వలేదు. సమాధానం సరిగ్గా చెప్పడం లేదు. కోనేరు రంగారావుగారి కమిటి రిపోర్ట్ వచ్చింది. సుమారు 56 లక్షల ఎకరాల భూములు ఉన్నాయని అన్నారు. ప్రతి మనిషికి రెండు లేక మూడు ఎకరాల భూమి ఇవ్వ వచ్చునని ఆ కమీషన్ రిపోర్ట్ ఇచ్చింది. దానిని అమలు చేస్తారా, లేదా? ఈ భూముల విషయం ఏమిటి? ఆ ప్రస్తావన లేదు. సోషల్ జస్టిస్ కావాలి. పేదవారికి భూములు ఇవ్వకుండా పెద్దలకు భూములు ఇవ్వడం అన్యాయం, మరొకటి కాదు. అందుకు స్పష్టమైన సమాధానం రాలేదు.

ఇందిరమ్మ ఇళ్ల గురించి చాలా సార్లు చెప్పాము. లక్ష రూపాయలు ఇస్తే తప్ప సాధారణంగా ఇల్లు కట్టే పరిస్థితి లేదు. లక్ష రూపాయలు మంజూరు చేసి, ఇల్లు కట్టకపోతే అన్యాయమని చెప్పాము. పెద్దలు పాలడుగు వెంకట్రావుగారు కూడా చెప్పారు. లక్ష రూపాయలు ఇవ్వండి పేదవారికి ఇల్లు కట్టండని, న్యాయం చేయండని చెప్పాము. నేను వెంకట్రావుగారిని సమర్థిస్తూ, లక్ష రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రకరకాల ఇళ్లు మంజూరు అయ్యాయి. ఏవీ పూర్తి కాలేదు. తక్షణం వాటిని పూర్తి చేయాలి.

వైద్య రంగానికి సంబంధించి చూస్తే, ప్రభుత్వ ఆసుపత్రులను నిర్వీర్యం చేస్తున్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్ సక్రమంగా పని చేయడం లేదు. డాక్టర్లు ఉండడం లేదు, మందులు లేవు. ప్రైవేట్ సెక్టార్స్‌కి లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రజలకు అందుబాటులో ఉంచండి. ఉన్న వనరులను ఉన్న వసతులను, ప్రజలకు అందుబాటులో ఉంచమంటున్నాను. అందుకుగాను తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కేటాయింపులలో అన్యాయం జరుగుతోంది. ఆ విషయాన్ని పరిశీలించాలి.

వ్యవసాయం గురించి చెప్పారు. మౌలిక సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. వారికి కావలసిన నాణ్యమైన విత్తనాలు తగిన సమయంలో ఎరువులు, కరెంటు, మార్కెట్ వసతి, గిట్టుబాటు ధర నీటి విషయంలో శ్రద్ధ వహించాలి. మౌలిక సమస్యలు పరిష్కారం కావాలి. దానికి సంబంధించి ప్రభుత్వం ఆలోచించాలని తమ ద్వారా కోరుతున్నాను. స్వామినాథన్ కమిటి రిపోర్ట్ అమలుచేయాలని కోరుతున్నాను.

సంక్షేమ పథకాలకు సంబంధించి ఎస్.సి., ఎస్.టి, బి.సి, మైనారిటీలకు కేటాయించిన నిధులు ఖర్చు పెట్టడం లేదు. రూ.10,021.30 కోట్లు ఈ సంవత్సరం కేటాయించారు. పోయిన సంవత్సరం కన్నా ఎక్కువగా రూ.200 కోట్లు కేటాయించారు. ఖర్చు పెట్టడం లేదు. ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది. మైనారిటీలకు రూ.20 కోట్లు పెంచినట్లు చూపించారు. దానిని ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. చాలా దారుణమైన విషయం. మైనారిటీలకు సంబంధించిన సమస్య. బడ్జెట్‌లో అప్పుడు రూ.4 కోట్లు హాస్టల్స్‌కి విడుదల చేసి రూ.75,00,000 లక్షలు ఖర్చు పెట్టారు. ఇది అన్యాయం? వక్ఫ్‌బోర్డ్ ఆస్తులు పరాధీనం అయ్యాయి. రెవ్యూ లేదు. సరిగ్గా రెవ్యూ చేసి న్యాయంగా పని చేస్తే రూ.100 కోట్ల ఆదాయం వస్తుంది కానీ రూ.1.50 కోట్లు మాత్రమే ఇప్పుడు వస్తోంది. దీని మీద ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? ఈ విషయం పరిశీలించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

చేతి వృత్తుల వారి విషయానికివస్తే, ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక రకాలైన వాగ్ధానాలు చేసింది. అన్ని ఫైనాన్స్ కార్పొరేషన్ ఫెడరేషన్‌లను ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. కమ్మరి, మేదర, దర్జీ,కంసాలి, స్వర్ణకారులకు సంబంధించి అన్నీ పనిచేస్తున్నాయా? వారిని మోసం చేయడం ఎందుకు? ఒక ఉదాహరణ చెబుతాను. క్షవర కార్మికులైన నాయి బ్రాహ్మణ సంఘానికి రూ.25 లక్షలు ఇచ్చారు. వారు ఏమని అంటున్నారంటే, తిరుపతిలో భక్తులు వెంకటేశ్వరస్వామివారికి వెంట్రుకలు సమర్పిస్తే, సదరు ఆదాయం రూ.300 కోట్లు ప్రభుత్వానికి, అంటే టిటిడి., వారికికాగా, అందులో సగం భాగం అయినా వీరికి కేటాయించాలని అంటున్నారు. అది దేవుడి డబ్బు. దేవుడి డబ్బుల్లో సగం అయినా కేటాయించాలి. వీరంతా నోరు లేని వారు. టిటిడి నుండి అయినా తీసుకోమనండి. రాష్ట్ర ప్రభుత్వం టిటిడి నుండి వాటా కేటాయించవచ్చు. దేవుడినే అడుక్కుందాము. వీరికి ఇద్దాము. ప్రభుత్వం క్షవర కార్మికులకు డబ్బులు ఇవ్వని పరిస్థితి ఉన్నప్పుడు దేవుడినే అడుగుదాము.

చేనేత కార్మికుల విషయానికి వస్తే, ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు పైన వారికి లేదు. వారికి ఇచ్చే మాట లేదని చెబుతున్నారు. చేనేత కార్మికులు, చేతి వృత్తిదార్ల పాపం ఈ ప్రభుత్వానికి తగులుతుంది. ఓట్ల సమయంలో చేనేత, కల్లు గీత, రజక, క్షవర మొత్తం చేతి వృత్తిదార్లకు అరచేతిలో వైకుంఠం చూపించారు. ఎన్నికలు అయిన తరువాత అరచేతిని నెత్తి మీద పెట్టుకొని తొక్కుతున్నారు. అందుకే వృత్తిదార్ల, ఎస్.సి.,ఎస్‌టి, బిసి, మైనారిటీల పాపం ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. వారికి తగిన నిధులు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ఉపాధి హామీ పథకానికి రూ.6,000 కోట్లు ఇచ్చారు. మంచి పథకం. ఇందులో అవినీతి, అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. సరిగ్గా అమలుచేయకపోతే దుర్వినియోగమవుతుంది. దీనిని సరిగ్గా అమలు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. విద్యుత్ 9 గంటలు ఇస్తామన్నారు. ఆ విధంగా ఇవ్వమని కోరుతున్నాను. పంటలు ఎండిపోతున్నాయి. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఏ రంగంలో అయినాసరే ట్రెండ్ సెట్టర్స్ కొద్ది మంది ఉంటారు. వారి ఏ రకంగా సమాజం ఉండాలని అప్పుడప్పుడు మాత్రమే జన్మిస్తుంటారు. ముఖ్యంగా ప్రజా జీవితం అంటే సామాన్యుడికి దూరంగా ఉన్న హైటెక్ విధానం కాదు. సామాన్య మానవుడి జీవితాలు బాగు చేసే కార్యక్రమాలు మాత్రమే ఏ ప్రభుత్వంలో అయినా ఉండాలని నిరూపించి నిలబెట్టిన మహానేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారనేది మన ముందు కనిపిస్తోంది. ఆయన సామాన్య మానవుల ఆలోచనా విధానాన్ని

రాష్ట్ర అభివృద్ధిని పూర్తిగా కాంక్షించారు కాబట్టి పేద ప్రజలకు సంబంధించి అనేక సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రానికి సంబంధించిన జలయజ్ఞం, ఇతరత్రా ప్రజలకు ఇచ్చి సంక్షేమ కార్యక్రమాలు వీటన్నింటిని ఈ రాష్ట్రానికి అందించి మనందరికి చిరస్మరణీయులైన నాయకుడిగా మనకు కనుమరుగైనారు. ఆయన స్ఫూర్తితో ఈ రోజు రోశయ్యగారు 16వ సారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకుగాను ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

సచిన్ రమేష్ టెండుల్కర్ క్రికెట్ ప్రపంచంలో ఆయన ఒక అద్భుతం. 46 శతకాలు వన్ డే మ్యాచ్‌లో చేశారు. 47 శతకాలు టెస్ట్ మ్యాచ్‌లలో చేశారు. 17,000 పైచిలుకు పరుగులను వన్ డేలో సాధించి ఈ మధ్యకాలంలో రెండవ శతకాన్ని వన్ డే మ్యాచ్‌లో సాధించి ప్రపంచ రికార్డ్‌ని సృష్టించారు. పేరు పొందారు. అదే విధంగా డా.కొణిజేటి రోశయ్యగారు భారతదేశ రాజకీయ చరిత్రలో ఒక సమర్ధులైన ఆర్థికమంత్రిగా పేరు తెచ్చుకొన్న వ్యక్తి.

మ.1.20

అధ్యక్షా, డా. కె. రోశయ్య గారు 16 వ సారి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా ఈ దేశంలో అరుదైన రికార్డును సాధించుకున్నారనే మాటను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అక్కడ 46 సెంచరీలు, ఇక్కడ 16 సార్లు బడ్జెట్లు. ఆయన వయస్సు 36. ఈయన వయస్సు 76. ఏదైనప్పటికి కూడా రోశయ్య గారు ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్ ఏదైతే రాజశేఖర రెడ్డి గారు ఇచ్చినటువంటి స్ఫూర్తి ఉందో ఆ స్ఫూర్తికి పూర్తిగా సానుకూలంగా ఆ స్ఫూర్తిని ఒంటపట్టించుకొని తద్వారా ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు చేసిన ఆలోచనతో చేసిన బడ్జెట్‌గా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒక్క విషయాన్ని ఆలోచించాలి. ఈరోజు మొత్తం బడ్జెట్ మీద మనందరం కూడా వివిధ విషయాల మీద విశ్లేషణ చేస్తున్నాం. ఏ రకమైన కార్యక్రమాల ద్వారా ఈ రాష్ట్రం పూర్తిగా అభివృద్ధి చెందుతుందనే నేపథ్యం ఉంది కనుకే రోశయ్య గారు అత్యున్నతమైన బడ్జెట్‌ను అరుదైన సమయంలో.. అరుదైన సమయమని ఎందుకు అంటున్నామంటే, మనందరం కూడా ఒప్పుకొని తీరాలి. ఈరోజు ఆర్థిక మాంద్యం ఈ దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య. ఆర్థిక మాంద్యం ఉన్నటువంటి ఈ సందర్భంలో సైతం ఒక మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ద్వారా.. ఇంత పెద్ద బడ్జెట్‌ను ఎందుకు ప్రవేశపెట్టారని కొంతమంది అంటున్నారు. పెద్ద బడ్జెట్ ఎందుకంటే, మనం చిన్నప్పటి నుండి వింటున్నట్లు.. ఎప్పుడూ మన ఏయిమ్ చాలా పెద్దదిగా ఉండాలి. మనం మంచి చేయాలనే ఆలోచన ఉండాలి. ఆ ఆలోచనకు అనుగుణంగా మన బడ్జెట్ ఉండాలి. ఆ బడ్జెట్‌ను ఎంతవరకు సానుకూలపరచుకుంటామే కాలక్రమేణా ఊహించుకోగలుతాము తప్పితే ఈరోజు ఇంత పెద్ద బడ్జెట్ అని అన్న వారికి సరైన దూరదృష్టి లేదనే మాటను మనవి చేస్తున్నాను. మరొక ముఖ్యమైన విషయం, ప్రాధాన్యతా క్రమాల విషయానికి వస్తే, రాష్ట్ర ప్రభుత్వానికి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఏ రకమైన ప్రాధాన్యతా క్రమాలను అందించారో, జలయజ్ఞం కానివ్వండి, పేదప్రజలకు ఇచ్చే పెన్షన్లు కానివ్వండి, ఇతరత్రా కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని వాటి ఆధారంగానే ఈ బడ్జెట్‌ను నిర్మించినటువంటి విషయం మనకు అవగతం అవుతుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రత్యేకంగా ప్రస్తుతించదలచాలను. ఎవ్వరైతే హెచ్ఐవి రోగులున్నారో వారికిచ్చేటటువంటి సామాజిక పెన్షన్లు. ఇది ఒక విప్లవాత్మకమైన అలోచన అని ఈ సందర్భంగా మనవి

చేస్తున్నాను. ఎందుకంటే, నిన్న గాక మొన్న పత్రికలలోను, టీవీలోను వచ్చిన వార్తను చూచినట్లయితే, ఒక అమ్మాయికి హెచ్ఐవి సోకింది కాని ఇంకా ఏయిడ్స్‌గా రూపాంతరం చెందలేదు. హెచ్ఐవి సోకినంత మాత్రాన ఆమెను గ్రామ బహిష్కరణ చేసినటువంటి సందర్భాన్ని మనం చూశాం. ఈరోజు, ఎవ్వరైతే హెచ్ఐవి పాజిటివ్ రోగులున్నారో వారికి సరైన అవకాశం కల్పిస్తే, వారికి సరైన మంచి పోషకాహారం కల్పిస్తే వారికి కొంత సపోర్టుని ఇచ్చినట్లయితే వాళ్లు మిగతా వాళ్ల లాగ ఆరోగ్యవంతుల మాదిరిగా జీవితాన్ని కొనసాగించే అవకాశం ఉందనే మాట మనందరకు తెలుస్తున్న సందర్భంలో హెచ్ఐవి రోగులకిచ్చే పెన్షన్ ద్వారా ఎవ్వరి మీద ఆధారపడకుండా వారికి కావలసిన కొద్దిపాటి ఏఆర్‌టీని కాని, కొద్దిపాటి మందులను కాని పొంది తద్వారా మంచి జీవితాన్ని గడిపే అవకాశం లభిస్తుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అటువంటి మంచి ఆలోచనతో ఇటువంటి మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినటువంటి రోశయ్య గారిని మనందరి తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నాను.

(హర్షధ్వానాలు)

అధ్యక్షా,ముఖ్యంగా ఈ రోజు ప్రభుత్వం రేషన్ కార్డులు తొలగిస్తున్నారని సభ్యులు అంటున్నారు. రేషన్ కార్డులు తీసి వేయడానికి ఒక రేషనాలిటి ఉండాలనే మాట్లాడేవారికి ఒకే ఒక విషయాన్ని మనవి చేయదలచుకున్నాను. 2004 వ సంవత్సరానికి ముందు ఒక్క రేషన్ కార్డు కావాలనికుంటే అది తెల్లరంగు రేషన్ కార్డు కాదు కదా గులాబి రంగు రేషన్ కార్డు అయినప్పటికి కూడా ఎం.ఆర్.వో ఆఫీసు చుట్టూ చెప్పులరిగేలా తిరిగినా జారీ చేయనటువంటి సందర్భంలో, డా. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తిగా ఆధారం లేనటువంటి ఎవరైతే పేదవారు ఉన్నారో అరుహు లైన వారందరికి తెల్ల రంగు రేషన్ రంగు సేషన్‌కార్డులను, మిగతా వారికి గులాబి రంగు రేషన్ కార్డులను ఇచ్చినటువంటి విప్లవాత్మకమైన ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖరరెడ్డి గారు అనే మాటను మనవి చేస్తున్నాను. దానిని కొనసాగించే విషయంలో ఎక్కడైనా తప్పిదాలుజరిగి ఉండవచ్చు. ఒక్కొక్కరు రెండేసి కార్డులు తీసుకున్న సందర్భాలుంటే, ఐరిష్ విధానం లేకపోవడం వల్ల కొంతమంది తప్పుడుగా రేషన్ కార్డులు తీసుకొని ఉంటే ప్రభుత్వం వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది రేషన్ కార్డులను సక్రమంగా చేసేందుకు ఒక ప్రక్రియను ప్రారంభించడం కూడా తప్పనిసరిఅనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు చాలా మంది దీనిని బడా బడ్జెట్ అని అంటున్నారు. కాదు ఇది బడాయి బడ్జెట్ అనే మాటను కొంతమంది నోటి నుండి విన్నాం. నిత్యం ప్రభుత్వంతో లడాయి పెట్టుకోవాలనుకొనేవారికి ఇది బడాయి బడ్జెట్‌లాగానే కనపడుతుంది.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, రేషన్ కార్డులపద్ధతిని ఎవ్వరు ప్రవేశపెట్టారనే పద్ధతిని ఎవరు ప్రవేశపెట్టారనే విషయం వచ్చింది. 1973-74 సం.లో రేషన్ కార్డులు ఇవ్వడం, అప్పుడే చౌకధర దుకాణాలు రావడం జరిగింది. మా జిల్లాలో అప్పుడు కలెక్టరుగా ఉన్న శ్రీ కె. వేణుగోపాల్ గారు ప్రతి ఊరు లోని ప్రతి ఊరిలోని పేదవారికి ఆనాడు రేషన్ కార్డులిచ్చారు. తద్వారా పేదవారికి కావలసిన నిత్యావసర వస్తువులను చౌకధరల దుకాణాల ద్వారా ఇచ్చే పద్ధతిని ప్రవేశపెట్టింది స్వర్గీయ యన్.టి. రామారావు గారి ప్రభుత్వమని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : (మైక్ లేకుండా) అధ్యక్షా, రేషన్ కార్డుల విధానాన్ని ప్రవేశపెట్టింది రాజశేఖర రెడ్డి గారని దుర్గేష్ ప్రసాద్ గారు చెప్పడం జరిగింది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మీకు సమయాన్ని ఇవ్వలేదు కదా, మీరెందుకు మాట్లాడుతున్నారు. కూర్చొండి. లేచి మాట్లాడతారు. మీ ఇష్టమా? దయచేసి కూర్చొండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : (మైక్ లేకుండా) అధ్యక్షా, బయటకు పొమ్మంటే పోతాం.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మీ ఇష్టం. లేచి మాట్లాడడం ఏమిటి? అనుమతి తీసుకొని మాట్లాడు.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారి హయాంలో ఎవ్వరైతే అర్హులైన పేదవారున్నారో వారందరికీ తెల్లరంగు రేషన్ కార్డులివ్వాలనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారని నేను చెప్పాను. ఇది మొత్తంగా కులంతో, ముఖ్యంగా పార్టీతో సంభంధం లేకుండా అర్హులైన పేద వారందరికి రేషన్ కార్డులివ్వాలనే మాటను ఆనాడే ఖచ్చితంగా దివంగత రాజశేఖర రెడ్డిగారు చెప్పారనే మాటను ఉటంకించడానికే చెప్పాను. రేషన్ కార్డుల విధానాన్ని ఎప్పుడు ప్రవేశాపెట్టారు, ఎప్పుడు ఎన్ని ఇచ్చారనేది కాదు. ఎవరి హయాంలో ఎక్కువగా అర్హులైనవారందరికీ తెల్లరంగు రేషన్ కార్డులు ఇచ్చినటువంటి ముఖ్యమంత్రిగా ప్రపంచ స్థాయిలోనే రికార్డును సాధించిన వ్యక్తిగా మాత్రమే పేరు ఉందనే మాటను మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

అధ్యక్షా, మునిసిపల్ శాఖామాత్యులు కూడా ఈరోజు ఉన్నారు. గతంలో మునిసిపాలిటీల ఆర్థిక పరిపుష్టి కోసం అనేక వాగ్దానాలు చేసి, ఉపన్యాసాలు చేసినవారు చాలామంది ఉన్నారు. నెల చివరకి వచ్చేటప్పటికి మేము చాలా ఇబ్బందులు పడుతున్నాం కాబట్టి ట్రెజరీ జీతాలు ఇచ్చే ఏర్పాటు చేయమని ఎంతోమంది మున్సిపల్ ఉద్యోగస్థులు ఎంతో కాలం నుండి అడుగుతున్నా, ఒక్క రాజశేఖర రెడ్డి గారు తప్ప ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ట్రెజరీ ద్వారా మునిసిపల్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు జీవోను జారీ చేసి, తద్వారా వారికి నెల మొదటి తారీఖున జీతాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టిన మొట్టమొదటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

రోశయ్య గారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్‌ను మనం పూర్తిగా చూచినట్లయితే, ఆర్థిక మాంద్యం ఉన్న పరిస్థితులలో సైతం మనకున్న ప్రాధాన్యతా క్రమాల ప్రకారం ప్రాజెక్టులను నిర్మించడానికి పూనుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రాణహిత-చేవెళ్ల, ఇటు ఆంధ్ర ప్రాంతానికి ఉపయోగపడే పోలవరం ప్రాజెక్టు రెండింటిని కూడా సమదృష్టితో చూస్తూ రెండు ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికపై పూర్తి చేయాలనే ఆలోచనతో ఉంది. కేంద్రం ఈ రెండు ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించే ప్రయత్నంలో భాగంగా ఈ బడ్జెట్ ప్రత్యేకమైన ఒరవడిని కల్పిస్తుందనే మాటను మనవి చేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించే విషయంలో పార్లమెంటులో అడిగిన ప్రశ్నకు ఫిబ్రవరి 24 వ తేదీన జాతీయ ప్రాజెక్టులుగా ఏమేమి వచ్చాయనే విషయాన్ని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి తెలియచేస్తూ, ఒక్క పోలవరం ప్రాజెక్టు గురించి మాత్రమే హై-పవర్ కమిటి నుండి అనుమతి వచ్చింది కనుక దీనిని మార్చి 5 వ తేదీన ఎక్సిపెండేచర్ ఫైనాన్స్ కమిటీ పరిశీలిస్తుందని చెప్పారు. చొక్కారావు ప్రాజెక్టు గురించి అసలు కన్సిడరేషనే లేదని తెలియచేయడం జరిగింది. ఎందుకంటే ఇప్పటికే ఆ రాష్ట్రానికి ఒక ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించే దిశలో కేంద్రప్రభుత్వం ఉంది కనుక ఈ ప్రస్తావన రాదని కూడా తెలియచేయడం జరిగింది. అసలు ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రస్తావనే లేదు. ఫిబ్రవరి 24 వ తేదీన డిఐటి.ఎన్ఐటి.ఇన్ అనే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో భారత పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి గారు ఇచ్చిన సమాధానాన్ని చూచి క్లారిఫై చేయమని అడుగుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ప్రాణహిత-చేవెళ్ల, పోలవరం ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కృషి చేస్తుందని ఇదే సభలో భారీ నీటిపారుదల శాఖామాత్యులు శ్రీ పొన్నాల లక్ష్మయ్య గారు చాలా స్పష్టంగా చెప్పారు. మన ప్రయత్నం మనం చేస్తున్నాం. పై నుండి అనుమతి వచ్చేందుకు అవసరమైతే మనమందరం కలిసి ఒత్తిడి చేద్దాం. జాతీయ ప్రాజెక్టులుగా గుర్తింపు తెచ్చుకోవడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, దళిత వర్గాల సంక్షేమం కోసం గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం రూ. 400 కోట్లు అదనంగా కేటాయించిన ఘనత కూడా ఈ బడ్జెట్‌కు దక్కుతుందనే మాటను కూడా మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఉన్నత విద్యకు, భారీ ప్రాజెక్టులకు సంబంధించి మనందరికి ఉపయోగపడే విధానాల పట్ల ప్రత్యేకమైన దృష్టిని ఈ బడ్జెట్ సారించిందనే మాటను ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను.

మ. 1.30

మన రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరిగింది అంటూ, చాలామంది సభ్యులు మాట్లాడారు. అభివృద్ధి విషయానికి వస్తే రాష్ట్రం మొత్తం మీద ఏఏ అంశాలలో అభివృద్ధి చెందింది, ఏఏ ప్రాంతాలు అభివృద్ధి చెందలేదు, ఎందుకు అభివృద్ధి జరగలేదనే విషయాలలో ఒక శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని కోరినటువంటి మొట్టమొదటి వ్యక్తి పార్లమెంట్ సభ్యులు మా ఉండవల్లి అరుణ్‌కుమార్ అనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ప్రభుత్వం కూడా ఈ విషయాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, తద్వారా వాస్తవాలని రాష్ట్ర ప్రజలకి, దేశ ప్రజలకు తెలియచేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత ఆరు సంవత్సరాలుగా పన్నులు బాగా పెంచుతున్నారనే మాట ఈ మధ్య మన రాష్ట్రంలో వింటున్నాము. 2004 లో రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చినప్పటినుండి ఈ రోజు వరకు పన్నులు పెంచిన దాఖలాలు లేవు. కరెంటు విషయంలోనూ, ఇతరత్రా విషయాలలో 2004 కంటే ముందు పెరిగాయి గానీ, తరువాత 2010 వరకు పన్నులు పెరగలేదు. ఇవాళ మనకున్న ఆర్థిక మాంద్యం వల్ల పెంచక తప్పని పరిస్థితులలో, ఏదో ఒక రూపంలో ప్రభుత్వానికి రెవెన్యూ వసూలు కోసం కొంత మేరకు పెంచితే అది కూడా సహేతుకంగా లేదని అన్ని పక్షాలతోబాటు మేము కూడా ఆ విషయంలో గట్టిగా అడుగుతున్నాము. పన్నులు తగ్గించాలనే ఆలోచన కూడా ఈ ప్రభుత్వం చేస్తున్నది. ఈ సందర్భంగా మనం ఆలోచించవలసిన మరో అంశం ఇక్కడున్నటువంటి వనరులు, అవసరాలు. ఎకనమిక్స్ అంటే ఒక మనిషి యొక్క స్వరూప స్వభావాలను అధ్యయనం చేసేటువంటి ఒక గ్రంథం అని లైనెల్ రాబిన్స్ అనే

ఆర్థిక శాస్త్రవేత్త చెప్పారు. దాని ప్రకారం స్కేర్స్ మీన్స్ ఏ విధంగా ఉంటాయో, వాటికి తగ్గట్లు మనకు అవసరాలు ఎక్కువగా ఉంటాయి, తీర్చుకునే సాధనాలు చాలా తక్కువగా ఉంటాయి. ఆ సాధనాలను సరిగ్గా ఉపయోగించుకునే విధంగా మనిషి చేసే ప్రయత్నం గురించి ఆర్థిక శాస్త్రవేత్త చెప్పిన నిర్వచనాన్నే ఇప్పటికీ చాలా ముఖ్యమైనదిగా అందరూ తీసుకుంటున్నారు. ఆ నిర్వచనాన్ని తు. చ. తప్పక పాటించే ఏకైక ఆర్థికశాఖామంత్రి మన రోశయ్యగారని మనవి చేస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

మనకు ఉన్న వనరులకి, అవసరాలకి మధ్య సమతుల్యతను పాటిస్తూ చేసే కార్యక్రమంలో భాగంగా ఈ బడ్జెట్ ఇప్పుడున్నటువంటి పరిస్థితులలో అత్యుత్తమమైనదిగా తమద్వారా సభకు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: The House is adjourned to meet at 4.30 p.m. today.

(Then the House adjourned at 1.32 p.m., to meet again at 4.30 p.m., on Wednesday the 3rd March, 2010)

సా. 4.30

(సభ తిరిగి సాయంత్రం గం. 4.30 ని.లకు ప్రారంభమైనది.)

(గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR. CHAIRMAN : Now discussion on Budget – 2010. Sri V. Bala Subramanyam.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం :– అధ్యక్షా, బడ్జెట్‌మీద వరుసగా రెండవసారి ప్రసంగించడానికి అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు. ఈసారి కూడా చాలా పెద్ద ఎత్తున బడ్జెట్ ప్రవేశపెట్టబడింది. గత 5 యేళ్ళ బడ్జెట్ కనుక చూసినట్లయితే, 12.63 శాతం అసలు బడ్జెట్ కంటే యాక్చ్యువల్స్ తక్కువగా ఉన్నాయి. 2009-10 సంవత్సరంలో చూస్తే యాక్చ్యువల్స్ దాదాపు 20 శాతం తక్కువ అయ్యేటటువంటి పరిస్థితి కన్పిస్తున్నది. ఒకవేళ ఆవిధంగా తగ్గినప్పటికీ, మిగిలిన మొత్తంలో చూసినప్పటికీ కూడా ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ చాలా పెద్ద బడ్జెట్. అందులో ఏమీ సందేహం లేదు. అలాగే మీరు సోషియో ఎకనామిక్ సర్వే రిపోర్టును ఇదే సందర్భంలో మాకు అందచేయడం ద్వారా మేము దానిని పోల్చి చూసుకోవడానికి అవకాశం కలిగింది. అయితే ఆర్థిక వేత్తలకు సంబంధించినంతవరకూ ఒక సామెత ఉంది. సామాన్యులకు, ఆర్థిక వేత్తలకు తేడా ఏమిటంటే – "సామాన్యులు అబద్ధాలు, పచ్చి అబద్ధాలు అనేవి రెండు మాత్రమే చెప్పగలరు. ఆర్థిక వేత్తలు అబద్ధాలు, పచ్చి అబద్ధాలు, గణాంకాలు అనేటటువంటివి కూడా కలిపి మూడుగా చెప్పగలరని" చెప్పి ఆర్థిక వేత్తల మధ్య ఒక జోక్ ఉంది. ఇలా చూసినప్పుడు నేను దానిజోలికి పోవడం లేదు. జిడిపి, జిఎస్‌డిపి పెరుగుదల గురించి చాలా పెద్ద ప్రస్తావన ఉంది. ఈ పెరుగుదలకు సంబంధించి సగటు మానవుని జీవన ప్రమాణాలను నిర్దేశించేటటువంటి అంశాలు కూడా ఈ జిడిపిలో దాని అభివృద్ధిని నిర్ణయించేటప్పుడు పరిగణనలోనికి రావడం లేదు. కేవలం కొన్ని పారామీటర్స్ ఆధారంగా వస్తోంది. సగటు మానవుడు ఏమి తింటున్నాడు, ఎలా ఉండగలుగుతున్నాడు, ఏ పరిసరాలలో ఉంటున్నాడు, ఎలాంటి ఆరోగ్యం లభిస్తోంది, లేకపోయినట్లయితే అతను పిల్లలను ఏరకంగా చదివించుకోగలుగుతున్నాడు అన్న అంశాలు మన జిడిపిలోకి రావడం లేదు. ఉదాహరణకు చూస్తే, మన

ఆంధ్రప్రదేశ్ బియ్యం ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో మూడవ స్థానంలో ఉంది. కానీ అదే సందర్భంలో రక్తహీనతతో 79 శాతం మంది లో ఉన్నది. పౌష్టికాహారంతో 39.07 శాతం మంది పిల్లలు బాధపడుతున్నారు. ఒక విషయంలో మనం అభివృద్ధి చెందినట్లు కన్పిస్తున్నప్పటికినీ, ఇంకొక పార్శ్వం వైపు చూస్తే చాలా సమస్యలు ఉత్పన్నమైనట్లు కన్పిస్తున్నాయి. ఉదాహరణకి 8.49 శాతం ఆర్థికాభివృద్ధి భారతదేశంలో ఉంటే, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి 9.07 శాతం ఉంది. అదే సందర్భంలో హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్ వాల్యూం దగ్గరకి వచ్చేటప్పటికి జాతీయ వాల్యూం 0.472 ఉంటే, ఆంధ్రప్రదేశ్ మాత్రం 0.416 ఉంది. ఒక విషయంలో జాతీయ సగటు కంటె ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇంకొదాని దగ్గరకు వచ్చేటప్పటికి జాతీయ సగటులో చాలా తక్కువగా ఉన్నాము. అలాగే ఈ సోషియో ఎకనామిక్ సర్వే చూస్తే మనకు చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఇందులో వ్యాక్సిన్‌ల గురించి వాళ్లు చెప్పింది చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంది. పోలియో – 100.46 శాతం మందికి, బిసిజి – 101.70 శాతం మందికి వేశారుట. ఇలా జరుగుతూ ఉంటుంది, కాదనము. కానీ అన్ని టీకాలు వేసినటువంటి పిల్లలు ఆంధ్ర రాష్ట్రంలో ఎంత మంది ఉన్నారంటే కేవలం 46 శాతం మంది మాత్రమేనని చెప్పి ఎన్‌హెచ్‌ఎస్ ఈ మధ్య చెప్పింది. దీనిని బట్టి చూస్తే, అభివృద్ధిని గురించి నిర్ణయించుకునేటప్పుడు ఒక నిర్వచనం సరిపోదు, అవకాశాలు పుష్కలంగా ఉండడమే అభివృద్ధికి కావలసింది. ఆ అవకాశాలను అందుకోగలిగినటువంటి శక్తి సామర్థ్యాలు ఎంతమందికి ఉన్నాయి, ఎందరికి కల్పిస్తున్నామనేటటువంటిది అభివృద్ధికి సంబంధించిన ప్రధానమైన అంశం.

రెండవది – జిల్లాల అభివృద్ధిని గురించి కూడా ఈ సోషియో ఎకనామిక్ సర్వేలో ఇచ్చారు. మాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. 7 జిల్లాలు పాత పరిస్థితి కంటే పైకి పెరిగాయి. 4 జిల్లాలు అక్కడే ఉన్నాయి, 12 జిల్లాలు దిగజారాయి. కానీ విచిత్రమేమిటంటే పర్ క్యాపిటాలో చూస్తే, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు వంటి జిల్లాలు వ్యవసాయకంగా అభివృద్ధి చాలా అభివృద్ధి చెందిన జిల్లాలు అని చెప్పుకునేటటువంటివి రోజు రోజుకి క్రిందకి పడిపోతున్నాయి. ఉదాహరణకి 9వ స్థానంలో ఉన్న గుంటూరు జిల్లా చాలా క్రింది స్థాయికి అంటే 14వ స్థానానికి పడిపోయింది. అలాగే కడప జిల్లాను చూసినట్లయితే, 15వ స్థానంలో నుంచి 3వ స్థానంలోకి వెళ్ళిపోయింది. ఒక్క కడప జిల్లా మాత్రమే పెద్ద ఎత్తున అభివృద్ధి చెందింది. పర్ క్యాపిటా చూసినట్లయితే ఒక్క హైదరాబాద్, విశాఖపట్టణం తరువాత ఈ 5 సంవత్సరాలలో కడప జిల్లా మూడవ స్థానానికి రావడం అనేది చాలా ఆశ్చర్యాన్ని కల్గిస్తున్నది. అదే సందర్భంలో కొన్ని జిల్లాలు అనగా శ్రీకాకుళం – 23, విజయనగరం –22వ స్థానాలలో ఆ రోజున ఎలా ఉన్నాయో, ఈ రోజున కూడా అలాగే చాలా తక్కువ స్థానాలలో ఉన్నటువంటి పరిస్థితి కన్పిస్తున్నది. దక్షిణ భారత దేశంలో చూసినట్లయితే, పర్ క్యాపిటాలో ఆంధ్రప్రదేశ్ చాలా వెనకబడి చిట్టచివరన ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు మన అభివృద్ధికి సంబంధించినటువంటి కార్యక్రమాలలో ఏరకమైన దృక్పథం ఉండాలనేటటువంటిది మనం ఒక అంచనాకి రావచ్చు. మీకు తెలుసు 1929 – 33లో అమెరికాలో మాంద్యం వచ్చినప్పుడు, కీన్స్ ఒక మాట అన్నాడు – 'ప్రభుత్వ జోక్యం లేకుండా, నిరుద్యోగాన్ని నివారించడం సాధ్యం కాదు'. దానిని దృష్టిలో పెట్టుకుని జీన్‌డ్రీజ్, మిలేర్ షా వంటి గొప్ప ఆర్థిక వేత్తలు, సామాజిక వేత్తలు కలిసి మనకు ఒక నమూనాగా భారత దేశంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్‌ని ఇంప్లిమెంట్ చేయడమనేటటువంటిది జరుగుతోంది. ఇది చాలా గొప్ప కార్యక్రమం, పెద్ద దృక్పథంతో కూడినటువంటి కార్యక్రమం. అయితే, వాళ్లు ఆ సందర్భంలో ఏమన్నారంటే, మన వ్యవసాయ కూలీలలో చాలా మందికి ఏదో ఒక రకమైన భూమి ఉన్నది. ఆ భూమిని మీరు డెవలప్ చేసినప్పుడు మాత్రమే ఈ పథకం ద్వారా మనము అనుకున్నటువంటి ఆశయం దీర్ఘకాలికంగా నెరవేర్చడమనేది సాధ్యమవుతుంది. ఆదాయం పెరగాలన్నా, ఆస్తి ఏర్పడాలన్నా, అది ఉత్పత్తికి ఉపయోగపడాలన్నా, పర్యావరణాన్ని కాపాడాలన్నా ఈ

రకంగా చూసినట్లయితే, మల్టిప్లయర్ ఆగ్రిలేటర్ సిండ్రోమ్ అని చెప్పి దీనికి పేరు పెట్టారు. ఒక పథకం అనేక ప్రయోజనాలకు ఉపయోగపడడం, ఆ ప్రయోజనాలు అనేక రెట్లు ఫలితాన్ని ఇవ్వడం అనేటటువంటిది, ఈ ఎం.ఎ. ఎస్.కి సంబంధించినటువంటి అంశం.

సా. 4 .40

రూ. 8 వేల కోట్లు రూపాయలు మనం ఖర్చుచేస్తే ఎన్నిలక్షల ఎకరాలను ఈ దృక్పథంతో మనం అభివృద్ధి చేయగలిగాము అనేది కీలకమైన అంశం . ఇట్లా ప్రతి పథకాన్ని, ప్రతి అంశాన్ని మనం చూడగలిగినపుడు మాత్రమే – అధ్యక్షా, నేను గత బడ్జెటులో మాట్లాడినపుడు ముఖ్యమంత్రిగారు రాజశేఖర రెడ్డిగారు ఉన్నారు. ఈసారి మాట్లాడేప్పుడు కూడా ముఖ్యమంత్రిగారు రావడం ఆనందదాయకంగా ఉంది. ఈ పథకాన్ని అమలు చేయదలచుకున్నపుడు కొంత ఎంఏఎస్ దృక్పథంతో చూస్తే ఫలితం ఉంటుంది ఉదాహరణకు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి తమిళనాడు ఇంప్లిమెంట్ చేసినదానిమీద పెద్ద పరిశోధన జరిగింది. తమిళనాడు మధ్యాహ్న భోజన పథకం వలన ఒకవైపు ఆహారభద్రత, మరోవైపు ఎడ్యుకేషన్, ఇంకొకవైపు ఆరోగ్యం, జండర్ ఈక్విటీ, ఇన్క్లూజివ్ గ్రోత్, ఈ అన్ని అంశాలు దానితో ముడిపడి పెద్ద ఉదాహరణగా అది ఉపయోగపడింది. మన పథకాలు కూడా ఆ రూపంలో ఉపయోగపడినపుడే తప్ప, కేవలం, ఏదో చేశామంటే, చేశాము అంటే ఉపయోగం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాలి. అలాగే ఆరోగ్యానికి సంబంధించి కూడా, ఈ మధ్య నేను మెదక్ జిల్లా, మునిపల్లె మండలంలోని పెదబెల్మాడ అనే గ్రామానికి వెళ్లాను. బహుశా నా జీవితంలో అటువంటి మీటింగ్‌కు పోలేదు. అది గర్భసంచులు తొలగింపబడిన మహిళల సమావేశం. మాతోపాటు కొంతమంది గైనకాలజిస్ట్‌లు కూడా అక్కడకు వచ్చారు. ఆ వ్యవహారం మొత్తం చూచి వారితో మాట్లాడితే, వాళ్లంతా చెప్పేది ఏమిటంటే, ఏదోనయ్యా, మాకు కడుపులో నెప్పి వచ్చింది, మేము డాక్టరు దగ్గరకు పోయాము, మాకేమీ వాళ్లు చెప్పలేదు. అది పోతుందని చెప్పారు. తీసివేశారు. మేము ఇపుడు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు అప్పులు చేశాము. తరువాత ఎట్లా వున్నావమ్మా అంటే కాళ్లు తేలిపోతున్నాయి, పనిచేయాలంటే తోచడం లేదు, శక్తి రావడంలేదు. మాకేమీ అర్థం కావడంలేదని వారు చెబుతున్నారు . ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి మహిళల గర్భసంచులు పెట్టేస్తే, దేనివలన మహిళ అయిందో దానిని కాస్తా తీసివేశారు. శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు ఉన్న కోస్తాతీరంలోని 35 నుండి 50 సంవత్సరాల వరకు ఉన్న మహిళలకు గర్భసంచులు ఎంతమందికి ఉన్నాయంటే, నాకు డౌటే, సగానికి సగం మందికి కూడా ఉండే పరిస్థితి లేదు. నేను ఎందుకు బాధపడుతున్నానంటే, ఆరోగ్యశ్రీలో దీనిని చేర్చితే, పోయినసారన్నా కొంత కాలం వెయిట్ చేశారు. తీసేసుకుంటే ఏమవుతుందో ఏమోలే కొంత వెయిట్ చేద్దామని అనుకున్నారు, ఇపుడు వాళ్లే సర్వే చేసి పిలిచి, రండి మీ గర్భసంచి తీసివేస్తాము, అని చెబుతున్న పరిస్థితి, హిస్టక్టమీలు ఆ విధంగా జరుగుతున్న పరిస్థితి. ఈ విధంగా ఇది జరుగుతుంటే చివరకు చాలా పమాదకరమైన పరిస్థితి వస్తోంది. కాబట్టి ఆరోగ్యానికి సంబంధించినంతవరకు, మంచినీరు, ఆహారం, పరిసరాలు ...........

డా. కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులు బాలసుబ్రహ్మణ్యంగారు చెప్పింది చాలా సీరియస్ విషయం. వారికి తెలియకుండా కడుపునొప్పితో వెళ్లాము జనరల్‌గా చెప్పారని అంటున్నారు . అలాంటి స్పెసిఫిక్ కేసులు ఉంటే కంప్లయింట్ తీసుకోండి . గవర్నమెంట్ సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేస్తుంది . ఏదో మామూలుగా చిన్న ఎయిల్‌మెంట్‌తో హాస్పిటల్‌కు వెళ్లి దానికి కాకుండా

గర్భసంచి తీసివేసే కార్యక్రమం కొనసాగితే అంతకంటే నామోషీ మరొకటి లేదు అసలు వాళ్లంతా ఒకచోట కలిశారు అన్నారు. అది ఎట్లా జరిగిందో నాకు తెలియదు. ఆ క్యాటగిరి క్రింద ఉన్నవారంతా ఒకచోటకు ఎట్లా వచ్చారో నాకు అర్థం కావడంలేదు. ఏమైనా, మీరు దయచేసి వివరాలు తీసుకుని ఇవ్వండి. I will get it investigated as it is a very serious lapse.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఎలా జరిగిందనేది మరొక సందర్భంలో తెలియజేస్తాను. ఎందుకంటే నా టైం పోతుంది. టైం కట్ చేస్తారు కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకున్నపుడు, ఈ మధ్య డా. శ్రీనాథ్ రెడ్డిగారు, కెవి రఘునాథ రెడ్డిగారి అబ్బాయి, ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో వున్నారు. మన ప్రధానమంత్రిగారికి హృద్రోగ చికిత్స చేయాల్సివస్తే చేశారు. ఆయన ఒక ఆర్టికల్ రాశారు. హెల్త్‌కు సంబంధించిన అంశాలు దృష్టిలో పెట్టుకున్నపుడు, హెల్త్ కాకుండా ఏ ఏ మంత్రులు హెల్త్ విషయాలను ఎట్లా పట్టించుకుని తమ బడ్జెటును, కార్యకలాపాలను రూపొందించుకోవాలి, 13 శాఖల మంత్రులు ఆరోగ్యానికి సంబంధించిన దృక్పథం మనసులో పెట్టుకుని బడ్జెటు రూపొందించినపుడే ఆరోగ్యానికి న్యాయం జరుగుతుందనే మాట రాశారు. ఈ మధ్య ఒబామా అధ్యక్షుడయిన తరువాత ఆయన ఎదుర్కొన్న మేజర్ ఇష్యూ ఏమిటంటే, ఈ హెల్త్‌కు సంబంధించిన ఇష్యూనే. కాబట్టి మీరు ప్రైవేటురంగానికి ఇవ్వకుండా, ఎన్ని ఐపిలు ఉన్నాయని కాదు, ఎన్ని ఒపిలు ఉంటే, ఆరోగ్యానికి సంబంధించి అంత మంచిది. దీనిని ప్రభుత్వ ఆరోగ్యవ్యవస్థను బలపరచకుండా ప్రైవేటు ఆరోగ్యవ్యవస్థతోనే ఆరోగ్యం వస్తుంది అనుకుంటే పొరబాటు. పరిశ్రమలకు సంబంధించి కూడా పెద్దఎత్తున ఆంధ్రప్రదేశ్‌లో ప్రైవేటీకరణ జరుగుతోంది. చాలా సంతోషం. ఈ మధ్య మేము నెల్లూరులో ఒక పబ్లిక్ హియరింగ్‌కు వెళ్లాము. 13600 ఎంవి విద్యుత్ అక్కడ థర్మల్ కేంద్రాల ద్వారా ఉత్పత్తి అవుతున్నది. మేము కూడా చూచాము. మా నెల్లూరు జిల్లాకు ఇంత పెద్దఎత్తున రావడం, ఒకప్పుడు 3000 ఎంవికి ఇస్తే చాలని పెద్దఎత్తున పోరాటాలు చేసినవాళ్లం. కాని 13600 ఎంవి ఒక 50 కిలోమీటర్ల దూరంలోనే రావడమనేది పెద్ద కన్సరన్‌గా ఉంది. మేము లెక్కవేస్తే 134 లక్షల చెట్లు నాటితేగానీ అందులోనుండి వచ్చే బొగ్గు పులుసు వాయువును, ఇంకా దుమ్ము ధూళిని అబ్జార్బ్ చేసుకుని ఆరోగ్యంగా వుండాలంటే, ఉన్న స్టేటస్ ఎన్విరాన్‌మెంట్‌కు సంబంధించి చేయాలంటే సాధ్యం కావడంలేదు. దీనిని దృష్టిలో పెట్టుకున్నపుడు మీరు అభివద్ధి చేయండి, మేము బొగ్గు ఆధారిత విద్యుత్‌కు వ్యతిరేకం కాదు. ఈరోజు బొగ్గు తప్ప మరొక పరిష్కారం కూడా మనకు అందుబాటులో ఉన్న పరిస్థితి లేదు సూర్యరశ్మి నుండి చేసేదానికి లేదు. పెద్దఎత్తున ఇటువంటి హబ్స్ ను ఏర్పాటుచేస్తే పర్యావరణానికి పెద్ద సమస్య వస్తుంది లేటెస్ట్‌గా కోపెన్‌హాగన్‌కు మన ఎం. ఎస్ స్వామినాథన్‌గారు వెళ్లినపుడు ఆయన ఒక అద్భుతమైన రిపోర్టును అక్కడ ప్రెజెంట్ చేశారు. అది చాలా అమోఘమైన రిపోర్టు. మిగతా అంశాలు అందులో గమనించితే ఒక డిగ్రీ వేడి భారతదేశంలో పెరిగితే 60 లక్షల ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతుంది. అని చెప్పారు. అట్లాగే గోధుమ పంట భారతదేశంలో విపరీతంగా తగ్గిపోయి, బియ్యమే ఉత్పత్తి చేయాల్సిన పరిస్థితి వస్తుందని కూడా స్వామినాథన్‌గారు చెప్పారు. దీనివలన ఆర్థికంగా 20 బిలియన్ డాలర్లు నష్టం వస్తుందని ఆయన చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా ఎంత అభివృద్ధి చెందాలో పర్యావరణ పరంగా అంతే అభివృద్ధి చెందేట్లుగా , ముఖ్యంగా మీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డును అభివృద్ధి చేయండి, చేయకపోతే ఇది ఒక సమస్యగా వచ్చి పర్యావరణ వేత్తలందరూ మనమీద పడి పెద్ద యుద్ధం చేయాల్సిన పరిస్థితి రావడంతో పాటు , ప్రజలు

కూడా ఇబ్బందులు పడతారు. ఇప్పటికే విశాఖపట్టణం ఆంధ్రప్రదేశ్‌లో కాలుష్యం ఎక్కువగా ఉన్న నగరాలలో దఖలు పడింది. చివరగా పిల్లల గురించి మాట్లాడకుండా ముగించలేము కాబట్టి అది కూడా చెబుతున్నాము. లేటెస్ట్‌గా యునెస్కో ఇ ఎఫ్ ఏ-ఎడ్యుకేషన్ ఫర్ ఆల్, గ్లోబల్ మానెటరింగ్ రిపోర్టు ఇచ్చింది. ఈ రిపోర్టుకు సంబంధించినంతవరకు భారతదేశం 105వ స్థానంలో ఉందని ఇది చెప్పింది. ఆర్థికశక్తిలో నాలుగవ స్థానంలో ఉండే మనం, ఎడ్యుకేషన్‌కు, హ్యూమన్ డెవలప్‌మెంట్‌కు సంబంధించి ఎక్కడ వున్నామంటే 128వ స్థానంలో ఉన్నాము . గత ఐదు సంవత్సరాల నుండి అలాగే వుంది. 94 శాతం ఇండియాలో ఎన్‌రోల్‌మెంట్ ఉందని చెప్పింది . మన రాష్ట్రంలో 97 . 7 శాతం ఉంది. ఇది జాతీయ సగటుకంటే, స్వీడన్ కంటే, స్విట్జర్ల్యాండ్ కంటే ఎక్కువ . ఎన్‌రోల్‌మెంట్ ఆవిధంగా ఉంది కాని, ఎడ్యుకేషన్‌కు సంబంధించి మనం 128వ స్థానంలో వున్నాము, స్వీడన్ మొదటిస్థానంలో ఉంది . ఎందుకు ఈ విధంగా ఉందంటే చాలా స్పష్టమైన కారణాలు చెప్పింది . మన పాఠశాలలు పిల్లలను ఆకర్షించే విధంగా, అబ్జార్బ్ చేసుకునేవిధంగా లేవు . దిగాలుగా ఉన్నాయంటే ఉన్నాయి అనేవిధంగా ఉన్నాయి. రెండవది పేదరికం, పిల్లలను బడికి పంపాలంటే ఇబ్బంది పెడుతున్నది. ఆ పేదరికం పిల్లలు బడికి వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా చేస్తేనే, సాధ్యమవుతుంది, మూడు , సంస్కృతి దురదృష్టవశాత్తు భారతదేశంలో కేరళలో నారాయణ గురువు లాంటివారు చేసిన సామాజిక ఉద్యమాల వలన గానీ, తమిళనాడులో పెరియార్ లాంటివారు చేసిన ఉద్యమాల వలన గాని, ఒకరకమైన ఇన్‌క్లూజివ్ గ్రోత్ వచ్చిన భూమిక అక్కడ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్‌లాంటి రాష్ట్రాలలో అది కనపడలేదు . అటువంటపుడు ప్రభుత్వం ఇందులో ప్రత్యేకమైన జోక్యం చేసుకుంటే కానీ ఇది సాధ్యం కాదని చెప్పారు . హిమాచల్ ప్రదేశ్‌లో ఈ రకమైన ఉద్యమాలు లేకపోయినా కూడా రెండవస్థానంలో రేపు 2011 జనాభా లెక్కలు వచ్చేప్పటికి ఉంటుంది . ఆ రూపంలో చూచినపుడు ఇక్కడ బాధాకరంగా మేము చెప్పేది ఏమిటంటే, అనేక సందర్భాలలో ఎడ్యుకేషన్ మీద చర్చ జరుగుతున్నది . మేము అసెంబ్లీ మిత్రులతో మాట్లాడినపుడు మా దగ్గర ఎప్పుడూ జరగదు, మీ దగ్గర చాలా ఎక్కువ జరుగుతుందని అన్నారు. ఇక్కడ జరిగే చర్చలు కూడా పిల్లల వైపు నుండి చర్చ జరగడంలేదు . ఉదాహరణకు మధ్యాహ్న భోజన పథకం గురించి మేము మాట్లాడామనకోండి . కార్మికులకు జీతం ఇవ్వలేదనో, బిల్లులు పే చేయలేదనో మేము అడుగుతాము . అది న్యాయమైన డిమాండు . కాని పిల్లలకు ఎలాంటి ఆహారం పెడుతున్నాము, వారు ఏమైపోతున్నారు అనేవైపు నుండి ఆలోచన జరగడంలేదు. 2008 డిఎస్‌సి ఉద్యోగాల గురించి మేము అడుగుతున్నాము . ఖచ్చితంగా అడుగుతాము. కానీ 2008 డిఎస్‌సి లేనందువలన, టీచర్లు లేక పిల్లలు బడిలో ఏమైపోతున్నారనే దానికి సంబంధించి పిల్లల గురించి అడగడం లేదు. వారికి ఆహారం ఏ పరిసరాల్లో పెడుతున్నాము, ఎట్లా ఉంది, అనేది చర్చకు రావడం లేదు. చాలా ఆశ్చర్యకరమైనది మాకు బడ్జెటులో చెప్పింది, భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీలలో ప్రీ ప్రైమరీ స్కూల్ కోసం ఒక మోడ్యుల్ తయారుచేసి మేము ఇంప్లిమెంట్ చేస్తున్నామని చెప్పారు .

సా. 4.50

నేను దాదాపు 100, 150 అంగన్‌వాడి కేంద్రాలను ఒకటి, ఒకటిన్నర సంవత్సరాలలో చూసి వుంటాను కాని ఒక్క చోట కూడా అది ఇంప్లిమెంటు అయిన పరిస్థితి లేదు. కేరళ రాష్ట్రం మొత్తం మీద 14,735 స్కూళ్లు వుంటే, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం 79,804 స్కూళ్లు వున్నాయి గవర్నమెంటు సెక్టారులో. 14000 ఎక్కడ, 79000 ఎక్కడ ? ఇన్ని రెట్లు ఎక్కువగా వున్నప్పటికీ, మన పరిస్థితి చాలా దయనీయంగా వుంది. ఈ మధ్య ఒక

మిత్రుడు హిందూ పేపర్లో లెటర్స్ టు ది ఎడిటర్ కు చాలా ఆవేదనతో వ్రాసాడు. మన పెట్రోలు బంకులు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లోకి తెచ్చుకోవాలంటే, 5 ఏళ్ల లోపల చూడముచ్చటగా తయారవుతాయి, కాని మన ప్రైమరీ స్కూళ్లు అట్లా తయారు కావడంలేదే అని వ్రాసారు.

అట్లాగే మన హెయిర్‌కటింగ్ సెలూన్లు 5 సంవత్సరాలలో చాలా అద్భుతంగా తయారవుతూ వుంటే, మన ప్రైమరీ స్కూళ్లు ఇట్లా ఎందుకు వుంటున్నాయని అన్నాడు. మన రామయ్య గారు చైనాకు వెళ్లి వచ్చారు. చైనాలో అన్నిటి కంటె పెద్ద బిల్డింగు, చాలా సౌకర్యాలు వుండే బిల్డింగు ఎక్కడ వుంటుందని అడిగితే ప్రైమరీ స్కూల్సులో వున్నాయని ఆయన స్వయంగా చూసి పత్రికలలో వ్రాసారు కూడా.

మన రాష్ట్రంలో సర్వశిక్షాభియాన్ వచ్చిన తరువాత "తల్లిదండ్రులకు చదువుకునే స్పృహ కలిగించండి. ఆ స్పృహ కలిగిన తరువాత వారి పిల్లలను చచ్చినట్లుగా చదివించుకుంటాడు. కావాలంటే ప్రైవేటు స్కూళ్లలో చదివించుకుంటాడు. మన బాధ్యత తీరిపోతుంది. జనానికి మంచినీరు త్రాగితే ఆరోగ్యం కలుగుతుందనే స్పృహ కల్పిస్తే బాగుంటుంది, వారే బాటిల్ కొనుక్కుని త్రాగుతారు" అనే ధోరణి వచ్చింది.

1996 లోనే వరల్డ్ బ్యాంకు ప్రైమరీ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా అని ఒక డాక్యుమెంటును రిలీజ్ చేసింది. అందులోనే ఈ మాట స్పష్టంగా చెప్పింది. దానిని దృష్టిలో పెట్టుకున్నపుడు అసలు చైనా ఎకానమీలో కాని, కేరళ ఎకానమీలో కాని వున్న రహస్యం ఏమిటనేది చూస్తే, ఒక్క ఢిల్లీలో రెండు లక్షల మంది కేరళ నర్సులు పని చేస్తున్నారు. సింగపూరులో లక్ష మంది కేరళ నర్సులు పనిచేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున సాధారణ మహిళలు ఒక ప్రత్యేకమైన వృత్తిలో ప్రపంచంలో ఎక్కడకైనా వెళ్లగలిగే ఆత్మస్థయిర్యం ఎవరిచ్చారు? టెంత్ క్లాస్ దాకా మంచి ఎడ్యుకేషను వారికి ఇచ్చారు కాబట్టి వారు వెళ్లగలిగారు.

ఆంధ్రప్రదేశ్‌లో 10వ తరగతి, 12వ తరగతి దాకా ఎడ్యుకేషను ఇవ్వగలిగినట్లయితే ఈ పథకాలతో నిమిత్తం లేకుండా వారు పైకి వెళ్లగలుగుతారు, ఈ ఆర్థిక అవకాశాలను అన్నిటినీ దొరకపుచ్చుకునే సామర్థ్యాన్ని వారు సంపాదించుకోగలుగుతారు. హయ్యర్ ఎడ్యుకేషనుకు సంబంధించి కూడా ఒక పేపర్, మొట్టమొదటి బేస్ పేపర్ వచ్చినపుడు రాధాకృష్ణన్ లాంటి వారు చెప్పారు. ఒక ఆర్గానిక్ ఇంటలెక్చువల్‌ను తయారు చేసుకోవడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలకు హయ్యర్ ఎడ్యుకేషన్ అవసరమని. కాని ఆ దేశం దేశంగా నిలదొక్కుకోవాలంటే, ఆ దేశానికి సంబంధించిన యు.ఆర్. రావులు, హోమీ బాబాలు కావాలి. అటువంటి వారి కోసం పెద్దఎత్తున ఐఐటిలను పెట్టుకున్నాము. ఒక రోజున ఉస్మానియా యూనివర్సిటీ భారతదేశంలోని 10 యూనివర్సిటీలలో ఒక పెద్ద యూనివర్సిటీ. ఆంధ్రా యూనివర్సిటీలో తయారైన ఎకానమిస్టులు ప్రపంచంలోనే పెద్ద ఎకానమిస్టులుగా చలామణి అయ్యారు. ఇప్పుడు ఆంధ్ర యూనివర్సిటీ ఏ స్థాయిలో వుందో, ఉస్మానియా యూనివర్సిటీ ఏ స్థాయిలో వుందో చూడండి. మనకు ఇది అవసరం లేదని, ప్రైవేటు వారికి అప్పగిస్తామంటే, నేను ఒక్క యు.ఆర్. రావు ఉదాహరణతో ముగిస్తాను.

యు.ఆర్. రావు అనంతపురం జిల్లాలో ఒక మునిసిపల్ స్కూలులో తిండి లేకుండా ఇబ్బంది పడుతూ చదువుకున్నారు. ఆయన శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ స్టేషన్ (ఇస్రో) చైర్మన్‌గా పని చేసిన స్పేస్ సైంటిస్టు. ఆయన అట్లా చదువుకునే రోజుల్లో ఆయన పూటకు ఒకరి ఇంట్లో అన్నం పెడితేతిని చదువుకున్నారు. ఆయన బాగా చదువుకుని, గవర్నమెంటులో సిస్టమ్‌లో వున్న అవకాశాలను వినియోగించుకుని చదువుకుని, పిహెచ్‌డి

దాకా వెళ్లారు. ఆయనను 'ఇస్రో' చైర్మన్‌గా చేసే ముందు ' నాసా ' వారు మా దగ్గరకు రండని అడిగారు. ఆయనను అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ వారు అడిగితే యు.ఆర్. రావు గారు ఒకటే మాట చెప్పారు. నాకు తిండి లేకుండా అనంతపురం వీధులలో తిరిగి వాళ్ల ఇంట్లోనూ, వీళ్ల ఇంట్లోనూ తిని చదువుకున్న పరిస్థితి వుంది. నేను ఒక ఉపగ్రహం పంపించడం ద్వారా అనంతపురం జిల్లాకు నీళ్లు దొరుకుతాయనుకుంటే, ఆ పని చేయడంలో వున్న ఆనందం, నాకు ' నాసా'కు రావడంలో వుండదని చెప్పారు. నేను గట్టిగా ఒక సవాలు లాంటి మాట అంటున్నాను. ఇప్పుడు వున్న ఏ ప్రైవేటు కాలేజ్ అయినా కాని, యు.ఆర్. రావును తయారు చేసే పరిస్థితి వుందా? వారు తయారు కాకుండా భారత దేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో ఏ విధంగా ముందుకు వెళుతుంది ?

మొన్న చిదంబరంలో భారత సైన్సు కాంగ్రెస్‌ను ప్రారంభిస్తూ, భారత ప్రధానమంత్రి ఇదే మాట అన్నారు. ' నాకు ఆశ్చర్యంగా వుంది, 1960, 65 దాకా చూస్తే భారతదేశంలో ఒక పెద్ద శాస్త్రవేత్త కావాలంటే దొరికారు, ఇప్పుడు సైన్స్ పెరిగింది, సైంటిఫిక్ అసోసియేషన్లు పెరిగాయి కాని, 'ఇస్రో'లో రెండవ దశ చేయాలంటే ఆస్ట్రో ఫిజిక్స్ చదువుకుని నేను ఈ దేశంలో పనిచేస్తాను అని ఒక్కరు కూడా అనే పరిస్థితి లేదు, ఎందుకు ఇట్లా జరుగుతోందని ' ఇండియన్ సైంటిస్టులను ఉద్దేశించి ఆయన ఒక హెచ్చరికలాగ అనడం జరిగింది. దీనిని దృష్టిలో వుంచుకుని తమిళనాడు డిగ్రీ కాలేజీలపై జరిగిన ఒక అధ్యయనాన్ని పరిశీలించినపుడు తెలిసింది ఏమిటంటే, తమిళనాడులో వున్న డిగ్రీ కళాశాలలు చాలా పటిష్టంగా వున్నందువల్ల అక్కడ మధ్య తరగతి పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు అభివృద్ధి చెంది ఎకానమీలో చాలా పెద్ద ఎత్తున డెవలప్‌మెంట్ వచ్చింది.

ఆ రకంగా ఒకే కోర్సులు ఒకే సంస్థలో కేంద్రీకృతంగా వున్నవి చదివారు తప్ప, డైవర్సిఫైడ్‌గా వుండి ఎక్కువ మంది ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్‌లోకి పోయి, రకరకాలైన కోర్సులు వుండే ప్రభుత్వ వ్యవస్థ లేనట్లయితే ఈ ఎడ్యుకేషన్ అనేది ఉపయోగపడే పరిస్థితి లేదు. చిట్టచివరిగా ఒక మాట చెప్పదలచుకున్నాను. ' యునెస్కో ' ఒక మాట చెప్పింది. ఒక సంస్కృతి లేకుండా ఎడ్యుకేషన్ రాదని చెప్పింది. బాధాకరమైన అంశం ఏమిటంటే, మా నెల్లూరు జిల్లాలో జనవరిలో 50 కోట్ల రూపాయల మద్యం త్రాగారు. దీని మీద కూడా పరిశీలన చేసాము. నెల్లూరు జిల్లాలో రోజూ ఇళ్లకు వచ్చి కూరగాయలు అమ్ముకునే ఆడవాళ్ల బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి అనేది పరిశీలించడం జరిగింది.

90 శాతం మంది మహిళల యొక్క భర్తలు త్రాగి తందనాలు ఆడుతూ పిల్లలను పట్టించుకోకుండా వదిలేస్తే, ఆ పిల్లలను పెంచుకుంటూ ఈ పనులు చేసుకుంటూ వున్న వారే ఎక్కువగా వున్నారు. ఎం. వెంకట రంగయ్య ఫౌండేషన్ వారు నడిపే చైల్డ్ లేబర్ స్కూల్స్‌కు వెళ్లండి, విజయవాడలో స్ట్రీట్ చిల్డ్రన్‌కు సంబంధించి ఒక స్కూలును లండన్‌లో స్ట్రీట్ చైల్డ్‌గా వుండి అభివృద్ధిలోకి వచ్చి నడుపుతున్న ఒక ఆంగ్లో ఇండియన్ వున్నారు, అక్కడకు వెళ్లి చూడండి. లేకపోతే రైలులో వుండే పిల్లలకు శరత్ అనే అతను నెల్లూరులో ఒక స్కూలు నడుపుతున్నారు. అక్కడకు వెళ్లి చూడండి. లేదంటే ఎస్‌టి హాస్టల్‌కు వెళ్లి వారి మధ్యన ఒక రోజు పడుకుని వారిని అడగండి. వారందరూ చెప్పేది ఒక్కటే. మా నాయన త్రాగి, మా అమ్మను తన్ని వదిలేస్తే, మా పరిస్థితి ఇట్లా వచ్చిందని చెబుతారు.

గ్రామీణ ప్రాంతాలలో మహిళలు ఒంటరిగా తయారవుతున్న పరిస్థితి వుంది. దీనిని మనం అధిగమించకపోయినట్లయితే 2001 సెన్సస్ ప్రకారం 13.6 లక్షల మంది 18 ఏళ్ల లోపు వయసున్న పిల్లలు

ఆంధ్రప్రదేశ్‌లో చైల్డ్ లేబర్‌గా వున్నారు. 7.7 శాతం మంది చైల్డ్ లేబర్ ఆంధ్రప్రదేశ్‌లోనే వున్నారు. బాలజ్యోతి సంస్థ వారి లెక్కల ప్రకారం 45000 మంది బాల కార్మికులు ఒక్క హైదరాబాదులోనే వున్నారు. దీని కంటే, బాధాకరమైంది, చైల్డ్ ట్రాఫికింగ్ ఫర్ సెక్సువల్ ఎక్స్‌ప్లాయిటేషన్ చూస్తే, భారతదేశంలో వుండే మొత్తం సెక్స్ వర్కర్లలో 40 శాతం మంది ఆంధ్రప్రదేశ్‌లో వున్నారని నేషనల్ కమిషన్ ఫర్ వుమన్ పేర్కొనడం జరిగింది. దీనిని దృష్టిలో వుంచుకుని, ఒక సంస్కృతి, ఒక దీర్ఘకాలికమైన అభివృద్ధి, ఒక అభివృద్ధి వల్ల పలు అభివృద్ధిలకు అవకాశం వచ్చే పంథాలో, సాధారణ సగటు వ్యక్తి ఒక లేయర్ నుంచి ఇంకొక లేయర్‌కు వెళ్లే పరిస్థితులలో మన బడ్జెట్ వున్నపుడు, మన దృక్పథం ఆ విధంగా వున్నపుడు మాత్రమే మనం అభివృద్ధి చెందగలుగుతాము.

మన బడ్జెట్‌ను గవర్నరు నరసింహన్ గారు చెబుతూ ఏమన్నారంటే, ఒక పథకాన్ని తయారు చేసేటపుడు, సమాజంలో అట్టడుగున వున్న వారిని తలచుకుని చేసినట్లయితే మనం చేసేది న్యాయంగా వుంటుందని చెప్పారు. అటువంటి వారు ఎక్కడ వుంటారో తెలియదు కాని, మధ్యాహ్న భోజన పథకం కోసం దళిత వాడలో గిన్నె చేత పట్టుకుని, చంకలో పిల్లను ఎత్తుకుని లేక హాస్టలులో పడుకుని గజ్జితో వుండే పిల్లవాడిని కాని, లేకపోతే మా న్యూ ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో చెత్త ఏరుకునే పిల్ల వాడు తలుపు తట్టి చెత్త సార్ అంటే నేను చెత్త కోసం పిలుస్తున్నాడని అనుకున్నాను. కాని ఆ తరువాత నాకు అనుమానం వచ్చింది, ' చెత్తసార్ ' అంటున్నాడేమోనని. వారిని దృష్టిలో పెట్టుకుని పథకాలు తయారు చేసినపుడు మాత్రమే సమగ్రమైన అభివద్ధి జరుగుతుందని అభిప్రాయపడుతూ ఆంధ్రప్రదేశ్‌కు వున్న ఆర్థిక వనరులను ఏ రూపంలోనైనా ఉపయోగించుకునే పద్ధతిలో బడ్జెట్‌ను రూపొందించేందుకు ప్రయత్నం చేయాలి.

అటువంటి పిల్లలకు ముఖ్యమంత్రి గారు ఈ బడ్జెట్‌లో ఇచ్చింది 17.54 శాతం మాత్రమే. 18 ఏళ్ల లోపు వయసు వారు ఆంధ్రప్రదేశ్‌లో 3.01 లక్షల మంది వున్నారు. అంటే 41 శాతం మంది పిల్లలు వున్నారు. వారికి మీరు ఇ చ్చింది 17.54 శాతం మాత్రమే. ఇందులో ఈ పిల్లలు, మహిళలను పైకి తీసుకువచ్చే విధంగా నిరుపేదలైన పిల్లలు పైకి వచ్చే విధంగా ఒక సమగ్రమైన పద్ధతిలో ఈ బడ్జెట్ వుండాలి కాని ఆ పద్ధతిలో ఈ బడ్జెట్ లేదని మా విమర్శ.

ఈ బడ్జెట్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 5.00

<u>మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఆమోదం</u>

డా. కె. రోశయ్య : అధ్యక్షా, తమ అనుమతితో సభ ఆమోదం కోసం ఒక తీర్మానం ప్రవేశ పెడుతున్నాను. ఏకాభిప్రాయం ఉండేటటువంటి అంశం ఇది. I beg to move:

"That the Andhra Pradesh State Legislative Council places on record its deep appreciation for the clearance of Women's Reservation Bill, by the Union Cabinet on 25th February, 2010 under the leadership of Prime Minister Dr. Manmohan Singh and the U.P.A. Chairperson Smt. Sonia Gandhi and appeal to both the Houses of Parliament for passing the Bill at the earliest."

MR. CHAIRMAN: Resolution moved. The question is:

"That the Andhra Pradesh State Legislative Council places on record its deep appreciation for the clearance of Women's Reservation Bill, by the Union Cabinet on 25th February, 2010 under the leadership of Prime Minister Dr. Manmohan Singh and the U.P.A. Chairperson Smt. Sonia Gandhi and appeal to both the Houses of Parliament for passing the Bill at the earliest."

(PAUSE)

The resolution was adopted unanimously.

డా. కె. రోశయ్య : సార్. యాక్చ్యువల్‌గా మహిళలకు 33 1/3 రిజర్వేషను ఇవ్వవలసిం దిగా చాలా కాలంగా అందరూ కోరుకుంటున్నదే. ఎవరూ కాదనే వాళ్లు కాదు. కాని somehow ఎందుకనో పార్లమెంటు దగ్గరకు ఇది చేరలేదు. ఒక స్టెప్ ఇటీవల కొద్ది రోజుల క్రితం కేంద్ర క్యాబినెట్ క్లియర్ చేసింది. బహుశా మొదటి హర్డిల్‌ని దాటిందనే నేను భావిస్తున్నాను. వెంటనే పార్లమెంటులో పెట్టి దానికి చట్ట స్వరూపం ఇస్తే చిర కాలంగా మనందరం కంటున్న కలలు నిజమయ్యే రోజు వస్తుంది. అందువల్ల మన ఉత్సాహాన్ని, మన అభిప్రా యాన్ని కేంద్రానికి తెలపాలనే ఉద్దేశ్యంతో ఈ సభలో ఈ తీర్మానం ప్రవేశపెట్టాను. అందరూ ఆమోదించా ల్సిందిగా కోరుతున్నాను.

(అభినందనలు తెలుపుతామని, తమకు అవకాశం ఇవ్వాలని కొందరు సభ్యులు అభ్యర్థించారు.)

మిస్టర్ ఛైర్మన్ : సభ తరఫున ముఖ్యమంత్రి గారే అభినందించారు. తీర్మానం ఏకగ్రీవంగా ఆమో దించడం జరిగింది హౌస్ తరఫున. ఇక డిస్కషన్ అవసరం లేదు. Now, General discussion on Budget.

**<u>2010 – 2011 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చ కొనసాగింపు</u>**

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, నాకీ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రోశయ్య గారు చక్కని బడ్జెటును ప్రవేశ పెట్టారు. దీనికి ప్రత్యేకమైన కారణం కూడా వుంది. మన కౌన్సిల్ నుంచి ముఖ్యమంత్రై బడ్జెటును ప్రవేశ పెట్టడం అనేది బహుశా చరిత్రలో రెండోసారో, మూడోసారో కావచ్చు. ఎందుకంటే అంతకు ముందు భవనం వెంకట్రామ్ గారు కూడా ముఖ్యమంత్రిగా పని చేశారు కౌన్సిల్ నుంచి. ఏది ఏమయినా, రోశయ్య గారికి ఈ ఖ్యాతి దక్కింది. 16 వసారి బడ్జెట్ అంటే 16 సార్లు ఆర్థిక మంత్రిగా ఇంత దీర్ఘ కాలం ఉండటం కూడా వారిదే రికార్డు అని చెప్పక తప్పదు. ఏది ఏమయినా చరిత్రలో వారికొక స్థానం దక్కింది. మన కౌన్సిల్ నుంచి ముఖ్యమంత్రిగా వుండటం గర్వకారణంగా భావిస్తున్నాను. యాజిటే షనులో కూడా వారినొక మాట కూడా ఎవరన్నా అంటే నేను అననీయలేదు సార్. పెద్ద మనిషి అక్కడ వుంటే ఆయనని అంటే ఎట్లాగయ్యా – అని నేను అనడం జరిగింది. ఏది ఏమయినా రోశయ్య గారిని చూస్తే ఒక గౌరవ భావం కలుగుతుంది. ఆ ఎత్తు, రూపం చూస్తే, ఎట్లాగంటే, సినిమాలలో ఉత్తమ క్యారెక్టరు ఉంటుంది కదా సార్, అట్లా నెంబర్ ఏక్ గా చాలా సార్లు ఎన్నిక అయ్యాడు. ఇప్పుడు డైరెక్టుగా హీరో క్యారెక్టరు వచ్చింది కాబట్టి, దానిలో సక్సెస్ కావాలని మనసారా కోరుకుంటున్నాను సార్.

మిస్టర్ ఛైర్మన్ : వారు బెస్ట్ పార్లమెంటేరియన్‌గా ఎన్నికయ్యారు.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అది ఉండనీయండి సార్. ఒక ఉదాహరణ చెబుతున్నాను. సినిమాలల్లో ఉత్తమ క్యారెక్టర్ అయిత్ నెంబరాఫ్ టైమ్స్ ప్రైజెస్ వస్తుంది. ఇప్పుడు ఏక్‌దం హీరో అయిపోయారు కాబట్టి దీనిలో కూడా వారు సక్సెస్ కావాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే ఈయన కన్నా ఏజ్‌డ్ కరుణానిధి గారు వీల్ ఛైర్‌లో తిరిగి నడిపిస్తున్నారు. అంతకన్నా అన్యాయమైతే కాదిక్కడ. కాబట్టి బ్రహ్మాండంగా సక్సెస్ కావాలని, మళ్లీ కాంగ్రెసు గవర్నమెంటు సార్ చేతుల మీద రావాలని కోరుకుంటున్నాను.

ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం, సామాజిక పింఛన్లు, ఆరోగ్యశ్రీ, స్కాలర్‌షిప్పు, పిల్లలకు ఫీజు రీయింబర్సుమెంటు, సబ్సిడీ బియ్యం, నూనె, పప్పుల సరఫరా ఇవన్నీ కూడా బీద ప్రజల కొరకు మన ముఖ్య మంత్రి గారు బడ్జెట్‌లో పెట్టి, సరఫరా చేయడం అన్నది చాలా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. అదే విధంగా శాసన మండలి సభ్యులకు ఒక కోటి రూపాయలు ఇవ్వడం అనేది, నిజానికి రాజశేఖర రెడ్డి గారు ధైర్యం చేయడంలో నెంబర్ వన్, ఆయన చేయలేని పనిని రోశయ్య గారు చేయడం అనేది, నిజంగా అభినందించ దగ్గది. నేను పొగడటం లేదు. వాస్తవంగా కూడా ధైర్యంగా చేశారు. ఎందుకు చెబుతున్నానంటే, గతంలో నేను అడిగితే, ఎమ్మెల్యేలు ఇబ్బంది పెడుతున్నారయ్యా అని ముఖ్యమంత్రి నాకు చెప్పారు.

అంతేకాకుండా ముఖ్యంగా వ్యవసాయంలో ఆహారధాన్యాలు ఉత్పత్తి చేయడంలో రాష్ట్రం మూడవ స్థానం సంపాదించింది. జలయజ్ఞం డబ్బు వేస్టు కాకుండా వంతుల వారీగా దేనికి ప్రాముఖ్యత ఇవ్వాలో, ఏది ముందు చేస్తే బాగుంటుంది అనేటటువంటిది నిపుణులను కూర్చోబెట్టి డిసైడ్ చేసి ఆ ఇంపార్టెన్స్ ఇచ్చి చేస్తే బాగుంటుంది తప్ప, ఒక్కసారి 50, 60 ప్రారంభిస్తే ఏదీ స్టార్టు కాదు. ఇబ్బంది అవుతుందనే విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. అంతే కాకుండా, సాంఘిక భద్రత కోసం పింఛన్లు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగు లకు 71.52 లక్షల మందికి ఇస్తూ వుంటే, ఎంత ఆదాయం రావాలి? మరి అవన్నీ కూడా చూడాలి. మరి ఆదాయం వస్తేనే వీళ్లందరికీ మనం పింఛన్లు ఇవ్వగలుగుతాము. ముందే రాష్ట్రంలో ఇంతమటుకు పన్నులు వేయలేదు. పెద్ద బడ్జెట్ అయినప్పటికీ ఇప్పుడు పన్నులు వేయవలసిన అవసరం వస్తుందేమోనని భయపడవ లసి వస్తుంది. కాబట్టి 71.52 లక్షల మంది వాస్తవంగా లబ్ధి పొందుతున్నారంటే చాలా గొప్ప విషయం అని చెప్పక తప్పదు. ముఖ్యంగా వెనకబడిన తరగతులకు గ్రూప్ 1, 2 సివిల్ జడ్జెస్, డిఎస్‌సి మొదలైన వాటికి ట్రైనింగ్ ఇవ్వడానికి – ముందు 8 జిల్లాలు వుండేవి, తర్వాత 7 జిల్లాలు ఇచ్చారు. మొత్తం 15 జిల్లాలలో స్టడీ సర్కిల్స్ అయినాయి. మిగతా 8 జిల్లాలలో కూడా పెడితే మరి జీవితాంతం కూడా మిమ్మల్ని జ్ఞాపకం చేసు కుంటారు. పిల్లలకు ట్రైనింగ్ చాలా అవసరం ఉద్యోగం రావాలంటే. ఏ విధంగా ఇంటర్వ్యూ అటెండ్ కావాలి, ఏ విధంగా క్వశ్చన్ పేపర్లు ఆన్సర్ చేయాలి అనేదానికి ప్రిపరేషన్ చేయడానికి స్టడీ సర్కిల్సు చాలా అవసరం సార్. కాబట్టి మిగతా 8 జిల్లాలలో పెట్టిస్తే, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాలలో ఉన్నట్లు అవుతుందన్న విషయాన్ని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

సా.5.10

సెకండరి ఎడ్యుకేషన్ కోసం రూ.9,824 కోట్లు కేటాయించారు. ఇది చాలా తక్కువ. రూ.19,000 కోట్లు ఇచ్చినా సరిపోని దీనికి రూ.9,824 మాత్రమే ఇచ్చారు. గత సంవత్సరంకంటే కొద్దిగా ఎక్కువ చేశారు. ప్లాన్డ్ బడ్జెట్ చేసుకోవటానికి అవకాశం ఉండటంలేదు. విద్యాశాఖలో ప్లాన్డ్ బడ్జెట్ 1983తోనే అయిపోయింది. 1983నుండి ప్లాన్డ్ బడ్జెట్‌లో పెట్టుకుందామంటే కుదరటంలేదు. మొత్తం నాన్‌ప్లాన్‌లోనే పెట్టుకుంటున్నాము.

ఇది జీతాలకే సరిపోతోంది. విద్యాశాఖలో క్రొత్త స్కీమ్స్ పెట్టటానికి ఏమాత్రం అవకాశం లేకుండాపోయింది. ఈ రూ.9,824 కోట్ల బడ్జెతో స్కూల్ బిల్డింగ్స్, ఫర్నీచర్ మొదలైన మౌలిక సదుపాయాలు కలిగించాలంటే చాలా కష్టతరమైన పని. కాబట్టి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు నిధులు పెంచవలసిన అవసరం ఉన్నది.

సక్సెస్ స్కూల్స్, నాన్‌సక్సెస్ స్కూల్స్ అని పెట్టారు. దీనివలన తారతమ్యాలు వస్తున్నాయి. ఒకే స్కూల్‌లో ఇంగ్లీష్ చదివే పిల్లవాడు, తెలుగు చదివే పిల్లవాడు చదువుతున్నాడు. ఇంగ్లీష్ మీడియం చదివే పిల్లవాడు టై కట్టుకుని వస్తే తెలుగు చదివే పిల్లవాడు టై లేకుండా వస్తున్నాడు. దీనివలన చాలా తేడాలు వస్తున్నాయి. ఇది చాలా ప్రమాదకరమైన సంకేతం. తెలుగు మీడియం చదివే పిల్లవాడిని చెట్లక్రింద కూర్చోపెడుతున్నారు. ఇంగ్లీష్ మీడియం చదివే పిల్లవారిని గదిలో బెంచ్‌లమీద కూర్చోపెడుతున్నారు. సక్సెస్, నాన్‌సక్సెస్ స్కూల్స్ అనే విధానమే రాంగ్. అన్నీ సక్సెస్ స్కూల్స్‌గా ఉంటేనే బాగుంటుంది. కొన్ని సక్సెస్ స్కూల్స్, కొన్ని నాన్‌సక్సెస్ స్కూల్స్ అంటే నాన్‌సక్సెస్ స్కూల్స్‌కు కంప్యూటర్స్, విద్య అవసరం లేదా? ఇవన్నీ చర్చిస్తే ఆ చర్చ కొద్దిగా దూరం పోతుంది. అన్ని స్కూల్స్ సక్సెస్ స్కూల్స్‌గా ఉండాలనేదే నా భావన.

రాజీవ్ విద్యా మిషన్ ఉన్నది, స్కూల్ ఎడ్యుకేషన్ ఉన్నాయి. వీటికి మంత్రులు, సెక్రటరీలు వేరుగా ఉన్నారు. వీరొక డెసిషన్, వారొక డెసిషన్ తీసుకుంటున్నారు. ఎన్ని శాఖలు ఉన్నప్పటికీ, ఎంతమంది మంత్రులు ఉన్నప్పటికీ వారందరూ ఫైనల్‌గా ఒక సెక్రటరీక్రింద, ఒక మంత్రిక్రింద పనిచేసే విధానం ఉండాలి. ఆ పద్ధతి లేకపోవటంవలన డిపార్ట్‌మెంట్‌లో చాలా కన్ఫ్యూజన్ వస్తోంది. మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో ఫైనల్ కంట్రోల్ ఒకే మంత్రి చేతిలో ఉండాలి. ముగ్గురు లేక నలుగురు మంత్రులను అయినా పెట్టండి, ఆ అధికారం, హక్కు మీకు ఉన్నాయి. కాని ఆ ముగ్గురు లేక నలుగురు ఒకే మంత్రి కింద పనిచేసే అవకాశం, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఒకే సెక్రటరీక్రింద పనిచేసే విధానం ఉండాలి. ఆవిధంగా ఉన్నప్పుడు డిపార్ట్‌మెంట్‌లో డ్యూయల్ రోల్ ఉండకుండా ఒక పద్ధతి ఉంటుంది, మంచిగా నడవటానికి అవకాశం ఉంటుంది.

అదేవిధంగా 18 యూనివర్సిటీలు స్థాపించారు. ఇది చాలా గొప్ప విషయం. అదేవిధంగా 65 డిగ్రీ కళాశాలలు, 104 జూనియర్ కళాశాలలు స్థాపించారు. అయితే వాటిలో మౌలిక సదుపాయాలు లేవు. వైస్ ఛాన్సలర్స్ అభిప్రాయాన్ని ఈరోజు ఏదో పేపర్‌లో చూశాను. మాకు రూ.60 కోట్లు కావలసి ఉంటే రూ.2 కోట్లు మాత్రమే ఇచ్చారు, మాకు రూ.58 కోట్లు కావలసి ఉంటే రూ.1.02 కోట్లు మాత్రమే ఇచ్చారు, ల్యాబరేటరీలు, రూమ్స్, బిల్డింగ్స్ లేవని వారంటున్నారు. పాత పి.జి. సెంటర్లనే యూనివర్సిటీలుగా మార్చి వాటిని అదే పద్ధతిలో నడుపుకుంటున్నామని, క్రొత్తగా ఏమీ రాలేదని చెబుతున్నారు. ఈ విధమైన యూనివర్సిటి వైస్ ఛాన్సలర్స్ భావనను వివిధ పేపర్స్‌లో చూడటం జరిగింది. చదువులలో ఇది ఆరోగ్యకరమైన పరిణామం కాదు. ఒక ప్రాజెక్ట్ ఇప్పుడు కట్టకపోతే తరువాత కట్టుకోవచ్చు. విద్యా విషయానికి వచ్చేప్పటికి ఒక తరంపోతే మరల దానిని సమకూర్చుకోవటం సాధ్యమయ్యే విషయం కాదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. యూనివర్సిటీస్, కాలేజెస్ ఎట్లాగూ పెట్టాము. వీటికి నిధులిచ్చి డెవలప్ చేయవలసిన అవసరం ఉన్నది. ఉన్నత విద్యకు రూ.2,830 కోట్లు కేటాయించారు. అది సరిపోవనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

108, 104 సర్వీస్‌లు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయి. ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావటానికి ఇవి బాగా దోహదపడ్డాయి. నిమ్స్‌లో వైట్ కార్డ్ హోల్డర్స్, మిగిలినవారు రావటంవలన రద్దీ

బాగా పెరిగిపోయింది. గతంలో నిమ్స్ ఎంతో ప్రశాంతంగా ఉండేది. ఇప్పుడు నిమ్స్ బాగా రష్ అయిపోయినది. వాస్తవానికి నిమ్స్‌లో ఉన్న పరికరాలు ఏ ఆసుపత్రిలో లేవు. కార్డ్‌లు, సిస్టమ్‌లు పెట్టటంవలన నిమ్స్ ఎంత రష్ అయిపోయిందంటే అంత రష్ అయిపోయింది. నిమ్స్‌ను విభాగాల వారీగా డివైడ్‌చేసి నిమ్స్‌లో ఒక ప్రశాంత వాతావరణం నెలకొల్పేట్లు ఒక ప్రణాళిక తయారుచేయాలని కోరుతున్నాను.

7 గంటల కరెంట్ ఉచితంగా ఇస్తామని చెప్పారు. పట్టణాలలో గంట, రెండు గంటలపాటు కరెంట్‌పోతోంది. కొనుగోలు చేసైనాసరే, ఛాలెంజ్‌గా తీసుకుని పల్లెల్లో 7 గంటలు, పట్టణాల్లో కోతల్లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని కోరుతున్నాను.

ఏకీకృత సర్వీస్ రూల్స్ లేకపోవటంవలన మూడున్నర లక్షలమంది టీచర్స్ ఇబ్బందులుపడుతున్నారు. వీరికి సర్వీస్ రూల్స్ లేవు. అపాయింట్ చేయాలన్నా అనేక రకాలుగా కోర్టులకు పోతున్నారు. మీ హయాంలో ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి పెట్టాలని కోరుతున్నాను.

ఉదయం రామనారాయణరెడ్డిగారు మాట్లాడుతూ విజయవాడ, విశాఖపట్టణాలలో పనిచేసే టీచర్స్‌కు కూడా 010-ఖాతా పద్దుక్రింద శాలరీస్ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రయత్నం చేయటం కాదు, అందరికీ ట్రెజరీస్‌నుండే జీతాలు చెల్లిస్తున్నారు కాబట్టి వీరికి కూడా 010-ఖాతా పద్దుక్రిందే జీతాలు ఇవ్వాలని కోరుతున్నాను. వారు కూడా మన రాష్ట్రంలోనే పనిచేస్తున్నారు. ఎయిడెడ్ టీచర్స్ విషయానికి వస్తే, టీచర్స్‌కు పది పైసలు జీతం కూడా మిగలదు. రెండు నెలలో, మూడు నెలకో వారి డబ్బు వారికి ఇవ్వవలసినదే. ఆ ఇచ్చేదేదో 010-ఖాతా పద్దుక్రింద నెలనెలా ఇస్తే ప్రభుత్వానికి బ్రహ్మాండమైన పేరు వస్తుంది.

ఒకేషనల్ టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేసిన ఘనత ఈ రాష్ట్రప్రభుత్వానికి దక్కుతుంది. ఈ విషయమై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. అది సామాన్యమైన విషయం కాదు. సుమారు 1030 మంది ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేయటం అనేది చాలా గొప్ప విషయమని తెలియచేస్తున్నాను.

రాజశేఖరరెడిగారు, రోశయ్యగారు మా పి.ఆర్.పి.యు సమావేశానికి వచ్చి చిరకాల వాంఛగా ఉన్నటువంటి 2 నోషనల్ ఇంక్రిమెంట్స్ జి.ఓ.ను ఇచ్చారు. లక్షలాదిమంది ఉపాధ్యాయులకు లబ్దిచేకూరే ఈ చర్య ఉపాధ్యాయులకు చరిత్రలో మరచిపోలేనిదిగా మిగిలిపోతుంది. ఈ విషయంలో మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఎయిడెడ్ టీచర్స్, స్పెషల్ టీచర్స్ దీంట్లో మిస్ అయ్యారు. మాకెందుకు అది వర్తించదని వారు అంటున్నారు. ఎయిడెడ్ టీచర్స్, స్పెషల్ టీచర్స్‌కు 2 నోషనల్ ఇంక్రిమెంట్ ఇచ్చినట్లయితే ఆ సబ్జెక్ట్ పరిపూర్ణం అవుతుందని తెలియచేస్తున్నాను.

03, నవం బర్, 2008 నాడు దివంగత రాజశేఖరరెడ్డిగారు సమ్మె జరిగిన తరువాత జాక్టోతో ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. ఆ అగ్రిమెంట్ ఇంతవరకు అమలుకాలేదు. ముఖ్యమంత్రిగారు మొన్న మీటింగ్ పెట్టారు. శాసనసభ అయిన తరువాత ఆ ఎక్సర్‌సైజ్ చేద్దామని అన్నారు. ముఖ్యమంత్రిగారు చాలా బిజీగా ఉన్నారు. ఈ సమావేశాలు అయిపోయిన తరువాత దీనికి సంబధించిన వారిని కూర్చుండబెట్టి జాక్టోతో చేసుకున్న అగ్రిమెంట్ అమలుచేయాలి. అన్నీ రెడీగా ఉన్నాయి. జి.ఓ.లు ఇచ్చినట్లయితే సరిపోతుంది. ముఖ్యమంత్రిగారు ధైర్యంచేసి జి.ఓ.లు ఇవ్వాలని కోరుతున్నాను. పైసల ఖర్చు లేదు. ఆల్‌రెడి తిన్నారు.

ఆల్‌రెడి భోజనం చేసేశారు. మరల మీరు ఇప్పుడు రికవరి చేయడం కాదది. అదేవిధంగా జూనియర్ కాలేజెస్‌లో లెక్చరర్స్ మినిమమ్ టైమ్ స్కేల్‌లో ఉన్నారు. పార్ట్ టైమ్ లెక్చరర్స్ ఉన్నారు. కొద్దిమంది మాత్రమే ఉన్నారు కాబట్టి వారిని కూడా రెగ్యులరైజ్ చేయవలసిన అవసరాన్ని మీదృష్టికి తీసుకువస్తున్నాను. డాక్టర్ వైఎస్సార్ చనిపోయారని అనుకుంటున్నాము. కాని పథకాలద్వారా వారు జీవించే ఉన్నారు. డాక్టర్ వైఎస్సార్‌వంటి గొప్ప నాయకుని మనం కోల్పోయిన మాట వాస్తవమైనప్పటికీ, సూర్యచంద్రులు ఎంత కాలం ఉంటారో అంతకాలం ఈ పథకాలద్వారా వారు జీవించి ఉంటారని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

డి.ఎస్.సి.లో మనం చాలా పోస్ట్‌లు చూపించాము. ఆ రోజు ఉన్న డైరెక్టర్‌గారికి నేను చెప్పాను. ఈ గవర్నమెంట్‌ను దెబ్బతీయటానికి ప్లాన్ జరుగుతోందంటూ నేను ఆరోజు చాలా గొడవ చేశాను. మన గవర్నమెంట్‌కు చెడ్డపేరు వస్తుందని చెప్పాను. అయినా ఎవరూ వినలేదు. ఫలితం ఇప్పుడు అనుభవిస్తున్నాము. లేని పోస్ట్‌లు చూపించటంవలన డి.ఎస్.సి.లో ఉపాధ్యాయుల పోస్ట్‌లు ఈరోజు భర్తీచేయలేని పరిస్థితిలో ఉన్నాము. దయార్ద్ర హృదయంతో ముఖ్యమంత్రిగారు ఆ ఎస్.జి.టి. పోస్ట్‌లను భర్తీచేయవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

సా. 5.20

రోశయ్యగారి వద్దకు మేము మా యూనియన్ నాయకులుగా వారి వద్దకు సమస్యలను తీసుకువెళ్లినప్పుడు సదరు సమావేశంలో పాల్గొని వారితో దెబ్బలాడి చివరకు నవ్వుతూ బయటకు వస్తూ, చేతులలో చూస్తే ఒక్క పైసా కూడా ఉండేది కాదు. మమ్ములను సంతోషంగా పంపించేవారు. ఆ టెక్నిక్ ఆయన వద్దే ఉంది. ఎందుకు చెబుతున్నానంటే, అన్నీ అర్థమయ్యేటట్లుగా వివరించి ఈ విధంగా పరిస్థితి ఉంది, మీరు సహకరించాలని, ఇది మీ ప్రభుత్వమని ఉత్తర్వులు ఎక్కడకు పోతాయని చెప్పారు. ఆ విధంగా మమ్ములను జెఎసి నాయకులను ఒప్పించేవారు. ఉత్తర్వులు అమలు జరగడానికి కొద్దిగా ఆలస్యం అయింది. తమ ద్వారా వారికి తెలియచేసేదేమంటే, వారిని ఎవరూ ప్రశ్నించే నాయకుడు లేరు. వారిని డాషింగ్‌గా వెళ్లమనండి. వారి వెనక మేము ఉన్నాము. వారికి అన్ని రకాల మద్ధతు తెలుపుతాము. గ్యారెంటీగా జయం వారి వెంటనే ఉంటుందని తెలియచేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకుగాను ధన్యవాదాలు తెలుపుతున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI (ASSEMBLY) :

جناب الطاف حیدر رضوی: شکریہ چیرمین صاحب! سب سے پہلے تو میں Honourable Chief Minister صاحب کو مبارکباد پیش کرتا ہوں کہ اتنے مشکل حالات میں جبکہ economic melt down جاری ہے، تمام دنیا global economic crisis میں ہے، ایسے وقت میں ایک لاکھ کروڑ سے زیادہ کا بجٹ آندھرا پردیش اسٹیٹ کے لئے لے آنا، یہ اپنے آپ میں بہت بڑی بات ہے۔ میں سمجھتا ہوں کہ یہ آپ جیسا قابل چیف منسٹر ہی کر سکتا تھا۔ اس کے ساتھ میں بعض چیزیں جو minority related ہیں، ضروری سمجھتا ہوں کہ آپ کے علم میں لاؤں۔ چیرمین صاحب! جب ۲۰۰۴ میں election ہوا تھا، تو کانگرس کے election manifesto میں اس بات کا تیقن دیا گیا تھا کہ مسلمانوں کو 5% reservations دئے جائیں گے۔ کانگرس نے اپنی پوری sincerity کے ساتھ legislation لایا تھا، لیکن unfortunately, legislation میں کچھ خامیاں تھیں جس کی وجہ سے وہ کورٹ میں stand نہ ہوسکا، تو کم سے کم دوسری بار جب legislation آیا، تو ان problems کو، ان چیزوں کو point-out کرکے ان کو eradicate کرنا چاہئے تھا اور ایک strong legislation لانا چاہئے تھا جو کورٹ میں بھی stand کرتا۔

Chairman Sir, it is very unfortunate that five per cent reservations that have been contemplated by the Government has been reduced to 4 per cent. Even on the top of that, the Legislation could not stand up in the Court of Law.

جناب الطاف حیدر رضوی: تو میں آپ کے ذریعہ چیف منسٹر صاحب سے گزارش کرتا ہوں کہ اس سال بھی کیونکہ کافی minority students جو reservations کے تحت professional colleges میں جانے والے تھے، ان کو اب اس سال یہ پریشانی ہوگی کہ 4% reservations نہ ملنے کی وجہ سے ان کے career کو problem ہوگا۔ تو میری request یہ ہے اس سال بھی reservations کو continue کیا جائے۔ میں چیف منسٹر صاحب سے یہ کہنا چاہتا ہوں کہ Supreme Court میں آپ کا ایک representation strong ہو اور اس legislation کو جو کورٹ سے struck down ہوا ہے، کورٹ سے ہم کو ایک favourable order ملے، اس کے لئے حکومت پوری کوشش کرے، میں حکومت سے اس کا تیقن چاہتا ہوں۔ دوسری بات یہ کہ یہاں پر reservations کافی communities کو دئے گئے ہیں under BC, ST, SC اور ان تمام لوگوں کو reservations ہیں ۔آج سچر کمیٹی کے recommendations ہیں کہ مسلمانوں کو reservations دئے جانے چاہئیں ۔

آج اگر ہم بات کرتے ہیں تو I think that it is the need of the hour because minorities کو بھی mainstream میں لیا جائے، آج ہمارا country اتنا grow ہو رہا ہے۔ It is among the top growing nations in the world تو اس میں اگر کوئی community left-out ہوتی ہے۔۔۔

It is not good for the democracy to leave some community to its fate and to plan for the overall growth of the nation. I want to bring it to the notice of this august House that the Muslim Community also wants to join the main stream. So it is very necessary that the reservations must be provided to the Muslim Community. I think that this is the only way in which the Muslims in this country can grow economically and educationally. This fact has been mentioned by various Commissions and it is also mentioned in the report which is submitted by the Sachar Committee. I sincerely and honestly believe that the Government can do its best to get the reservations to the Muslim Community.

اور دوسری چیز صاحب وقف بورڈ کے تعلق سے

The Wakf Board in Andhra Pradesh is supposed to be the richest Wakf Board in the entire country but practically, there are so many issues that need to be addressed in the Wakf Board for its smooth and effective functioning. For instance, there are more than one hundred vacancies lying vacant in the Wakf Board for the past two and half decades and the Government is yet to fill up the same. Similarly, the promotions were not effected for the past twenty five years. Really, it is very shocking to every body. I also want to bring it to the notice of the Government that there is only Surveyor working in the

Wakf Board for the whole State even though the Wakf Board has thousands and thousands of acres of land in the State. The posts have to be filled up expeditiously to safeguard the precious properties of the Wakf Board. This will also facilitate for executing the works without any delay. I am mentioning all these things because we are encountering all these problems practically when we go to the Office of the Wakf Board. Further, I want to bring it to the notice of the Hon'ble Chief Minister that there is a lot of interference from the Minorities Welfare Department especially in the day to-day affairs of the Wakf Board. The Chairman is not there and the election for the Chairman post has to be conducted immediately. Once the Chairman is appointed, then the day to-day affairs of the Wakf Board can be taken up without any difficulty. Mr.Illyas, who had resigned few months ago, is not coming to the Wakf Board. The files have to be sent either to Bangalore, Ananthapur or Hindupur for getting the signatures and to carry out the day today affairs of the Wakf Board.

Under these circumstances, it is very difficult for the Wakf Baord to continue its operations effectively without having a Head. It is very necessary that the election to the post of Wakf Board Chairman should be conducted forthwith. In the absence of regular Chairman, the Government should at least appoint a full time Chief Executive Officer to carry out the operations of the Board. Since, the Government did not constitute the Board and nominate the Chairman to the Wakf Board, the Wakf Board is unable to elicit the opinion of its Members on various important subjects. The previous C.E.O. was dismissed on some grave and serious allegations. After sacking the previous Chief Executive Officer, the Government has simply given additional charge to one Deputy Secretary working in Minorities Welfare Department in A.P. Secretariat. Further, the same official is also acting as Survey Commissioner for the Wakf Lands.

MR.CHAIRMAN: I think that you are also the Member of the Wakf Board.

SRI SYED ALTAF HYDER RAZVI: Yes Sir. That is the reason why I am bringing all these problems encountered by the common man to the notice of this august House. The works cannot be executed in the right form. However, we are talking of the protection to the wakf properties and development of Wakf Lands by simply not addressing the problems of the Wakf Board. The Government miserably failed in constituting the Managing Committees for the various Wakf institutions resulting in loss of revenue to the Wakf Board. It is a very pathetic situation in the Wakf Board, sir. I honestly expect that the Government should do something immediately to improve the functioning of the Wakf Board. In order to set right the things in the Wakf Board, the Chairman to the Wakf Board should be elected immediately and at the same time, the

appointments should be carried out in the Wakf Board forthwith because there are more than 100 vacancies lying vacant for the past 25 years.

Before winding up my budget speech, I would like to appreciate the Government for increasing the budget allocations for the Minorities and on behalf of our Legislature Party I really thank the Government for doing the same.

సా. 5.30

Chairman Sir, the Minority Finance Corporation was started for the welfare of Muslim Minorities and other Minority communities, in order to benefit those people with various schemes. But, now, the Minority Finance Corporation has been reduced for disbursing the Scholarships and the fee-reimbursements and nothing else. I am saying this because, last year how many loans were provided, how much loan assistance was given through the Minority Finance Corporation has to be reviewed. There are self-help groups which are supposed to be taken through the Minority Finance Corporation, but that is not being done. Even some of the subsidies which are allotted for the loans under the Minority Finance Corporation to various individual minorities, the Banks have to be given proper orders from the Government, so that, they do not stop the disbursement of these loans. Even the Minority Finance Corporation, approve certain loans, they approve subsidy, but the Banks take time to disburse the loan and the Applicant would be wondering as to when it will come. These things need to be addressed.

For the Urdu being the Second Official Language, we have been saying that Urdu Language Commission should be formed for implementation of the Urdu as second language. 16 Districts have been identified, but nothing much has been done on this side. I want to bring to the notice of the Government through you Sir that Urdu Language Commission should be constituted.

Lastly, one important thing is, if the Wakf Board has to work properly in the interest of Minorities, then the Wakf Commissionerate has to be formed. The executive powers need to be given. Unless and until it is done, the Wakf Board cannot become self-sufficient. Wakf Board has so much of land throughout the State and yet, it is dependent on the Government grants to run its daily affairs. I hope honestly and sincerely Sir, that the Hon'ble Chief Minister would reply on these things. With these words Sir, I thank you once again for giving me this opportunity.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, బడ్జెట్ ప్రసంగంపై మాట్లాడేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఉదయం బడ్జెట్‌పై సభ్యులు మాట్లాడేటప్పుడు చాలామంది మంత్రులు సభలో లేరనే విషయాన్ని గమనించాం. ఇప్పుడు ముఖ్యమంత్రి గారితో సహా మంత్రులు చాలా మంది సభలో ఉన్నందున ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, అదృష్టంగా భావిస్తున్నాను. ఆర్థిక శాఖా మంత్రి హోదాలో రోశయ్య గారు అనేకసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినా, ముఖ్యమంత్రి హోదాలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడాన్ని నేను ప్రత్యేకంగా భావిస్తున్నాను. బడ్జెట్ ప్రవేశపెట్టడమనేది ప్రతి సంవత్సరం ఆనవాయితీగా, పరిపాటిగా వస్తున్న విషయమని అందరికి తెలిసిందే. మొత్తం మీద ఎస్టిమేట్ వేసుకోవడం, దానిని ఖర్చు పెట్టుకోవడమనేది ఆనవాయితీగా వస్తోంది. బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను బీ.ఇ. అంటారు. ఆర్.ఈ అంటే రివైజ్డ్ ఎస్టిమేట్స్ అని తెలుసుకున్నాను. గత సంవత్సరం బడ్జెట్‌లోని కేటాయింపులను ఒకసారి మననం చేసుకుంటే దానిని ఏ విధంగా ఖర్చు పెట్టాం, వాస్తవంగా ఖర్చు పెట్టామా లేక వేరే పద్దులకు ఆ నిధులను మళ్లించామా అనే విషయం తెలుస్తోంది. 2003-2008 సంవత్సరానికి సంబంధించి కాగ్ రిపోర్టును పరిశీలించినట్లయితే, బడి పిల్లల మధ్యాహ్న భోజన పథకానికి కేంద్రం నిధులతో సహా రూ.1702 కోట్లుగా కేటాయించుకుంటే రూ.1003కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగిందని ఆ రిపోర్టు ద్వారా తెలుస్తోంది. ఈ విధంగా బడ్జెట్‌లో ఆమోదించినంత మేరకు ఖర్చు పెట్టలేకపోవడమనేది జరుగుతోంది. సబ్‌స్క్వెంట్‌గా, ఆయా పథకాల అమలుకు అలాట్ చేసుకున్న మొత్తాలను ఖర్చుపెట్టలేకపోవడం వల్ల కొంత ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది. ఈ సంవత్సరమైతే యాక్చ్యువల్‌గా రూ.113675కోట్లతో బడ్జెట్ ఎస్టిమేట్స్ పెట్టుకోవడం జరిగింది. రూ.113660కోట్లు ఖర్చుపెడతామని వ్యయాన్ని ప్రతిపాదించడం జరిగిందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. దీనిలో ప్రణాళికేతర వ్యయం క్రింద రూ.73347కోట్లు, ప్రణాళిక వ్యయం క్రింద రూ.40313కోట్లుగా చూపించడం జరిగింది. రెవెన్యూ మిగులు రూ.3548కోట్లుగా చూపించారు. ద్రవ్య లోటు రూ.12983కోట్లుగా చెప్పడం జరిగింది. ఇది జీఎస్‌డిపిలో 2.97 శాతంగా ఉంది. ఈ లెక్కలు ఎక్కువ చెప్పారా, తక్కువ చెప్పారా అని అనడం లేదు కాని, అనుకున్న పథకాలకు అలాట్ చేసిన దాని ప్రకారం ఖర్చు పెట్టే ఆలోచన చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆ విధంగా ఖర్చు పెట్టకపోతే, పథకాలు సఫలీకృతం కావనే విషయాన్ని ఇక్కడ ప్రస్ఫుటం చేయదలచుకున్నాను. ప్రణాళికా వ్యయం 38.86 శాతంగా ఉందని ఎకనామిక్ సర్వే బుక్‌లో కూడా చెప్పడం జరిగింది. లెక్కిస్తే నాకు 46.62 శాతం టోటల్ వచ్చింది. దీనిలో కొంచెం తేడా ఉంది కాబట్టి సరిచూచుకోవలసిందిగా కోరుతున్నాను. సోషల్ సర్వీసుకు సంబంధించి 27.26 ఎకనామిక్ సర్వే బుక్‌లో ఉంటే, నేను లెక్కించిన ప్రకారం టోటల్‌ను లెక్కలోకి తీసుకుంటే 27.27 శాతం వచ్చింది. అంటే పాయింట్ ఒక శాతం తేడా ఉంది. జనరల్ సర్వీసులకు సంబంధించి 33.88 ఇది యాజ్ ఇటీజ్‌గా ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. నాకున్న అంచనా మేరకు, వివిధ పత్రికలలో వచ్చిన కథనాల మేరకు, ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో జరిగిన ఉద్యమాల వల్ల దాదాపు రూ.6000 కోట్లు ప్రభుత్వానికి రావలసిన ఆదాయం తగ్గిపోయిందని తెలుస్తోంది. అలాగే, వరదల వల్ల ప్రభుత్వానికి దాదాపు రూ.12557కోట్లు నష్టం రావడం జరిగింది. ఈ విధంగా, ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా పన్నుల పెంపు గురించి సూచించలేదు. పన్నులను పెంచాలా, తగ్గించాలా అనే దాని గురించి బడ్జెట్‌లో ఎక్కడా చెప్పలేదు. మొత్తం మీద ప్రణాళికేతర వ్యయం పెంచారు కాబట్టి ఖచ్చితంగా పన్నులు వేసే పరిస్థితి వస్తుందని భావిస్తున్నాను. అదనంగా పన్నులు వేయకపోతే సంతోషిస్తాను. ఈ నేపథ్యంలో ఇన్ని కోట్ల రూపాయలను తీసుకురావాలంటే ఖచ్చితంగా అదనపు పన్నులు వేయవలసిందే. ఈ దిశలోనే ప్రభుత్వ ఆలోచన ఉందనే విషయాన్ని మనం ఇక్కడ గమనించాలి. ఈ నేపథ్యంలోనే దాదాపు 12 లక్షల మంది ఉద్యోగులకు 39 శాతం పి.ఆర్.సిలో ఫిట్‌మెంట్ ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి అదనపు భారం పడుతుందనే విషయాన్ని కూడా గమనించాలి. ఉద్యోగులకు 39 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడానికి అంగీకారం తెలిపినందుకు ప్రత్యేకంగా

ముఖ్యమంత్రి గారికి, మంత్రివర్గ సహచరులకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. 12 లక్షల మంది ఉద్యోగులను పోరాటానికి పోకుండా నియంత్రించి, సంతోషపరచిన ఘనత రోశయ్య గారి మంత్రి వర్గానికే దక్కుతుందని ఈ సందర్భంగా భావిస్తున్నాను.

(హర్షధ్వానాలు)

అనేక సందర్భాలలో వ్యాట్ పెంచినా, బస్సు ఛార్జీలను పెంచినా పేదలు పేదలుగానే, మధ్య తరగతి వారు మధ్య తరగతి వారు గానే ఉన్న విషయాన్ని గమనించాల్సిన అంశంగా భావిస్తున్నాను. ఈ మధ్యన ప్రణాళిక సంఘం ఇచ్చిన డేటా ప్రకారం, దేశ వ్యాప్తంగా సామాజిక వర్గాల వారీగా ఇంకా పేదరికంలో ఉన్న వారి సంఖ్యను తీసుకుంటే..యస్సీలలో 50 శాతం, ఎస్టీలలో 39.9 శాతం, బీసీలలో 25.9 శాతం మంది ఉన్నారు. అంటే, దేశం మొత్తంలో పేదరికం ఎంత శాతం ఉందనే విషయం అర్థమవుతుంది. ప్రతి బడ్జెట్‌లో పేదరికాన్ని నిర్మూలిస్తామని ప్రభుత్వాలు చెబుతున్నప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు దాటినా గ్రామీణ ప్రాంతాలలో ఇంత ఎక్కువ శాతం పేదరికం ఉన్నటువంటి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను. అలాగే, జననాల రేటు 18.4 శాతంగా ఉంటే మరణాల రేటు 7.5 శాతంగా ఉంది. శిశు మరణాలు 52 శాతం ఉండడమనేది చాలా దారుణమైన పరిస్థితి.

(శ్రీమతి సి.హెచ్. గంగాభవాని గారి నుండి సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. శిశు మరణాలు 1000కి 52 ఉంటే, 52 శాతమని చెబుతున్నారంటూ అంతరాయం.)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను సభను తప్పుదోవ పట్టించడం లేదు. ప్రభుత్వం ఇచ్చిన ఫిగర్సును మాత్రమే చదువుతున్నాను. పొరపాటున 52కు బదులు 52 శాతం అని అన్నాను. తప్పును కరెక్టు చేసుకుంటున్నాను.

విద్యా రంగంలో మధ్యలో బడి మానేసిన పిల్లల సంఖ్య విషయానికి వస్తే, ఒకటి నుండి పది తరగతుల వరకు చదువుతున్న వారిని చూచినట్లయితే మొత్తం మీద 60.73 శాతం ఉంది. దీనిలో ఎస్సీ సంబంధించిన బాలబాలికలు 81.77 శాతం, ఎస్టీకి సంబంధించి 66.22 శాతం ఉంది. బడ్జెట్‌లో విద్య కోసం రూ.9820కోట్లు అలాట్ చేశారు. అలాగే రూ.2830కోట్లు ఉన్నత విద్యకు, రూ.750 కోట్లు సాంకేతిక విద్యకు కేటాయించడం జరిగింది.

సా. 5.40

కేంద్రం యొక్క ఆదాయంలో పది శాతం, రాష్ట్రం యొక్క ఆదాయంలో ముప్పై శాతమని మేము అనుకున్నాము. కనీసం పదిహేను శాతమైనా ఈ బడ్జెట్‌లో పెడతారనుకున్నాను గానీ, 11.26 శాతం మాత్రమే ఈ బడ్జెట్‌లో ఎడ్యుకేషన్‌కు పెట్టారనే అంశాన్ని మనవి చేస్తున్నాను. " సాక్షరతా భారత్ " అనేటువంటిది కొత్తగా రాబోతోంది. ఇది భారతదేశ వ్యాప్తంగా మహిళల అక్షరాస్యతా శాతం తక్కువగా ఉన్నటువంటి జిల్లాలలో విద్యను అమలు చేసే కార్యక్రమం. అయితే ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ. 49.15 కోట్లు మాత్రమే దానికి అలాట్ చేయడం జరిగింది. కేంద్రం నుండి ఏ మేరకు నిధులు వస్తాయో తెలియదు. మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌లో అయితే మాత్రం ఉపాధ్యాయుల జీతభత్యాలకే సరిపోదనే భావన ఉన్నది. కాబట్టి కేంద్రం నుండి వచ్చే నిధులతోనైనా ఈ కార్యక్రమం ద్వారా భారతదేశంలోని మహిళలలో అక్షరాస్యతా శాతాన్ని పెంచే విధంగా

చేయాలని కోరుతున్నాను. గిరిజన బాలబాలికలకు సంబంధించి " రాజీవ్ గిరిబాల రక్ష " అనేటువంటి అద్భుతమైన ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

జిల్లాలలో రెవ్యూ జరిగినప్పుడు అన్ని పాఠశాలలలో ఉన్నటువంటి బాలబాలికలకు సంబంధించి బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని నేను గతంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకురావడం జరిగింది. ఎందుకంటే రోడ్లు దాటేటప్పుడు గానీ, ఆటోలో వెళ్లేటప్పుడు యాక్సిడెంట్లు జరిగే అవకాశమున్నది కాబట్టి, ఇది చిన్న పిల్లలకు సంబంధించిన అంశం కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను. గతంలో ఇటువంటిది ఉండేది. ఒక రూపాయి కడితే వాళ్లకు కొన్ని వేల రూపాయలు ఇచ్చే పద్ధతి ఉండేది. కాబట్టి ఇటువంటి బీమా సౌకర్యాన్ని వాళ్లకు కల్పించవలసిందిగా ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు జరగాలంటే ప్రధానమైన అంశాన్ని మనం దృష్టిలో పెట్టుకోవాలి. అదే అవినీతి. అవినీతిని అరికట్టడానికి, బ్లాక్‌మనీని అరికట్టే దిశలో ప్రభుత్వం ఆలోచించాలి. మైనారిటీలకు సంబంధించి రూ.273కోట్లను బడ్జెట్‌లో ప్రతిపాదించింది. ఈ మొత్తం చాలదని నా భావన. మైనారిటీలకు సంబంధించిన రిజర్వేషన్ అంశంపై ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా " కస్తూరిబా బాలికల పాఠశాలలు " పెట్టారు కానీ వాటిని ఉర్దూ బాలికల కోసం ప్రత్యేకంగా పెట్టలేదు. కాబట్టి ఉర్దూ బాలికల కోసం ఇటువంటి పాఠశాలలను పెట్టవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. శాస్త్ర సాంకేతిక రంగాల ప్రగతిలో ఈ దేశం, ఈ రాష్ట్రం ఊర్ధ్వముఖంగానే ఉన్నది. ప్రకృతిని దాసోహం చేసుకొని ఉత్కృష్ట జీవనంవైపు మనం పయనిస్తున్నాము. కానీ, విలువలు పాటించడం లేదు. మానవత్వంలో అధోగతికి చేరుకున్నాము. మానవ మృగాల చేతిలో ఎంతోమంది పిల్లలు మరణించడం మనం ప్రత్యక్షంగా చూస్తున్నాము. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. మొన్న విజయవాడలో వైష్ణవి హత్య విషయంలో జరిగిన ఆలస్యం విషయంలో మనం ఇంకా జాగ్రత్త తీసుకోవలసిన అవసరమున్నది. పోలీసులు శాంతి భద్రతలు కాపాడవలసిన అవసరమున్నది.

(ఈ దశలో అధికారపక్షం సభ్యులు కొందరు ఆ విషయంలో పోలీసుల జాప్యం లేదని వ్యాఖ్యానించారు.)

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అంటే నేను సమయం గురించి చెబుతున్నాను. జనరల్‌గా పాప కనిపించలేదంటే, ఏఫ్రెండ్ ఇంటికో ఏ బంధువుల ఇంటికో వెళ్లిందనుకొని ఎన్‌క్వైరీ చేస్తాము. కానీ, డ్రైవర్‌ని చంపడము, ఆ పాపను తీసుకెళ్లి కాల్చి బూడిద చేయడము వంటి అంశాలను మనం సీరియస్‌గా తీసుకోవాలి. కులం, మతం, జాతి అడ్డుగోడలుగా ఉన్న పరిస్థితులలో, ఈర్ష్యతో, కక్షలతో మానవులలో స్వార్థం ఎక్కువైపోతోంది. ఈ రోజు ప్రేమోన్మాదం, ఉగ్రోన్మాదం, యుద్ధోన్మాదం, ప్రాంతీయ ఉన్మాదాలు పెరిగిపోయి దేశం అతలాకుతలం అయిపోతోంది. దీని గురించి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ ఉన్మాదాల జోలికి వెళ్లకుండా దేశాన్ని, రాష్ట్రాన్ని, సామాన్య జనాన్ని రక్షించాలని ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని వేడుకొంటున్నాను. చివరి అంశం ఏమిటంటే ...

(అంతరాయం)

మాకు రాక రాక అవకాశం వస్తుంది. నేను, మోహన్ రెడ్డిగారు– స్టేట్ ప్రెసిడెంట్‌గా, జనరల్ సెక్రటరీగా ఉన్నాము కాబట్టి క్లాసుల్లో పాఠాలు చెప్పక చాలా రోజులైంది.

(సభలో నవ్వులు)

" వినదగునెవ్వరు చెప్పిన వినినంతనే
వేగపడక వివరింపదగున్
కనికల్ల నిజముదెలిసిన మనుజుడెపో
నీతిపరుడు మహిలో సుమతీ."

మేము పాఠం చెబుతాము, చెప్పించుకుంటాము అన్ని విధాలా మేము సమర్థులము. ఈ క్షణంలో అయినా మేము పాఠాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము.

మిడ్ డే మీల్స్‌కు సంబంధించి తమిళనాడు రాష్ట్రం అమలు చేస్తున్న విధానాన్ని అనుసరించి మన విద్యాశాఖనుండి దానిని డైవర్ట్ చేసి రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా చేస్తే బాగుంటుంది. కోట్ల విజయభాస్కరరెడ్డి గారి ఊరు వెడితే అక్కడ ఒక కిలోమీటరు దూరం నుండి నీళ్లు మోసుకువచ్చి వంటచేస్తున్నారు. ఇంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి కాబట్టి మధ్యాహ్నభోజన పథకానికి సంబంధించిన బకాయిలను చెల్లించే విషయమై ఈ ప్రభుత్వం ఆలోచించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగుభాష అభివృద్ధికోసం రూ. 29.13కోట్లు కేటాయించారు. మద్రాసు హైకోర్టులో ఈ అంశాన్ని పరిశీలించడానికే ఈ డబ్బు ఖర్చవుతుంది. మాతృభాషాభివృద్ధి కోసం ఈ మొత్తాన్ని కొంచెం పెంచవలసిన అవసరమున్నదని నేను కోరుతున్నాను. వై.యస్.రాజశేఖరరెడ్డి గారి కల అయినటువంటి ట్రిపుల్ ఐటీల విషయమై, మన రాష్ట్రంలో మూడు చోట్ల ఇడుపులపాయ, నూజివీడు, బాసర ప్రాంతాలలో రూ. 820 కోట్లు కావాలని అడిగితే, రూ. 400కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. దాదాపు ఆరు వేలమంది విద్యార్థుల యొక్క బాగోగుల గురించి బడ్జెటును పెంచవలసిందిగా కోరుతున్నాను. రాజీవ్‌గాంధీ టెక్నలాజికల్ యూనివర్శిటీ వైయస్సార్ కల. దానిని పూర్తిచేసేందుకు బడ్జెను పెంచాలని కోరుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు ఈ ప్రభుత్వం కట్టుబడి పనిచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి : పెద్దలు చాలామంది ఈ బడ్జెట్ గురించి మాట్లాడారు. పూజ్యులు రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను సమర్థిస్తూ, జలయజ్ఞం పేరుతో చేపట్టిన అనేక పథకాలకు హెడ్ ఆఫ్ అకౌంట్‌లో ప్రొవైడ్ చేసిన మేరకే కాకుండా అన్ని ప్రాజెక్టులకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని, పెంచిన కేటాయింపులు అందే విధంగా ఫెసిలిటేట్ చెయ్యాలని మనవిచేస్తున్నాను.

సా. 5.50

గత 5,6 నెలలుగా చాలా ప్రాజెక్టులలో ఆన్‌గోయింగ్ వర్క్స్ అన్నీ దాదాపు ఆగిపోయే పరిస్థితి వచ్చింది. క్యాంప్లు అన్నీ ఎత్తివేసుకుని వాళ్లు వెళ్ళిపోయారు. అటువంటి పరిస్థితిని మనం అధిగమించి ఆ ప్రాజెక్టులన్నీ పటిష్టంగా సత్వరంగా, కాలపరిమితిలో ముగించడానికి వీలుగా దానిని మోటివేట్ చేయవలసిన బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. దాదాపు 5,6 వేల కోట్ల రూపాయల పెండింగ్ బిల్లు

ఉన్నాయంటున్నారు. మనకు ప్రొవైడ్ చేసిన నిధులలో ఈ పెండింగ్ బిల్సు పేమెంట్‌కి గానీ, land acquisitionకు ప్రొవైడ్ చేయడం వలన ఈ బడ్జెట్‌లో చాలా తక్కువ లభ్యత ఉంటుంది. హెడ్ ఆఫ్ ఎకౌంట్స్‌లో ప్రభుత్వం తప్పనిసరిగా ఈ నిధులను పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. పోలవరం, పులిచింతల, చేవెళ్ళ ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తింపచేయాలని, వీటి కోసం మన ప్రభుత్వం చేసే పనులు సఫలీకృతం కావాలని కోరుకుంటున్నాను. వీటిని జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి దీనికి భారత ప్రభుత్వం ఎక్కువ సహాయసహకారాలను అందించి వాటిని కూడా మిగతా ప్రాజెక్టులవలె త్వరగా పూర్తి చేయడానికి కావలసిన నిధులను సమకూర్చవలసిందిగా కోరుతున్నాము. ఇందుకు ప్రభుత్వానికి కావలసిన విధంగా మేమందరమూ సహకరిస్తామని మనవి చేస్తున్నాను. Accelerated Irrigation Benefit Programme (AIBP) క్రింద తెలుగు గంగ ప్రాజెక్టును తీసుకోవచ్చు. ఆ ప్రొవిజన్ క్రింద కేంద్ర ప్రభుత్వానికి ప్రపోజల్స్ ఇచ్చి దాదాపు 500 కోట్ల రూపాయల ఖర్చుతో సుమారు నాలుగున్నర లక్షల ఎకరాలు ఆయకట్టు క్రిందకు వచ్చే అవకాశం ఉన్న పెద్ద ప్రాజెక్టు ఇది. 1983లో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ప్రారంభించిన ప్రాజెక్టు. మనం ఆశించిన ఫలితాలు సాధించడానికి గతంలో ఇచ్చిన కేటాయింపులు చాలా తక్కువగా ఉన్నాయి. 2004 సం. నుంచి వచ్చిన మన ప్రభుత్వం దాదాపు 2 లక్షల ఎకరాలను ఏరియా కమాండ్ క్రిందకు తీసుకురావడం జరిగింది. దాదాపు 4 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడానికి కనీసం రూ.500 కోట్ల రూపాయలు కేటాయిస్తే, మొత్తం ప్రాజెక్టు పూర్తి వినియోగంలోకి వస్తుంది. ఈ నిధులను Accelerated Irrigation Benefit Programme (AIBP) క్రింద పంపించి అయినా, తప్పనిసరిగా రూ.500 కోట్లను ప్రొవైడ్ చేసి, ఆ ప్రాజెక్టు ద్వారా ఒక సంవత్సరంలోనే నాలుగున్నర లక్షల ఎకరాలకు ఆయకట్టును ఇచ్చే విధంగా ఈ ప్రాజెక్టును తయారు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు ఫస్ట్ ఫేస్‌కు సంబందించి, కర్నూలు జిల్లా ఏరియాలోనే పోతిరెడ్డి పాడు నుంచి గండి కోట ప్రాజెక్టు వరకు కనీసం వెయ్యి కోట్ల రూపాయలు కావలసి ఉంది. మొదటి ఫేస్‌కు కావలసిన ప్రొవిజన్ కూడా మనం ఈ బడ్జెట్‌లో పెట్టలేదు. రూ.660 కోట్లలో పనులకు రూ.450 కోట్లు మాత్రమే అందుబాటులోకి వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితిని పునః సమీక్షించి, కర్నూలు జిల్లాలో జరిగే ఈ ప్రాజెక్టు ఫస్ట్ ఫేస్‌కు రూ.1,000 కోట్ల నిధులను ప్రొవైడ్ చేయాలని, ఎందుకంటే ఈ ప్రాజెక్టుకు లింకుగా కడప జిల్లా గానీ, చిత్తూరు జిల్లాకు సంబంధించిన గాలేరు నగరి సుజల స్రవంతి సెకండ్ ఫేస్‌కు, గండికోట ప్రాజెక్టు ,మిగిలిన ప్రాజెక్టులు జరగవలసిన అవసరం ఉంది. తప్పనిసరిగా బడ్జెట్‌లో ఎలొకేషన్ పెంచవలసిందిగా మనవి చేస్తున్నాను. కొంతమంది దృష్టిలో కాంట్రాక్టర్లు, గుత్తేదారులు దేశద్రోహులో, బందిపోటులో అనే స్థాయిలో ఆలోచన లేకుండా, వాళ్లు చేసిన పనులకు డబ్బులు ఇచ్చే పరిస్థితి లేకపోతే, ఏ కాంట్రాక్టర్లు కూడా నిలబడరు. చాలామంది వెళ్ళిపోయారు. వారందరినీ పిలిపించి మంత్రులు, సెక్రటరీలు, ఛీఫ్ ఇంజనీర్లు అందరూ కలసి వారితో మాట్లాడి, ఒక రెవ్యూ చేసి, వాళ్ళందరికీ ఇవ్వవలసిన డబ్బులు ఇస్తామని చెప్పి, వారిని మోటివేట్ చేయవలసిన అవసరం ఉంది. వారి ద్వారా ఆగిపోయిన పనులను చేయించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం గోరకల్లు రిజర్వాయర్ మొదలైనవన్నీ పూర్తి కాకపోతే ఎస్ఆర్‌బిసి పూర్తి కాదు. కనుక హెచ్ఎన్ఎస్ఎస్ ఫేస్ – 1, ఫేస్ – 2 దాదాపు అన్ని ప్యాకేజీలకు టెండర్లు ఫిక్స్ చేయాలి. అన్నీ ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటికి కేవలం రూ.615 కోట్లు ప్రొవిజన్ ఉంటే, 10 సంవత్సరాలు అయినా పూర్తయ్యే పరిస్థితి కాదు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం గల అనంతపురం జిల్లాలో, అతి తక్కువ నీటిపారుదల సౌకర్యం కల చిత్తూరు జిల్లాలో కానీ, ఈ రెండు జిల్లాలకు ఈ ప్రాజెక్టుల ద్వారా బెనిఫిట్స్ అందవలసి ఉంది. ఈ ప్రాజెక్టుల ద్వారా మేలు జరిగితే ఆ ప్రాంతాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. వీటికి సంబంధించిన నిధులలో ఎల్ఓసి ఇచ్చినా కానీ, గత మూడు నెలలుగా బిల్సు అన్నింటినీ ఆపివేస్తున్నారు. ఈ పరిస్థితులలో

పనులన్నీ ఆగిపోయాయి. కావున ఈ నిధులను సక్రమంగా విడుదల చేసి, ఆగిపోయిన పనులను సత్వరమే పునరుద్ధరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. వెంకట్రావు (నామినేటెడ్) : అధ్యక్షా, బడ్జెట్ మీద మాట్లాడే అరుదైన అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి డా. కొణిజేటి రోశయ్య గారు రూ.1,13,660 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంతోషించదగిన విషయం. ఎందుకంటే, ఆర్థిక మాంద్య ప్రభావం దేశ వ్యాప్తంగా కొనసాగుతున్నప్పుడు దాని ప్రభావం మన రాష్ట్ర ఆర్థిక వనరుల మీద కూడా పడినప్పుడు, ఇటువంటి క్లిష్ట పరిస్థితులలో కూడా క్రొత్త పన్నులు వేయకుండా, ఇంతటి భారీ బడ్జెట్‌ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

సా. 6.00

అధ్యక్షా, నేను ఈ బడ్జెటును సమర్థిస్తున్నాను . మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటివరకు ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహానేత, ప్రజానేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వై ఎస్ రాజశేఖర రెడ్డిగారు అనేక కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. దానివలన వారి టైంలో ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచింది. సంక్షేమ పథకాల ద్వారా, వాటి ఫలాలను నేరుగా రాష్ట్రంలో ఉన్న పేదప్రజలు అనుభవించారు. ఆ విధంగా పేద ప్రజలందరూ ఆనందించే సమయంలో, ఆ మహానేత చనిపోయిన విషయం ఈనాడు గుర్తు చేసుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రోశయ్యగారు రాజశేఖర రెడ్డిగారు ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తు.చ. తప్పకుండా అమలుచేస్తానని హామీ ఇవ్వడం సంతోషించదగిన విషయం. రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా పేదప్రజలందరికీ రెండుపూటలా తిండి దొరకాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు సబ్సిడీ రేట్లపైన నిత్యావసర వస్తువులు అందించాలనే ఉద్దేశ్యంతో తెల్లరంగు రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో 2 కోట్ల 4 లక్షల మందికి అభివృద్ధి ఫలాలు అందించే వుద్దేశ్యంతో వారికి తెల్లకార్డుల ద్వారా రూ. 2లకు కిలో బియ్యం, కందిపప్పు, శనగపప్పు, నూనెలను సబ్సిడీ రేట్లకు ప్రతినెల అందించారు. ఆహారసబ్సిడీ క్రింద ఈ బడ్జెటులో రూ. 3000 కోట్లు కేటాయించడం సమర్థిస్తున్నాను. ఇది అవసరమని తెలియజేస్తున్నాను.. ఈ వస్తువుల క్వాంటిటీ ఇంకా పెంచీ ఆ నిధులని కూడా హెచ్చించాలని కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా డబ్బు లేనందువలన వైద్యం అందక ప్రాణాలు కోల్పోడానికి వీలులేదనే ఉద్దేశ్యంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టడం జరిగింది. దానివలన ఇప్పటికి 5 లక్షల మందికి పైగా పేదప్రజలకు ఆపరేషన్లు జరిగాయి. ప్రాణాలు నిలబెట్టుకున్నారు. దానికి ఈ బడ్జెటులో రూ. 925 కోట్లు కేటాయించడం ఎంతైనా సమంజసం అని తెలియజేస్తున్నాను. జాతీయ గ్రామీణ హామీ ఉపాధి పథకం కేంద్రప్రభుత్వ పథకమయినా కూడా రాష్ట్రం కూడా దానికి వాటా చెల్లించాలనే సంగతి అందరికీ తెలుసు. ప్రతిపేదవాడికి సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకం చేపట్టబడింది. అందులో ఇప్పటికీ వివిధ జిల్లాల్లో 1 కోటి 5 లక్షల మందికి జాబ్‌కార్డులు ఇవ్వడం, పని కల్పించడం జరిగింది. మంచిదే. దీని క్రింద ఇప్పటికి ఎంతో ఖర్చుయినప్పటికీ ఈ బడ్జెటులో రూ. 300 కోట్లు కేటాయించడం చాలా సమంజసంగా ఉందని చెబుతున్నాను. రాజశేఖరరెడ్డిగారి అభయహస్తం : స్త్రీ, వృద్ధాప్య పెన్షన్లు, ముసలితనంలో వారు గౌరవంగా, స్వేచ్ఛగా బ్రతకాలని, వారు ఎవరిపైన ఆధారపడకుండా వారి కాళ్లపైన వారు నిలబడాలనే ఉద్దేశ్యంతో అభయహస్తం ప్రవేశపెట్టబడింది. ఈ పథకంలో 41 లక్షల మందిని సభ్యులుగా చేర్చారు. ఈ

బడ్జెటులో దానికి రూ. 220 కోట్లు కేటాయించడం చాలా సమంజసంగా ఉందని మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికి ఇల్లు లేకుండా ఉండకూడదని, పేదప్రజలందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్లు కట్టడం ప్రారంభించి ఇప్పటికి 28.09 లక్షల ఇండ్లు నిర్మించి పేదప్రజలకు ఇవ్వడం జరిగింది. ఇంకొక 36.60 లక్షల ఇండ్ల నిర్మాణం వివిధ దశలలో ఉన్నదానిని త్వరగా పూర్తి చేయడానికి రూ. 1800 కోట్లు ఈ బడ్జెటులో కేటాయించడం చాలా సంతోషించదగిన విషయం. సామాజిక పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల, వితంతు పెన్షన్లు ప్రతి నెల 71.52 లక్షల మందికి ఇస్తున్నాము. దానికి రూ. 1932 కోట్లు కేటాయింపు చేయడం ఎంతైనా సమంజసం . అదేరకంగా ఎస్‌సి, ఎస్‌టి బిసి విద్యార్థులకు పేదలైన అగ్రకులాల విద్యార్థులకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ క్రింద రూ. 3270 కోట్లు కేటాయించడం న్యాయంగా ఉందని తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా మార్చి నెలలో ప్రకటిస్తామని కేంద్రం సూచించడం జరిగింది. అదేరకంగా తెలంగాణాలో ముఖ్యమైన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కూడా జాతీయ ప్రాజెక్టుగా గుర్తించేవిధంగా ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుని ప్రయత్నం చేసి, దానిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించేవిధంగా చేయాలని కోరుతున్నాను. దక్షిణ భారతదేశంలోనే అత్యధికంగా బొగ్గు ఉత్పత్తిచేసే ఏకైక సంస్థగా సింగరేణి కాలరీస్ మాత్రమే ఉంది. మన తెలంగాణాలో ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఇది విస్తరించి ఉంది. ఇందులో 70 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. గత సంవత్సరం 44.4 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిచేశాము. రాష్ట్రప్రభుత్వానికి రూ. 800 కోట్లు, కేంద్రప్రభుత్వానికి రూ. 396 కోట్లు గత సంవత్సరం పన్ను కట్టాము. ఈ ఆర్థిక సంవత్సరం 2009-10 కు గాను సుమారు రూ. 1000 కోట్లు రాష్ట్రప్రభుత్వానికి కట్టబోతున్నాము. సింగరేణి కాలరీస్‌లో కొత్త మైన్స్ కావాలంటే కష్టంగా ఉంది . దానికి ఫారెస్ట్ క్లియరెన్స్ కావాలి. అందుకు రాష్ట్రప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఫారెస్ట్ క్లియరెన్స్ త్వరగా ఇప్పించాలి. అదేవిధంగా ఎఫారెస్టేషన్ ల్యాండ్ రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలి. ఇప్పుడు వెనుకబడిన తెలంగాణా ప్రాంతంలో ఈ నాలుగు జిల్లాల్లో ఈ పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతున్నది. దానివల్ల ఇంకా కొన్ని వేలమందికి ఉద్యోగావకాశాలు కలుగుతాయని మనవిచేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టులు కూడా కొనసాగించాలి. దానివలన గోదావరిఖని ఏరియాలో గోదావరిలో నీళ్లు పెద్దగా లేని కారణంగా సింగరేణి కాలరీస్ కార్మికులకు త్రాగడానికి మంచినీరు దొరికే పరిస్థితి లేదు కాబట్టి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచినీటి సౌకర్యం పెద్దఎత్తున కల్పించాలని కోరుతున్నాను . రాష్ట్రప్రభుత్వానికి పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం మొత్తం రూ.1500 కోట్లు సింగరేణి గనుల నుండి పన్ను రూపంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు కట్టబోతున్నాం, కాబట్టి వారి మంచి చెడు చూడాల్సిన బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉంది, అందువలన సింగరేణి ఏరియాలో కార్మికులకు త్రాగునీటి సౌకర్యం కోసం ఎక్కువ నిధులు కేటాయించాల్సిందిగా కోరుతున్నాను. అంతే కాకుండా ఆదిలాబాద్ జిల్లాలోని శ్రీరాంపురం ఏరియాలో 600 MG విద్యుత్‌ప్లాంటు సింగరేణి యాజమాన్యం చేపట్టింది. దానికి రూ. 2700 కోట్లు ఖర్చు చేస్తున్నాము. వచ్చే సంవత్సరం ఇంకొక 600 MW ప్లాంటు ప్రారంభించ బోతున్నాము. దానికి సింగరేణి యాజమాన్యం నిధులు సమకూర్చుకుంటుంది. అందువలన రాష్ట్రప్రభుత్వం కనీసం ఫారెస్ట్ క్లియరెన్స్ విషయంలో శ్రద్ధ తీసుకుని, కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా పర్మిషన్ ఇప్పించేదానికి కృషిచేయాలని కోరుతున్నాను .

సా.6.10

అదే రకంగా గవర్నమెంటు భూములు ఇచ్చినపుడు నామినల్‌గా డబ్బు వసూలు చేయాలి కాని పెద్దఎత్తున వసూలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : అధ్యక్షా, దేశంలోనే అత్యధిక ప్రణాళికా బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన మన ముఖ్యమంత్రి రోశయ్య గారిని అభినందిస్తూ కొంత సింహావలోకనం చేసుకోవలసిన అవసరం వుంది కాబట్టి 2004-08 వరకు వున్న కాంపౌండెడ్ రెవిన్యూ గ్రోత్ రేటు 19 శాతం నుంచి 2008-09 నాటికి 10 శాతానికి తగ్గింది. ఏప్రిల్ 2009 నుండి డిసెంబరు 2009 వరకు 5 శాతానికి పడిపోయింది.

అట్లాగే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ గ్రోత్ కాంపౌండెడ్ గ్రోత్ ఫర్ ది ఇయర్స్ 2004-08 కి 31.2 శాతం వుంటే, ప్లాన్ బడ్జెట్ 26.25 శాతం అయితే ప్రస్తుత ప్లాన్ బడ్జెట్ 13 శాతానికి తగ్గిపోవడం జరిగింది. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రివర్స్ గేర్‌లో జరుగుతోంది. ఇటువంటి క్లిష్ట సమయంలో కూడా లక్ష కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రోశయ్య గారిని అభినందించవలసిన అవసరం ఎంతైనా వుంది. అట్లాగే బీదరికాన్ని పోగొట్టాలంటే, ఆర్థిక పెరుగుదల విషయంలో ప్రగతిని గత 5 సంవత్సరాలలో నిరూపించుకోగలిగాము. ప్రస్తుతం వున్న పరిస్థితులలో ఇది గట్టెక్కాలంటే, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచడమే శరణ్యం. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచడానికి మనం ప్రణాళికలు వేసుకున్నాము కాని భారత ప్రభుత్వం నుంచి వెంటనే వీలైనంతవరకు క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పెట్టడానికి పోలవరం ప్రాజక్టు కాని, తరువాత ప్రాణహిత, చేవెళ్ల ప్రాజక్టు కాని, గ్యాస్ బేస్డ్ 2001 మె.వా. ప్రాజక్టు కరీంనగర్‌లో పెట్టదలచిన ప్రాజక్టు కాని, మన్నవరంలో పెట్టే రూ.10000 కోట్ల విద్యుత్ పరికరాల ప్రాజక్టు కాని, లేదా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో పెట్టే పవర్ ప్రాజక్టులు కాని, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ మనం ఎంత పెంచగలిగితే అంతా మనం కొంతవరకు జిఎస్‌డిపి కి ఫిస్కల్ డెఫిసిట్‌కు వున్న రేషియోను తగ్గించుకుని, ఇప్పటికే సెంట్రల్ గవర్నమెంటు ఫిస్కల్ డెఫిసిట్‌ను స్టిమ్యులేట్ చేయడానికి 3 సార్లు వివిధ రకాలైన ఇన్‌సెన్టివ్స్‌ను ప్రకటించిన విషయం మనకు తెలిసిందే.

నేషనల్ ప్రాజక్టులను మనం సాధించుకోవాలంటే, మనమందరం ఒక త్రాటిపై వున్నపుడే సెంట్రల్ గవర్నమెంటు నుంచి పెద్ద ప్రాజక్టులను మనం తెచ్చుకునే అవకాశం వుంటుంది. అట్లాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ గతంలో మనం చేసిన ప్రయోగాలను ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరం ఎంతైనా వుంది. మౌలిక సదుపాయాలలో, స్టేట్ రోడ్ సెక్టార్ ప్రాజక్టు కాని, విమానాశ్రయాలు కాని, ఓడ రేవులు కాని, ఇట్లా పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టినపుడే మనం ప్రగతిని సాధించగలిగే అవకాశం ఎంతైనా వుంది.

ఇప్పుడు కొంతమంది మన రాష్ట్రం చాలా రంగాలలో వెనుకబడి వుందని చెబుతున్నారు. వ్యవసాయోత్పత్తులలో మనం సాధించిన ప్రగతికి సంబంధించి, నేషనల్ యావరేజ్ 4 శాతం అయితే, స్టేట్ యావరేజ్ 6 శాతంగా వుంది. కొన్ని విషయాలలో మనం ఫస్టుగా వున్నప్పటికీ కూడా ఎవరూ చెప్పడంలేదు. ప్రతిపక్షాలలో వున్న వారు మనం వెనుకబడి వున్నామనే చెబుతున్నారు కాని, మన ముందర వున్న విషయాలను చెప్పడానికి ముందుకు రావడం లేదు. స్పైసెస్, మీట్, పౌల్ట్రీలో మనం ఫస్ట్ వున్నాము. క్రాప్ ఇన్‌సూరెన్స్‌లో విలేజ్ బేస్డ్‌గా మనం ఫస్ట్ వున్నాము.

భారతదేశంలో ఏ ప్రభుత్వమూ ఒక విలేజ్‌ను బేస్‌గా తీసుకుని అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ చేయలేదు ఒక్క మన రాష్ట్రం తప్ప. ఫిష్, ఫ్రూట్స్, సెరికల్చర్‌లో మనం సెకండ్ పొజిషన్‌లో వున్నాము. పూల ఉత్పత్తిలో మూడవ పొజిషన్‌లో వున్నాము. కొన్నిటిలో మనం సాధించాము. దానిని ఆసరాగా తీసుకుని మిగతా విషయాలలో ముందుకు వెళ్లడానికి ప్రయత్నం చేయాలి.

మనం ప్రయత్నం చేయాలంటే, యూనివర్సిటీలలో విద్యా బోధ న చేసే ప్రొఫెసర్ల ఆధారంతోనే విద్యార్థులు గణనీయమైన ఫలితాలను సాధించగలుగుతారు. అయితే యూనివర్సిటీలలో విద్యాబోధన కాకుండా వేరే విషయాలు జరుగుతున్నాయి. రాజకీయ ఆశక్తితో, వారు కూడా రాజకీయాలలోకి రావాలనో, మరి ఏ ఉద్దేశ్యంతోనో వారు విద్యార్థులకు పాఠాలను చెప్పడం వదిలిపెట్టి, విద్యార్థులను వదిలేసి, బజార్లలో, తిరుగుతున్నారు, ఇది చాలా శోచనీయమైన విషయం . ఈ విషయంలో ప్రభుత్వం కూడా దృష్టి పెట్టి అసలు నిబంధనల ప్రకారం వారి డ్యూటీలు ఏమిటి, వారు ఎంతవరకు చెయ్యాలి, ఎంత వరకు ప్రత్యక్షంగా రాజకీయాలలో పాల్గొనాలి, ఎంత వరకూ వెనకాల వుండాలని ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది. రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారు. మరొక ప్రాంతం నుంచి వచ్చిన ఉత్పత్తులను నిషేధిస్తామంటున్నారు. ఇది నిజంగా సిగ్గుచేటయిన విషయం . ఎక్కడ చిన్న చీమ కుట్టినా ఆ కేసును సుమోటోగా స్వీకరించే మానవ హక్కుల కమిషన్, బాధ్యతాయుతమైన ప్రొఫెసర్లు ఈ విధమైన ప్రకటనలు చేస్తూ వుంటే మరి ఏ విధంగా ఆ కమిషన్ నిద్రపోతోందో మాకు అర్థం కావడం లేదు.

అట్లాగే న్యాయస్థానాలు కూడా కొంత మేరకు వారి పరిధులను దాటి, ఒక ప్రక్కన ప్రభుత్వం శాంతి పరిర క్షణ కోసం తగిన కట్టుబాట్లతో ప్రయత్నాలు చేస్తూ వుంటే, అనాలోచితమైన ప్రకటనలు చేయడం, కామెంట్లు చేయడం, జనరల్ డయ్యర్‌తో పోల్చడం, ఎవరికీ అర్థం కాని పరిస్థితి వుంది. లెజిస్లేటర్లమయిన మనం ఈ విషయాలను గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతయినా వుంది. న్యాయస్థానాలు తమ పరిధిని దాటిపోవడమనేది విచారించవలసిన విషయమే. ఇందులో ఏ విధమయిన యాక్షన్ తీసుకోవాలనే దాని గురించి .....

శ్రీ ఎస్. బసవపున్నయ్య (అసెంబ్లీ) : అధ్యక్షా, మనం న్యాయస్థానాల గురించి మాట్లాడ కూడదు.

SRI T.G.V. KRISHNA REDDY (GUNTUR) : We are making laws in the Legislature and we are entitled to speak. We are empowered to do it.

MR. CHAIRMAN: You address through the Chair.

( డా. కె. నాగేశ్వర్‌చే అంతరాయం )

SRI T.G.V. KRISHNA REDDY: He is disturbing me, sir.

MR. CHAIRMAN: I am here to give answer.

( డా. కె. నాగేశ్వర్‌చే అంతరాయం )

(Interruptions from Sri B. Changal Rayudu and Smt. P. Padmavathi)

I am not allowing any body. I am not giving mike to any body. Nageshwara Rao Garu! I am not giving mike to any body. Please take your seat. Why are you intervening?

శ్రీ టిజివి కృష్ణారెడ్డి : అధ్యక్షా, నేను బడ్జెట్ ప్రసంగం గురించే మాట్లాడుతున్నాను. ' భాగో ' అని కాని, నాలుకలు కోసేస్తామని కాని నేను మాట్లాడడం లేదు, ఆ భాషను నేను ఉపయోగించడం లేదు. నేను నా పరిమితులలోనే మాట్లాడుతున్నాను.

( తిరిగి అంతరాయం )

దయచేసి వారు మాట్లాడేటపుడు నేను ఏమీ అనలేదు. I am not going into any controversy.

( డా. కె.నాగేశ్వర్‌చే అంతరాయం )

MR. CHAIRMAN: Don't go into controversies.

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : సర్, ఇదేమి పద్ధతండీ, ఆయన రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు.

( తిరిగి అంతరాయం )

సా. 6.20

I am not going into any controversy. పత్రికలలో వచ్చిన విషయాలను నేను మాట్లాడుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రజల మనోభావాలను దెబ్బ తీయకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రకటన చేశారు. వారు చేసిన తర్వాత కూడా రెచ్చగొట్టేటటువంటి విధానం అనేది ఖండించవలసింది పోయి, వాళ్లనేదో ఎత్తుకుని భుజాన మోసేటటువంటి పరిస్థితి మనం తీసుకురావడం అనేది మంచిది కాదు. సభ ద్వారా మీ అందరికీ తెలియజేస్తున్నాను.

అలాగే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్‌ను పెంచడం కోసం గతంలో లేని విధంగా రైల్వే మినిస్టరు గారికి 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని ముఖ్యమంత్రి రోశయ్య గారు రాసిన దాని మీదట మనకు ఎక్కువ రైల్వే ప్రాజెక్టులు వచ్చినందుకు ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా అభినందిస్తున్నాను అధ్యక్షా. అలాగే మరి, జలయజ్ఞం కూడా. రావలసినటువంటి నిధులను వారు కేటాయించారు. ఆ కేటాయించిన నిధులను పనులు సత్వరం చేయడానికి వినియోగించి, రాజశేఖర రెడ్డి గారు ఏ ఉద్దేశ్యంతో అయితే వ్యవసాయ యోగ్యమైనటువంటి ప్రతి ఎకరానికి నీరు అందించాలని, దానికై జలయజ్ఞం తలపెట్టారో ఆ ప్రాజెక్టులన్నీ కూడా పని పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి గారు కంకణం కట్టుకుని వుండటం ఎంతో అభిందించవలసిన విషయం అధ్యక్షా.

అలాగే పోలీసు శాఖలో కొంతవరకు మనకు బడ్జెట్ కనిపించడం లేదు. ఎన్‌ఎస్‌సి స్థావరాల ఏర్పాటుకు వాటి పురోగతి గాని, లేకపోతే నగర భద్రత కట్టుదిట్టం చేయడం గాని, లేకపోతే మెరైన్ పోలీసు ఏర్పాటు, తీర ప్రాంత రక్షణకు గాని, తీవ్రవాదంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దళం ఆక్టోపస్‌కి అత్యంత అధునాతనమైన ఆయు

ధాల కొనుగోలు ప్రస్తావన రాలేదు కాబట్టి ముఖ్యమంత్రి గారు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎందుకంటే తీవ్ర వాదం ఎక్కువవుతున్న ఈ పరిస్థితులలో దానికి కూడా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వున్నదని మీ ద్వారా విన్నవించుకుంటున్నాను.

అలాగే మైనారిటీస్. మైనారిటీలను గురించి రాజశేఖర రెడ్డి గారు హామీ ఇచ్చినట్లుగా 4 శాతం రిజర్వేషను ప్రవేశ పెట్టారు. కాని దురదృష్టవశాత్తు కోర్టులు దానిని కొట్టివేయడం జరిగింది. ఆ కొట్టివేత కార్యక్రమంలోనే ప్రస్తుతం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవు పిటిషన్ వడేశారని వార్తలలో చదువుతున్నాం. దానితో బాటుగా ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులను, లేకపోతే ఉద్యోగ నియామకాలు జరిగినటువంటి వాటిల్లో కూడా సందిగ్ధం ఏర్పడింది కాబట్టి, వాటిని నిలబెట్టడానికి స్పెషల్ లీవు పిటిషను మరొకటి వేసి, వాటికి కూడా సత్వరం పరిష్కారం కనుగొనాలని కోరుతున్నాను. అలాగే రంగనాధ్ మిశ్రా, సచార్ కమిటీల రికమెండేషన్సులో ఇంకా కొన్నింటిని మనం అమలులోకి తేవలసిన అవసరం ఉందనే విషయం మీ ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే, కొంత అధికారులు నిర్లక్ష్యం అనేది మనకు కొన్ని విషయాలలో కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నది. దానిని గురించి మనం ఎంతైనా జాగ్రత్తలు తీసుకోవలసి వుంది. ఎందుకంటే మనం ఇచ్చినటువంటి జీవోలు చాలా వరకు కొట్టివే స్తున్నటువంటి పరిస్థితి వుంది. కాబట్టి జీవోలు ఇచ్చేటప్పుడు మనం కోర్టులను ఏ విధంగా అధిగమించాలో ఆ విధమైనటు వంటి రీతిలో జీవోలు తెస్తే బాగుంటుంది అనే విషయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

అలాగే కౌన్సిల్‌లో సభ్యులైనటువంటి ముఖ్యమంత్రి గారు కౌన్సిల్ హాల్ నిర్మాణం గురించి, అలాగే కౌన్సిల్ సభ్యులకు ప్రత్యేకంగా హాస్టల్ వసతుల గురించి ప్రత్యేక దృష్టి సారించాలని మీ ద్వారా విన్నివించుకుంటు న్నాను.

అలాగే, మీరు సమయం తక్కువ వుందని పదే పదే చెబుతున్నారు కాబట్టి, ప్రజల మనోభావాలు దెబ్బ తీయకుండా వుండేందుకు ముఖ్యమంత్రి గారు గాని, మన శాసన మండలి ద్వారా గాని మనం ఎన్నోసార్లు విన్న వించుకోవడం జరిగింది. అలాగే ఇతిహాసాలు గాని, పురాణాలు గాని, బైబిల్ గాని, ఖురాన్ గాని శాంతి, ప్రేమ, సహనంతో మనం ముందుకు పోవాలని, అలాగే మన జాతిపిత మహాత్మా గాంధీ అహింసా ధర్మాన్ని ప్రాతిపదికగా తీసుకుని వాటి మీద మన ఆశయాల సాధన కోసం ముందుకు సాగాలని ఉద్బోధించారు. ఆశయాల సాధన కోసం ముందుకు పోవాలి గానీ ఆశల సాధన కోసం మనం పోకూడదని మీ ద్వారా అందరికీ విన్నవించుకుంటూ, ఆ ఆశల సాధనలో వేరే వాళ్ల మనోభావాలను దెబ్బ తీయకుండా వుండాలనేటటువంటి ఉద్దేశ్యం అందరం గుర్తుంచుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజే సుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, బడ్జెట్ మీద నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు సమర్పిస్తూ – ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ గౌ. మన్మోహన్‌సింగు గారు, సోనియా గాంధీ గారు 33 శాతం రిజర్వేషన్ కొరకు పార్లమెంటుకు పంపించాలని కోరుతూ రిజల్యూషన్ చేసినందుకు వారికి కూడా ధన్యవాదాలు అర్పిస్తున్నాను అధ్యక్షా.

2010-11 కి బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు, 16 సార్లు బడ్జెటును ప్రవేశ పెట్టిన మన ప్రియతమ ముఖ్య మంత్రి , కౌన్సిల్ సభ్యులైన శ్రీ రోశయ్య గారికి ధన్యవాదాలు అర్పిస్తూ, 16 సార్లు ఫైనాన్సు మినిస్టరుగా, మొట్ట

మొదటి సారిగా ముఖ్యమంత్రిగా బడ్జెటు ప్రవేశ పెట్టిన ఘనత దేశ చరిత్రలో వారికి దక్కింది. వారు మన సభ్యులు కావడం మనకెంతో గర్వకారణం. గతంలో జరిగిన కొన్ని పరిణామాల వల్ల, ప్రజా అభిమాన నాయకులు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు అకాల మృత్యువుకు గురయినపుడు, దేశం యావత్తు, రాష్ట్రం అంతా తల్లడిల్లింది. ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వారు ప్రజల మన్నలను పొంది, వారి గుండెల్లో గూడు కట్టుకున్నారు. వారు పోయిన తర్వాత ఆ పథకాల అమలు ఎలాగ అనే దిక్కు తోచని స్థితిలో వున్నపుడు మా గౌరవ యుపి ఛైర్‌పర్సన్ – రోశయ్య గారిని ముఖ్యమంత్రిగా చేయడం, వీరు అపార అనుభవంతో ఆ పథకాలకు ఎలాంటి విఘాతం లేకుండా ప్రపంచం తీవ్రమైన ఆర్థిక మాంద్యంతో తల్లడిల్లుతున్నా కూడా ఆ పథకాలన్నింటికీ కావలసిన బడ్జెటును కేటాయించినందుకు సభాముఖంగా వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను.

క్రీస్తుపూర్వం చంద్రగుప్తుడికి చాణుక్యుడు చక్కని సలహాలు చెప్పేవాడు అధ్యక్షా. అదే విధంగా దక్షిణ భారత దేశంలో నేను తెలుగు వల్లభుండ, తెలుగొకండ, దేశ భాషలందు తెలుగు లెస్స అని 500 సంవత్సరాల క్రితం కృష్ణదేవరాయలుకు తిమ్మరసు మంత్రిగా వున్నారు అధ్యక్షా. అదే విధంగా గతంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకి నిధులు వరదలుగా సమకూర్చి, పొదుపుగా చేసిన ఆర్థిక మంత్రిగా వీరున్నారు. కాని, ఆ చాణుక్యుడు రాజు కాలేకపోయాడు. తిమ్మరసూ రాజు కాలేకపోయాడు. కాని శ్రీ రోశయ్య గారు మాత్రం రాజయ్యారు. ముఖ్యమంత్రి కాగలిగారు. ఇది కాంగ్రెసు యొక్క విశిష్టత. దేశంలో కూడా ఇలాంటి అరుదైన అవకాశం ఆ రోజు ప్రధానిగా పి.వి. నరసింహారావు గారు ప్రధాన మంత్రిగా వుండగా వారికి ఆర్థిక మంత్రిగా వుండి, కేంబ్రిడ్జిలో చదివి, ఆక్స్‌ఫర్డులో ఎకనామిక్సులో నిష్ణాతులైన మన్మోహన్ సింగు గారు ఈ రోజు ప్రధాన మంత్రిగా రెండవ పర్యాయం చేయడం మన అదృష్టం. అపారమైన అనుభవం ఉన్న నాయకుల వల్ల ప్రజలకు ఎంత ఉపయోగం ఉంటుందో అనేది దేశంలో మన్మోహన్ సింగు గారి వల్ల, రాష్ట్రంలో రోశయ్య గారి వల్ల ప్రజలకు ప్రత్యక్షంగా తెలుస్తూ, ఎంతో ఉపయోగపడుతోంది అధ్యక్షా.

ఈ బడ్జెటులో పెద్దలు చాలా విషయాలు కూలంకషంగా చర్చించారు. వంద సంవత్సరాల క్రితం ' ఇంటర్నేషనల్ విమెన్ ఇయర్ ' చేసుకున్నాము. ఇప్పుడు వంద సంవత్సరాలు అయింది. కాబట్టి మాకు మాట్లాడేందుకు ఒక ఐదు నిమిషాలు అయినా ఇవ్వండి. నేను చెప్పేదేమిటంటే – ఈ సంక్షేమ కార్యక్రమాలలో ముఖ్యంగా పావలా వడ్డీకి రుణాలు, రాజశేఖర రెడ్డి గారు ఎక్కడా లేని విధంగా ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ, పెన్షనులు శాచ్యురేట్ పాయింట్ అనే కాన్సెప్ట్‌తో ఆయన చేపట్టిన పథకాలకు ఎలాంటి విఘాతం కలగకుండా బడ్జెటుకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు అర్పించుకుంటున్నాను అధ్యక్షా.

ముఖ్యమంత్రి గారు సెప్టెంబరు 3 న పదవిని చేపట్టేక, అక్టోబరు 2 న వరదలు రావడం – ఈ గ్రహణం పట్టిందంటే దేశానికి అన్ని పరిణామాలు ఒకేసారి వచ్చిన విపత్కర పరిస్థితులలో కూడా కర్నూలుతో బాటు 5 జిల్లాలకు వరదలు వచ్చినపుడు ఆయన సెక్రటేరియట్‌లో వుండి, ఎంతో సమర్థవంతంగా నివారణ చర్యలు చేపట్టేరు. యుపిఏ ఛైర్‌పర్సన్, మన్మోహన్ సింగు గారు కూడా వచ్చి, ఆ వరద ప్రాంతాలను సందర్శించి, వెయ్యి కోట్ల రూపాయలను తక్షణ సహాయం చేశారు. వారికి కూడా ధన్యవాదాలు.

సా.6.30

ఈ సభలో ఉన్నవారందరినీ ఉత్సవ విగ్రహాలుగా చూసేవారు. ఎమ్.ఎల్.సి. అంటే శైవాలయం అని, ఇక్కడ బూడిదతప్ప ఏమీ ఉండదనేవారు. ఎమ్.ఎల్.ఎ. వైష్ణవాలయాలని, నేతి ప్రసాదాలన్నీ వారికే అనేవారు. ముఖ్యమంత్రిగారు మా సభనుండి వచ్చిన గౌరవసభ్యులు కాబట్టి మాకు కూడా కోటి రూపాయలు ఇచ్చి, మా సభను కూడా వైష్ణవాలయంగా మార్చినందుకు ధన్యవాదాలు. రోశయ్యగారిని సాధారణంగా అందరు పొదుపరి అంటారు. ఆయన ఎంత పొదుపుగా ఉంటారో అంత ఉదారంగా ఉంటారని చెప్పటానికి ఉదాహరణ 39% ఫిట్‌మెంట్‌తో 12 లక్షలమంది ఉద్యోగులకు జీతభత్యాలు పెంచటమే నిదర్శనం. అదేవిధంగా ఎమ్.ఎల్.సి.లకు కూడా కోటి రూపాయలు ఇవ్వటం కూడా మరొక నిదర్శనం.

శ్రీ బి. లక్ష్మీనారాయణ: సొంతానికి అనుకుంటే బయట వాటా అడుగుతారు.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని: సొంతానికి అని ఎట్లా అనుకుంటాము? శాసనసభ్యులు ఎవరైనా ఆ డబ్బు సొంతానికి అని అనుకుంటే అది దురదృష్టకరం. రాజశేఖరరెడ్డిగారు వ్యవసాయానికి పెద్ద పీట వేశారు. పోలవరంను నేషనల్ ప్రాజెక్ట్‌గా తీసుకువచ్చారు. మార్చి నెలకు ఆ కార్యక్రమం పూర్తవుతుందని అంటున్నారు. దానికి కూడా సభాముఖంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మీరు 6 నెలల కాలంలో ఢిల్లీ పర్యటించి రైల్వే బడ్జెట్‌లో ఎక్కువ నిధులు రాష్ట్రానికి కేటాయించేట్లు ప్రయత్నం చేసినందుకు ధన్యవాదాలు. సబ్సిడీ విత్తనాలకు రూ.375 కోట్లు కేటాయించినందుకు, వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు రూ.3,028 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు. అదేవిధంగా దేశస్థాయిలో మన్మోహన్‌సింగ్‌గారు ఎన్.ఆర్.ఇ.జి.పి.ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. మా యువనాయకుడు రాహుల్‌గాంధీగారు కూడా ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ ఎన్.ఆర్.ఇ.జి.పి. క్రింద నిధులు వరదలాగా ప్రవహింపచేశారు. 2010-11 సంవత్సరానికి రూ.300 కోట్లు దీనికి కేటాయించారు. అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్‌లో పాలుపంచుకుంటున్న మహిళలకు పురుషులతోపాటు సమానంగా రూ.85.64 పైసలు ఇస్తామని చెప్పినందుకు నేను ఎంతో సంతోషిస్తున్నాను. మా కాంగ్రెస్ ప్రభుత్వంయొక్క గొప్పతనమేమంటే చెప్పింది చేస్తాం, చేసేదే చెబుతాం. అధిక ధరలు నెలకొని ఉన్న ఈ కాలంలో కూడా రూ.2 కిలో బియ్యం పథకానికి నిధుల ఆటంకం ఏమాత్రం లేకుండా దాదాపు రూ.3,000 కోట్లు ఇందుకొరకు కేటాయించి 2 కోట్ల 4 లక్షల కుటుంబాలకు సబ్సిడి ధరకు ప్రతినెల బియ్యం, గోధుమ, కందిపప్పు, పామాయిల్ అందించే కార్యక్రమం చేస్తున్నాము. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లోనైనా సమాజంలో ఉన్న పేదలకు, మరీ ముఖ్యంగా అట్టడుగు వర్గాలవారికి పథకాల ఫలాలు అందినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా ఉంటుంది. ఇది గాంధేయవాదం. ఆ అడుగుజాడల్లో నడుస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను.

రాజశేఖరరెడ్డిగారి సంక్షేమ పథకాలైన రూ.2 కిలో బియ్యం పథకం, ఇందిరమ్మ హౌసెస్, సాచ్యురేషన్ పాయింట్ లక్ష్యంగా పెట్టుకున్న పెన్షన్లు అమలుకు కట్టుబడి ఉన్నాము. ఈ సంవత్సరం 2010-11 సంవత్సరానికిగాను రూ.1932 కోట్లు వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పెన్షన్లు మొదలైనవి 71.58 లక్షలమందికి ఇస్తూనే దాంట్లో ప్రత్యేకంగా ఈ సంవత్సరం ఎయిడ్స్ పేషంట్స్‌ను కూడా ఇన్‌క్లూడ్ చేసినందుకు నేను ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను. ప్రతి ఒక్కరికీ పక్కా ఇళ్లు నిర్మించాలని, గుడిసెలేని ఆంధ్రప్రదేశ్‌ను చేయాలని స్వర్గీయ రాజశేఖరరెడ్డిగారు కన్న కలలను నిజం చేయటానికి ఈ 2010-11 బడ్జెట్‌లో ఎక్కువ మొత్తం నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు. Last, but not least అనే విధంగా మహిళా

సాధికారతకు పెద్దపీటవేశారు. దేశంలో ఇప్పటిదాకా స్వయంసహాయక బృందాలకు రూ.527.28 కోట్లు ప్రభుత్వం అందచేసింది. 2001-02 సంవత్సరాల్లో కేవలం రూ.197.70 కోట్లు మాత్రమే ఉండేది. 2008-09 సంవత్సరంనాటికి గణనీయంగా పెరిగి రూ.6,649.44 కోట్లకు పెరిగింది. ఈ ఘనత వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి, కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఇది 2015-16 సంవత్సరంనాటికి స్వయం సహాయక బృందంలోని ప్రతి ఆడపడచును లక్షాధికారిగా చేయటం నా ధ్యేయమని వారు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 2010-11లో రూ.200 కోట్లు కేటాయించినందుకు ఒక మహిళగా గర్వపడుతు అభినందిస్తున్నాను. దేశంలో ఎక్కడా లేనివిధంగా మరొక పథకం ప్రవేశపెట్టారు. వయసులో ఉన్నప్పుడు అందరినీ చూసి వృద్ధాప్యంలో చూసే నాథుడేలేని మహిళలకోసం, ఎవరూలేక నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు డాక్టర్ వైఎస్సార్ అభయహస్తం అనే పేరుతో 18 సంవత్సరాల వయసు పైబడిన స్వయం సహాయక బృందాలకు రూ.365 ఉంటే మ్యాచింగ్ గ్రాంట్‌గా సంవత్సరం నిండినవారికి రూ.500 కనీస పెన్షన్‌గా అందించటంద్వారా 41 లక్షలమందికి లబ్ది చేకూరుస్తున్నారు. 3 లక్షలమంది పెన్షన్‌దారులుకు రూ.15 కోట్లు, 2010-11లో రూ.220 కోట్లు శాంక్షన్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. సంక్షేమ పథకాల విషయానికి వస్తే ఎస్.సి., ఎస్.టి., ఇ.బి.సి.లకు ట్యూషన్ ఫీజ్ రీఇంబర్స్‌మెంట్ క్రింద 2010-11 సంవత్సరానికి రూ.536 కోట్లు కేటాయించారు. అన్నింటికన్నా ఆరోగ్యశ్రీ పథకంగురించి చెప్పుకోవాలి. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడిని తీసుకుని దేశంలో, in fact ప్రపంచంలోనే ఎక్కడా లేనట్లుగా ఆరోగ్యశ్రీ పథకానికి ఎలాంటి ముప్పులేకుండా ఇప్పటిదాకా రాష్ట్రంలో 5 లక్షల ఆపరేషన్లు అయ్యాయి. ఇది మేము ఒక్కరమే, కాంగ్రెస్‌వారము ఒక్కరమే, వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఒక్కరే, వారు చరిత్రలో చిరంజీవిగా ఉండే పథకం ఆరోగ్యశ్రీ. దీనికి ఈ బడ్జెట్‌లో కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రూ.928 కోట్లు కేటాయించిన ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి రోశయ్యగారికి దక్కింది. వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. 108, 104కు ఇంతపెద్ద బడ్జెట్ కేటాయించారు. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఈ పథకంద్వారా ఎంతోమంది లబ్దిపొందారు. గతంలో ధనికులు మాత్రమే ఖరీదైన ఆపరేషన్లు చేయించుకునే అవకాశం ఉండేది. ఇది డయాలసిస్‌కు కూడా వర్తింపచేయటం చాలా సంతోషకరం. అన్నింటికంటే ముఖ్యమైనదేమంటే పట్టణ ప్రాంతంలో ఉన్న డ్వాక్రా మహిళలను కూడా ఇందిరాక్రాంతి పథకంద్వారా దాదాపు 1,80,000 మంది స్వయంసహాయక బృందాలకు దాదాపు రూ.200 కోట్లు మంజూరుచేసినందుకు మనఃస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంత పెద్ద రూ.1,13,660 కోట్ల బడ్జెట్‌లో మహిళలకు కూడా, మా పెద్ద వాటా మాకు ఇచ్చినందుకు సభాముఖంగా మన ప్రియతమ ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియచేస్తున్నాను. భోజరాజు తన సభలో ఒకసారి సమావేశమై ఉన్నారు. ఎవరు స్వర్గానికి పోతారని ప్రశ్న వచ్చినప్పుడు, నేను పోతానని భోజరాజు అంటే నేను ఒక్కడనే పోతానని కాళిదాసు అన్నాడట. నేనే అనే అహంపోవాలి. ఇంత పెద్ద సభలో ఉండి, ఇంత చేసినప్పటికీ, ఎలాంటి తొణుకుపాటు లేకుండా ఇప్పటికీ తాను ముఖ్యమంత్రిననే అహంలేని ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉన్నారు. పేదల సేవకే నేను ఉన్నాను, వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆశయ సాధనకే నేను ఉన్నాను అని చెప్పారు. ఆయన ఆశయాలు ఎలా అమలవుతాయి, ఎవరు లోటు తీర్చగలరన్న అనుమానంలో ఉన్నవారి అనుమానాలన్నీ పటాపంచలు చేసినందుకు మన ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ డి.వి. సూర్యనారాయణరాజు (విశాఖపట్నం) : బడ్జెట్‌పైన ప్రసంగించేందుకు నాకు అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రోశయ్యగారి ఆధ్వర్యంలో 2010-11 సంవత్సరానికి బడ్జెట్ భారీగా రూ.1,13,660 కోట్లతో ప్రవేశపెట్టటం జరిగింది. ఆర్థికమాంద్యం తీవ్రంగా ఉన్నప్పటికీ,

రాజశేఖరరెడ్డిగారు చనిపోయిన తరువాత వారు ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అమలవుతాయా, లేదా అనుకుంటున్న తరుణంలో అన్ని పథకాలకు చక్కటి కేటాయింపులుచేసి ప్రజలలో మంచి నమ్మకాన్ని కలిగించిన వ్యక్తిగా ఈనాడు రోశయ్యగారు మిగిలిపోయారు. వ్యవసాయ, పశుసంపద, సాగునీరు, గ్రామీణ నీటిపారుదల, సాంఘిక భద్రతా పెన్షన్లు, గృహ నిర్మాణం, మహిళలకు ఇచ్చే పావలా వడ్డీ, సంక్షేమ, విద్య, వైద్య ఆరోగ్యం, పరిశ్రమలకు ఎంతో పెద్ద పీటవేసి ప్రతిదీ పరిగణనలోకి తీసుకుని ఈనాడు కేటాయింపులు చేసినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. విశాఖపట్నం సిటీకి రూ.450 కేటాయించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు. ఒక్క విషయాన్ని ముఖ్యమంత్రిగారికి తెలియచేయదలచుకున్నాను. సుజల స్రవంతి అనేది మా జిల్లాకు ఎక్కువగా ఉపయోగపడే ప్రాజెక్ట్. బడ్జెట్‌లో దానికి కొంచెం తక్కువగా నిధులు కేటాయించటం జరిగింది. దానికి కూడా పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గానికి సంబంధించి సాగి సూర్యనారాయణరాజు తాండవ ప్రాజెక్ట్‌కు రూ.9.98 కోట్లు కేటాయించటం జరిగింది. అక్కడ బకాయిలే రూ.5 కోట్లు ఉన్నాయి. ఇంకొక రూ.5 కోట్లతో ఈ సంవత్సరం అంతా పనులుచేయటం కష్టం అవుతుంది. న్యాయంగాచూస్తే అది ఆరవ నెల 2010లోనే పూర్తవ వలసిన ప్రాజెక్ట్. మా జిల్లాలో ఉన్న మొత్తం వ్యవసాయభూములు సాగులోకి రావటానికి అవకాశం ఉంటుంది కాబట్టి దానికి అదనంగా రూ5 కోట్లు లేక రూ.10 కోట్లు కేటాయించమని కోరుతున్నాను. ఒక మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తూ, ఈ బడ్జెట్‌ను బలపరుస్తూ, మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ శెలవుతీసుకుంటున్నాను.

సా. 6.40

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా, బడ్జట్‌పై మాట్లాడే అవకాశం కల్పించినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ రోజు సుదీర్ఘ రాజకీయ అనుభవం, సుమారు ఐదు దశాబ్దాల రాజకీయ అనుభవంతో పరిపాలన దక్షత, విజ్ఞత, అణుకువ, పారదర్శకత ఉన్న మన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ 2010-11 బడ్జట్ రూ.1,13,660 కోట్లు. ఇది బడా బడ్జట్ అయినా బహుభేషయిన బడ్జట్. బహు జనులను ఆకర్షింపచేసే బడ్జట్‌అని అభినందిస్తున్నాను. ఈ రోజు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి యావత్ ప్రపంచంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను చూస్తే యావత్ ప్రపంచ ఆర్థికమాంద్యంతో అతలాకుతలమయిన ఈ పరిస్థితిలో ఇంత పెద్ద బడ్జట్ రాష్ట్ర చరిత్రలో దేశ చరిత్రలో ప్రవేశపెట్టిన ఘనత రోశయ్యగారిదే. 16 సార్లు బడ్జట్ ప్రవేశపెట్టే అవకాశం కలిగి ఈ రోజు ముఖ్యమంత్రిగా మన రాష్ట్రానికి సేవలు అందించిన ముఖ్యమంత్రి రోశయ్యగారికి ప్రత్యేకమైన అభినందనలు తెలియచేస్తున్నాను.

2004వ సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పటికే ఆర్థిక వ్యవస్థ కుప్పకూలి పట్టాలు తప్పి ఉంటే, సదరు ఆర్థిక వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి ఆర్థిక శాఖామాత్యులు కోణిజేటి రోశయ్యగారు చేసిన కృషి ప్రత్యేకంగా అనిర్వచనీయమైనదని ఈ సందర్భంగా చెబుతున్నాను. 2004వ సంవత్సరానికి ముందు ఎంతో తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్నాము. 2004వ సంవత్సరం తరువాత వరుణదేవుడు కరుణించడం ద్వారా మంచి నాయకత్వ లక్షణాలు కలిగిన దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి నాయకత్వంలో 2004-08లో ప్రకృతి సహకరించడం ద్వారా ఈ రాష్ట్రంలో ఆదాయాలు ఊహించనంతగా పెరగడం జరిగింది. అది మన అదృష్టంగా భావిస్తున్నాము. 2004 నుండి 2008 వరకూ ఈ నాలుగు సంవత్సరాల ఆదాయాలు సరాసరి 19 శాతం పెరిగింది. దురదృష్టవశాత్తు 2008-09లో ఆదాయ వనరులు తగ్గడంవల్ల అది 10 శాతానికి తగ్గింది. 2009 ఏప్రెల్ నెల నుండి డిసెంబరు

నెల వరకూ 6.5 శాతానికి పడిపోవడం జరిగింది. గడచిన 9 నెలల్లో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక పరిస్థితి చూస్తే, అందరూ ఎంతో బెంబేలెత్తిన సమయంలో డా. రాజశేఖరరెడ్డిగారి మరణం, మరొక ప్రక్క రోశయ్యగారు ముఖ్యమంత్రిగా రావడం జరిగింది. ఆయన వచ్చిన తరువాత చూసినట్లయితే అనేక సమస్యలతో రాష్ట్రం అతలాకుతలం అయింది. మొక్కవోని ధైర్యంతో తనకున్న అపారమైన అనుభవంతో ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి కోణిజేటి రోశయ్యగారని గౌరవంగా చెప్పుకొనే పరిస్థితి వచ్చింది.

2009 సెప్టెంబరు, అక్టోబరులో వచ్చిన వరదల బీభత్సం వల్ల రాష్ట్రంలో సుమారు రూ12,800 కోట్ల నష్టం వాటిల్లింది. కృష్ణా నదికి వచ్చిన వరద 10,000 సంవత్సరాలకు ఒకసారి వచ్చే వరదలు ఈ రోజు రావడం ద్వారా 25,000 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యామ్ నుండి రావడం, నాగార్జునసాగర్ డ్యామ్ ద్వారా ప్రకాశం బ్యారేజుకి చేరడం, ఆ రోజు రాత్రి అంటే అక్టోబరు 2, 3,4వ తేదీల్లో రాష్ట్రం అంతా గజగజా వణికింది. శ్రీశైలం ప్రాజెక్ట్‌కి విఘాతం కలిగితే దాని ప్రభావం వల్ల నాగార్జునసాగర్, ప్రకాశం బ్యారేజుకి ఇబ్బంది కలిగే పరిస్థితి ఉండింది. ఆ సమయంలో ముఖ్యంగా, రోశయ్యగారు ఆ మూడు రోజులు సచివాలయంలో ఉండి ఈ అన్ని డిపార్ట్‌మెంటలను సమన్వయం చేయడం వల్ల అమోఘమైన సేవలు అందించారు. అందుకుగాను వారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంక్ నుండి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకోవడం, దానిని ఒక ప్రొడక్షన్ పర్పస్‌కి వినియోగించాలనే భావంతో ఉన్నారని మనవిచేస్తున్నాను. ఈనాడు ప్రపంచ బ్యాంక్ నుండి వస్తున్న నిధులలో రూ.3,165 కోట్లు ఈ రాష్ట్రంలో ఉన్న రహదార్ల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టబోతోంది. రూ.864 కోట్లు రాష్ట్రంలో ఉన్న మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టబోతోంది. రూ.1,670 కోట్లు మున్సిపాలిటీల అభివృద్ధికి ఖర్చు పెడుతోంది. రాబోయే రోజులలో ఇవన్నీ అభివృద్ధి చెందడానికి దోహదపడుతుంది.

దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి మదిలో మెదిలిన ఆలోచన ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన ఒక ఆలోచన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకము. ఇది నిరుపేదల పాలిట సంజీవని. నిరుపేదలకు ధీమాను కలిగించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకము. గడచిన సంవంత్సరం రూ.920 కోట్ల నిధులు కేటాయించాము. ఈ సంవత్సరం రూ.925 కోట్లు ఖర్చు పెట్టడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, బలహీనవర్గాలు ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వర్గాల వారికి నాణ్యమైన ఆరోగ్య రక్షణ కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకము ముందుకు సాగుతోంది. మన రాష్ట్రంలోనేకాదు., దేశం అంతా మన రాష్ట్రాన్ని చూసి గర్వించే విధంగా ప్రపంచ దేశాలు కొనియాడడం మన అదృష్టం. పరిశ్రమల మౌలిక సదుపాయాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న చర్యలు అమోఘమని చెప్పాలి.

ఏ రాష్ట్రం అయినా అభివృద్ధి చెందాలంటే మౌలిక సదుపాయాలు ఖచ్చితంగా కావాలి. ఈ రోజు 974 కి.మీ. దూరం ఉన్న తీర ప్రాంతం మనకు ఉంది. మన రాష్ట్రంలో ఇటువంటి ప్రాంతాలలో 603 చదరపు కిలోమీటర్లు కాకినాడ నుండి విశాఖపట్టణం వరకూ ఉన్న తీర ప్రాంతంలో పెట్రో కెమికల్‌కి సంబంధించిన పరిశ్రమలను తీసుకురావడానికి అనుకూలమైన మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితే రాబోయే రోజులలో లక్షలాది మందికి ఉపాధి, ఉద్యోగవకాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇతోధిక కార్యచరణ పథకం

రూపొందించింది. ఇది వస్తే, ఆ ప్రాంత వాసుల లక్షలాది మందికి ఎంతో దోహదకారిగా ఉంటుంది. దీనికిగాను ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం ఎక్కువ శ్రద్ధ వహిస్తోంది. విద్య మనిషి సాధికారత కోసం ఎంతో దోహద పడుతుంది. ఈనాడు మన రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి వరకు విద్యార్థులందరికి మధ్యాహ్న భోజన పథకం పెట్టడం ద్వారా వారి అటెండెన్స్‌ని పెంచడం వల్ల విద్యార్థులను పాఠశాలలకు రప్పించడానికి ఎంతో చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోంది. కోట్లాది రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతోంది. అందులో తప్పులు లేవని అనడం లేదు. తప్పులకు సంబంధించి ఈ విషయంలో శ్రద్ధ వహించి ఎక్కడయితే లూప్‌హోల్స్ ఉన్నాయో వాటిని సరిదిద్దడానికి మంత్రులందరూ ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. వాటిని సరిచేయడం మంత్రులు బాధ్యతగా స్వీకరించాలని కూడా కోరుతున్నాను. ఆరోగ్యశ్రీకి సంబంధించి ఈ రోజు కులమత ప్రాంతీయ విబేధాలు లేకుండా, ఈఎంఆర్ఐ 108, హెచ్ఎంఆర్ఐ 104 సర్వీసులు అందరికీ తెలిసినవే. మారుమూల ప్రాంత వాసులు కూడా ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో ప్రభుత్వాన్ని ప్రశంసించాలి.

ఈ రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుదల, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. వ్యవసాయ రంగాన్ని చూసినట్లయితే, 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత సుమారుగా రూ.1,250 కోట్లు రుణ మాఫీ చేసింది. ప్రభుత్వమే ఉచిత విద్యుత్‌కు రూ.27 లక్షలు పంపుసెట్లకు సంబంధించి ఈరోజు ఇస్తోంది. ఆ ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది. యూనిట్ ఛార్జీని రూ.8 నుండి రూ.10 వరకు ఖర్చు పెట్టడానికి రైతాంగాన్ని రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ తీసుకొంటోందని అనడానికి మనమే నిదర్శనము. రైతాంగానికి పావలా వడ్డీ రుణం ద్వారా వారి అభివృద్ధికి, వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇతోధికంగా శ్రమిస్తోంది. 2004వ సంవత్సరంలో వరి మద్దతు ధర రూ.540 ఉంటే ఈ రోజు రెట్టింపు అయింది. 100 శాతం మద్దతు ధర పెంచిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది.

సా.6.50

అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ, సాగునీటి రంగాన్ని కూడా అదే విధంగా ముందుకు తీసుకువెళ్లుతుందనే మాటను మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి నీటి బిందువు కూడా సద్వినియోగం కావాలని స్వర్గీయ రాజశేఖర రెడ్డి గారు కలలు కన్నారు. తద్వారా రాష్ట్రంలో లక్షలాది ఎకరాలు పచ్చదనంతో ఉండాలని ఆకాంక్షించిన వ్యక్తి శ్రీ రాజశేఖర రెడ్డి గారు. ఆయన కన్న కలలను తు.చ తప్పకుండా అమలు చేస్తామని మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి రోశయ్య గారు ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన తరువాత నుండి ఈనాటికి వరకుకూడా చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో, 86 ప్రాజెక్టులను నిర్మాణం చేయడం ద్వారా, 98.46లక్షల ఎకరాలకు అదనపు సాగునీటిని అందించడం ద్వారా, 22.26లక్షల ఎకరాలను స్థిరీకరణ చేయడం ద్వారా రాష్ట్రంలో సుమారుగా 1.20కోట్ల ఎకరాలకు అదనపు నీటి సౌకర్యాన్ని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. దీనికి సుమారుగా రూ.1.50లక్షల కోట్లు ఖర్చుపెట్టడానికి కూడా ప్రణాళికలో పెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌లో నీటిపారుదల రంగానికి రూ.15011కోట్లు మాత్రమే కేటాయించారనీ ఇది గత సంవత్సరం కంటే తక్కువగా ఉందని కొంతమంది సభ్యులు వెలిబుచ్చిన మాట వాస్తవం. గత సంవత్సరం రూ.15800కోట్లు కేటాయించి ఇప్పుడు రూ.15011 కోట్లకే పరిమితమయ్యారని కొందరు సభ్యులు చెప్పడం కూడా జరిగింది. ఈనాడు పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల

లాంటి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించడంలోను, కేంద్రం నుండి వచ్చే **ఏఐబీపీ,** భారత్ నిర్మాణ్ ద్వారా వచ్చేటటువంటి అనేక నిధులను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందని తెలియచేస్తున్నాను. అదే విధంగా, ఈమధ్య ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రిని కలిసి పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా కేంద్రం ప్రకటించాలని ప్రత్యేకంగా కోరినప్పుడు అక్కడ మేము కూడా ఉండడం అదృష్టంగా భావిస్తున్నాం. ఇటువంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో హరితాంధ్రప్రదేశ్ దిశగా తీసుకువెళ్లుతున్న ఈ తరుణంలో ఒకే ఒక విషయాన్ని చెప్పి ముగిస్తాను.

అధ్యక్షా,సంక్షేమ రంగానికి ప్రభుత్వం ఈనాడు అనేక వేల కోట్ల రూపాయలను కేటాయిస్తుంది. 1999-2004 సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల కాలంలో సాంఘిక సంక్షేమానికి అప్పటి ప్రభుత్వం రూ.3051కోట్లు కేటాయిస్తే, 2004 నుండి 2009 సంవత్సరం వరకు రూ.8984కోట్లు కేటాయించడం జరిగింది. The increase is three fourth. సాంఘిక సంక్షేమానికి బడ్జెట్‌లో మూడు రెట్లు పెంచడం ద్వారా దాని మీద ప్రభుత్వానికి ఉన్నటువంటి ప్రేమాభిమానాలు తేటతెల్లమవుతున్నాయి. అదే విధంగా , సాంఘిక సంక్షేమ హాస్టళ్లను చూచినట్లయితే, రాష్ట్ర ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాల కాలంలో 46 క్రొత్త ప్రీ-మెట్రిక్ హాస్టళ్లను ప్రారంభించడం జరిగిందని తెలియచేస్తున్నాను. పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి హాస్టళ్లకు ఇచ్చే మెస్ ఛార్జీలను కూడా 2006-07 సంవత్సరానికి 25 శాతం పెంచితే, 2008-09 సంవత్సరానికి 40 శాతానికి పెంచడం ద్వారా సంక్షేమ హాస్టళ్లలో ఉన్నటువంటి పిల్లల జీవన ప్రమాణాలు పెరగడానికి ప్రభుత్వం మరింత దోహదపడుతూ ముందుకు వెళ్లుతున్నదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే విధంగా, సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు కేటాయించిన వివరాలను చూస్తే , గత ప్రభుత్వం సాలీనా కోటి రూపాయలు మాత్రమే కేటాయించే పరిస్థితి ఉంటే, గడచిన మూడు సంవత్సరాలలో దీనిని రూ.98.25కోట్లకు పెంచడం ద్వారా బడ్జెట్‌లో ఎంత కేటాయించామనే విషయాన్ని తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలు, వికలాంగులకు ఇస్తున్న ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చు పెడుతుందో సభ్యులకు తెలియంది కాదు. ముఖ్యంగా, సుమారు రూ.376కోట్లతో 38 రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు దయతో ఈరోజే శాంక్షన్ చేయడమనేది అభినందనీయమని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులైన ఎం.బీ.ఏ., ఎం.సి.ఏ.,ఎం.టెక్., లాంటి కోర్సులలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీలకు ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ కోసం రూ.167కోట్లు శాంక్షన్ చేయడ మనేది ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. అదే విధంగా, వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇస్తున్నటువంటి పెన్షన్లు రూ.1932కోట్లు. భర్త చనిపోయి ఎవరి పంచన ఉండాలో తెలియని దయనీయమైన పరిస్థితులలో ఉన్న వితంతవులకు, పిల్లల ఆదరణ లేక ఎవ్వరూ చూడనటువంటి పరిస్థితులలో ఉన్న వృద్ధులకు, అదే విధంగా ఎవరి బాసట లేని వికలాంగులకు ప్రతి నెల ఒకటవ తేదీనే పెన్షన్లు ఇవ్వడం ద్వారా వారి ఆర్థిక పరిపుష్టికి, కాస్త ధైర్యాన్ని ఇవ్వడానికి దోహదపడుతుందనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అదే విధంగా, ఈ సంవత్సరం నుండి ఏయిడ్స్ వ్యాధి గ్రస్తులకు కూడా పెన్షన్లు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి వీరిపై ఉన్నటువంటి అపారమైన ప్రేమాభిమానాలు తేటతెల్లమవుతున్నాయనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ బడ్జెట్ పేదల బడ్జెట్ అని, బడుగుల బడ్జెట్ అని, బహు బేష్ అయిన బడ్జెట్ అని మరొకసారి ప్రసంశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ప్రసంగం అవసరం లేదు. సభ్యులు సూచనలు చేస్తే చాలు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మా పార్టీ తరఫున ఒక్కరికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. రాజేంద్ర ప్రసాదు గారు మాట్లాడతానని పేరు ఇచ్చినా అవకాశం ఇవ్వడం లేదు.

MR. CHAIRMAN: I am trying my level best to cover all the Members.

Sri Dadi Veerabhadra Rao : Thank you Sir.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, స్మాల్ సబ్‌మిషన్. మీ ద్వారా గవర్నమెంట్ అటెన్షన్‌ను కోరుతున్నాను. ఎందుకంటే, పద్మరాజుగారిలాంటి వాళ్లు చాలా హుషారుగా మాట్లాడుతున్నారు. We are very happy.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వరరావు గారూ, మీరు ఇన్‌స్పైర్ అయినట్లున్నారు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఇన్‌స్పైర్ అయ్యాను. ఎందుకంటే, ప్రజల ఆమోదంతోనే రెండవసారి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. 2004 వ సంవత్సరంలో చేసిన వాగ్దానాలలో కొన్నింటిని నెరవేర్చడం వల్ల 2009 వ సంవత్సరంలో మరల అధికారంలోకి వచ్చింది. దీని వల్ల మాకేమీ అభ్యంతరం లేదు. ఈరోజు రాష్ట్రం ప్రత్యేక పరిస్థితులలో ఉంది. రోశయ్యగారిని అభినందిస్తే అందరికంటే ఎక్కువగా సంతోషించేది మనమే. ఎక్కువసార్లు పొగుడుతూ ఉంటే నష్టం జరుగుతుందనే అభిప్రాయం అప్పుడప్పుడు కలుగుతోంది. వీళ్లు ఏమిటి మరీ ఇంత ఉత్సాహంగా ఉన్నారని ఆయన అనుకోవచ్చు.

(నవ్వులు)

రోశయ్య గారు తన 85 సంవత్సరాల జీవితంలో కావలసినన్ని అనుభవాలు సంపాదించారు. పొగిడిన వాళ్లు, అవమానపరచిన వాళ్లు ఉన్నారు. అన్నీ ఆయనకు అనుభవాలే. మాకు తెలుసు కాబట్టి మేమేమి అటు, ఇటు అయ్యే సమస్య లేదు. విషయం ఏమిటంటే.. తెలంగాణ ప్రాంతంలో ప్రాణహిత-చేవెళ్ల ఉంది. ఆంధ్ర ప్రాంతంలో పోలవరం ఉంది. పోలవరం సముద్రమట్టానికి చాలా దిగువన దగ్గరగా ఉంది. ప్రాణహిత-చేవెళ్ల సముద్రమట్టానికి సుమారు 645 మీటర్ల ఎత్తున ఉంది. దానికి, దీనికి ఈక్వేట్ చేసి నిధులిస్తామంటే అయ్యేపని కాదు. గతంలో రోశయ్య గారికి కూడా ఈ విషయాన్ని చెప్పితే ఆయన కూడా ఆన్సర్ చేశారు. కాబట్టి పెట్టుబడులు పెట్టేటప్పుడు కొద్దిగా ఆలోచన చేసి ప్రాధాన్యతా క్రమంలో ఏవి తొందరగా అవుతాయో వాటిని తీసుకున్నారు. ఇప్పుడు చాలా ప్రాజెక్టులను తీసుకుంటున్నారు. డబ్బు ఖర్చు పెట్టేటప్పుడు ప్రాధాన్యతను ఇచ్చి ప్రతి అంగుళానికి నీరు వచ్చే విధంగా చేయండి. ప్రభుత్వం చేసే ప్రతి పని నెరవేరాలని మనసా, వాచా కోరుకునే వాళ్లం కాబట్టి ఆ రకమైన ఆలోచనలు చేయాలని కోరుకుంటున్నాం. ప్రాధాన్యతా క్రమంలో ఎగువన ఉన్నటువంటి పరివాహక ప్రాంతాలను కాస్త జాగ్రతగా చూచుకోవాలని కోరుతున్నాను. అది,ఇది సమానమే అంటే కుదరదు. యూపీఏ ప్రభుత్వంలో రోశయ్యగారికి మంచి పలుకుబడి కూడా ఉంది. యూపీఏ ప్రభుత్వానికి కూడా రోశయ్య గారు కష్టపడి పనిచేస్తున్నారనే అభిప్రాయం ఉంది కాబట్టి మరింత డబ్బును తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాం. పోలవరాన్ని, ప్రాణహిత-చేవెళ్లను జాతీయ ప్రాజెక్టులంటున్నారు కాబట్టి త్వరగా నిధులు తెప్పించుకోవాలని కోరుకుంటున్నాను. దానికితోడు వేరే వాటిని కలిపే విషయంలో

ఎక్కువ ఆశకు పోతే నష్టం జరిగే ప్రమాదం ఉంది. ఆచరణయోగ్యమయ్యే ఆలోచనలు చేయండి. తప్పకుండా విజయాన్ని సాధిస్తారని అశిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఎవ్వరు మాట్లాడినా ప్రభుత్వానికి సూచనలు చేయండి. ఎక్కువ సేపు స్పీచ్ వద్దు. Already two and half hours అయింది.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : అలాగే అధ్యక్షా. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆర్థిక మాంద్యం, రాజకీయ అనిశ్చితి, అనావృష్టి, వరదలు, వర్షాలు ఉన్న సందర్భంలో రూ.113675కోట్లతో ప్రతిపాదించిన ఈ బడ్జెట్ చాలా సాహసోపేతమైందని తెలియచేస్తున్నాను. దివంగత డా.వై.యస్.రాజశేఖర రెడ్డి గారి ఆశయాలైన వెల్ఫేర్ స్కీంలు కొనసాగించాలనే కృతనిశ్చయంతో సాగుతున్న వెల్ఫేర్ బడ్జెట్ ఇది. చాలా భారీ ప్రతిపాదనలతో సాగిన బడ్జెట్ ఇది. రెవెన్యూ సర్‌ప్లస్‌గా రూ.3548కోట్లు చూపించడం చాలా అభినందించాల్సిన విషయం. సునిశితమైన క్రమశిక్షణ కలిగి, ప్రణాళికా బద్ధంగా, సమర్ధవంతంగా పనిచేసే ప్రభుత్వం తీరువల్ల ఇది సాధ్యమైందని తెలియచేస్తున్నాను. దీని వల్ల సమీప భవిష్యత్తులో నిధుల కొరత ఉంటుందని కొందరు సభ్యులంటున్న మాట వాస్తవం కాదు. ఈ భారీ బడ్జెట్ వల్ల ఫండ్స్ క్రంచ్ తాలూకు ప్రాబ్లమ్ ఉండదు కాబట్టి దివంగత రాజశేఖర రెడ్డి గారు ప్రారంభించిన వెల్ఫేర్ స్కీంలను కొనసాగించడానికి వీలవుతుంది. ఈ స్కీంలన్నీ కొనసాగవనే ఆందోళన అనవసరం. అంతేకాక, బడ్జెట్‌లో 65 శాతం నిధులను అంటే సుమారు రూ.73347కోట్లు ప్రణాళికేతర ఖర్చు క్రింద చూపించడం జరిగింది. దీనిలో అధిక భాగం అంటే 27 శాతం ఉద్యోగుల జీతభత్యాలకు వెచ్చిండడం జరుగుతుంది. ఇది కూడా చాలా అవసరం.

రా. 7.00

పిఆర్‌సి ఇంపాక్ట్ వల్ల కూడా నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ పెంచవలసిన అవసరం ఏర్పడింది. తరువాత, మౌలిక వసతుల కల్పనకోసం సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కోసం ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నది. ముఖ్యంగా వ్యవసాయం, నీటిపారుదల రంగాలలో ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టుల కొనసాగింపే ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. అంతేకాకుండా – పారిశ్రామికాభివృద్ధికి 103 SPECIAL ECONOMIC ZONES (SEZs) విశాఖ, విజయవాడ, కాకినాడ, తిరుపతి, కడప ప్రాంతాలలో ఐటి ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ కోసం, ఆంధ్రా గ్యాస్ కార్పొరేషన్ ఏర్పాటు, రూ. 600కోట్లతో మన్నవరం ప్రాజెక్టు, ప్రైవేటు పబ్లిక్ సెక్టారులలో ఎయిర్‌పోర్టులు, సీపోర్టుల నిర్మాణం, 13,612 మెగావాట్ల సామర్థ్యం గల పవర్ ప్రాజెక్టుల స్థాపనకోసం కృషి చేయడం, మూడువేల కోట్లరూపాయలతో వరల్డ్ బ్యాంకు సహకారంతో రోడ్ల అభివృద్ధి కోసం కృషి, రాజమండ్రి వద్ద రోడ్డు, రైల్ బ్రిడ్జి వీటన్నింటి ద్వారా ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అవకాశమేర్పడుతుంది.

అంతేకాకుండా మౌలిక వసతులు, సాంఘిక సంక్షేమంలో కూడా బడ్జెట్‌లో పెద్దపీట వేశారు. డా. వై.యస్. రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి సాంఘిక సంక్షేమ , బిసి సంక్షేమ పథకాలను ప్రస్తుతం కూడా కొనసాగించడం, గ్రామీణ త్రాగునీటి సరఫరాలు, గృహహింసను అరికట్టడానికి అధికారులను నియమించాలనే నిర్ణయం, డ్రాపవుట్స్ ను నివారించేందుకు రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ , ఎస్టీలకోసం రాజీవ్ గిరిబాల రక్షా పథకం, బిసి స్టడీ సర్కిల్స్ స్థాపన, ఎయిడ్ వ్యాధిగ్రస్తులకు పెన్షన్ వంటి కార్యక్రమాలు ద్వారా ఆర్థికాభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండు కళ్లగా రెండింటికీ సమాన ప్రాధాన్యతనిచ్చి రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలవారికోసం, రైతులకోసం , మహిళలకోసం సమానమైన ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. మహిళా స్వయం

సహాయక బృందాల కోసం రూ. 200 కోట్లు కేటాయించడం జరిగింది. ఇది ముఖ్యంగా బిపిఎల్ ఫ్యామిలీలకు మాత్రమే వర్తిస్తుంది. కానీ, ఎక్కువగా ఈ మధ్యకాలంలో మధ్యతరగతి మహిళలకు కూడా ఆ దిశలోనే SHGs ప్రారంభించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఆ దిశగా కూడా ఆలోచిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . వైయస్సార్ "అభయ హస్తం" కూడా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికోసం వర్తింపచేశారు. దీనిని మధ్యతరగతి మహిళలకు కూడా వర్తింపచేస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను. దాదాపు అన్ని శాఖలకు బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. అన్ని శాఖలలో మహిళలకు 30, 40 శాతం నిధులు కేటాయిస్తే బాగుంటుంది.

ఈ మధ్యన ఒక ప్రాంతం అభివృద్ధి చెందింది, మరో ప్రాంతం అభివృద్ధి చెందలేదనే అపోహ ప్రజలలో కలిగింది. అన్ని ప్రాంతాలలో జరిగినటువంటి అభివృద్ధిపై, అలోకేషన్ ఆఫ్ బడ్జెట్ మీద ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటిస్తే ఇటువంటి అపోహలు తొలగిపోతాయని నేను అభిప్రాయపడుతున్నాను.

ఎమ్ఎల్ఏలతోపాటు ఎమ్ఎల్సీలకు కూడా నియోజకవర్గ అభివృద్ధి నిధులను Rs. 1.00 crore per annum కేటాయించారు. దానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

వరదలవల్ల రూ.12,800కోట్లు నష్టం వాటిల్లింది. అనావృష్టి వల్ల రూ. 40 లక్షల మెట్రిక్ టన్నుల ఫుడ్ ప్రొడక్షన్ తగ్గిపోయింది. ప్రస్తుతం మన రాష్ట్రంలో నెలకొని ఉన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితుల వల్ల రవాణా సంస్థకు రూ. 120కోట్ల నష్టం వాటిల్లింది. ఇటువంటి ఆర్థికమాంద్య పరిస్థితులలోకూడా ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత మన రోశయ్యగారిది. మన లక్ష్యాలకు అందుబాటులో కేటాయింపులు చేసి, అన్ని రంగాలవారి, ప్రాంతాలవారి అభివృద్ధికోసం సమానంగా కేటాయింపులు చేసి మంచి బడ్జెట్ను ప్రతిపాదించిన ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రి అయిన రోశయ్యగారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ ఈ భారీ బడ్జెటును స్వాగతిస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : రోశయ్యగారు ముఖ్యమంత్రి హోదాలో ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెట్ను మహా బడ్జెట్గా అభివర్ణించారు, నిజమే. Rs. 1,13,660 కోట్ల రూపాయల బడ్జెట్ను ప్రవేశపెట్టినందుకు గౌరవనీయులైన పెద్దలు రోశయ్యగారిని అభినందిస్తున్నాను.

గౌరవనీయులైన పెద్దలు రోశయ్యగారు ప్రప్రథమంగా ముఖ్యమంత్రి అయిన తరువాత బడ్జెట్ ప్రవేశపెట్టారు, ఎలా ఉంటుందా అని ఇంటికి తీసుకువెళ్లి పుస్తకాలను చూశాను. అయితే, అందులో కొంచెం లోటుపాట్లు కనబడుతున్నాయి. జలయజ్ఞానికి 2009-10 సంవత్సరంలో Rs. 17,811కోట్లు కేటాయించగా, రివైజ్డ్ ఎస్టిమేట్స్ రూ. 15,432కోట్లు. అందులో ఇప్పటివరకు Rs. 8,000 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టడం జరిగింది. ఇంకా రూ.7,000కోట్లు అలాగే బకాయిలుగా ఉన్నాయి. ఈ సంవత్సరం 2010-11లో రూ. 15,011కోట్ల రూపాయలు కేటాయించారు. ఇందులో తుంగభద్ర, చిన ఆయకట్టు ఇటువంటి ఖర్చుల నిమిత్తం రు. 2,500కోట్లు చూపించడం జరిగింది. వీటిలో ఇప్పటివరకు జరిగిన పనులలో ఏడువేల కోట్ల రూపాయలు బకాయి ఉన్నది. వాటిని తీసివేస్తే రాబోయే సంవత్సరానికి రూ. 5,500 కోట్ల రూపాయలు మాత్రమే ఈ జలయజ్ఞానికి కేటాయించినట్లు కనబడుతున్నది. ఈ రాష్ట్రంలో 86 ప్రాజెక్టులను చేపట్టిన నేపథ్యంలో ఈ జలయజ్ఞాన్ని 2014 సం.కు పూర్తిచెయ్యాలంటే ఈ దిశలో వెడితే ఎప్పటికవుతుంది? కనీసం

మాపిల్లలు, మనవళ్ల తరానికన్నా పూర్తవుతుందా? ఎస్కలేషన్ ఛార్జెస్, ఎస్ఎస్ఆర్ రేట్లు పెరిగితే ఈ రెండు లక్షల కోట్ల పైన పదిశాతం పెరిగితే ప్రతి సంవత్సరం ఇరవైవేల కోట్ల రూపాయలు అదనంగా పెరుగుతూ వెడుతుంది. ఇలా అయితే, కొసరే మనం పెట్టలేకపోతే అసలు విషయానికి ఎలా నిధులు సరిపోతాయి? ఈ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయి? మనం ఎవరిని మోసం చెయ్యదలచాము? జలయజ్ఞం పేరుతో ఈ ప్రజలను ఎక్కడికి తీసుకువెడుతున్నాము? వీటన్నింటిని జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం ఉంది.

జలయజ్ఞం విషయంలో హడావుడి ఎక్కువగా ఉంటోంది. అసలు పని తక్కువగా ఉంటోంది. పెద్దలు రోశయ్యగారు అనుభవజ్ఞులు కాబట్టి ఆలోచించాలి. ఎందుకంటే 2006వ సంవత్సరంలో ఒకసారి రోశయ్యగారు ఒక మీటింగ్ నిమిత్తం ట్రైన్‌లో భీమవరం వెడుతుంటే మాకు ఆ విషయం తెలిసి నమస్కారం చేసుకుందామని వారి దగ్గరకు వెళ్లాము. అప్పుడు వారు, అసలు ఈ బడ్జెటు, ఈ ఆర్థిక పరిస్థితులలో మన రాష్ట్రం ఎటు వెడుతోంది, మేము భవిష్యత్తు తరాలకు ఏమి ఇవ్వగలుగుతున్నామని చెబితే మాకు చాలా బాధకలిగింది. కాబట్టి, గ్రౌండ్ రియాలిటీస్ తెలిసినటువంటి పెద్దలు రోశయ్యగారు ఉండగా ఇటువంటి బడ్జెటులతో ఎప్పుడు ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయి, మనం ప్రజలకు ఏమి చెబుతున్నాము, వాస్తవం ఏమిటనేది దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మనం ఇంత హడావుడి చేస్తుంటే కర్నాటక 55 ప్రాజెక్టులు పూర్తిచేసుకునే దశకు వచ్చింది. మహారాష్ట్ర 14 ప్రాజెక్టులు పూర్తి చేసుకునే దశకు వచ్చింది. చాలా నిశ్శబ్దంగా వాళ్ల పని వాళ్లు పూర్తి చేసుకుంటున్నారు. ప్రాజెక్టులు పూర్తి చేయడం ఒక ఎత్తైతే, ఇప్పటివరకు జరిగినటువంటి జలయజ్ఞంలో యాభైవేల కోట్ల రూపాయలు ఖర్చు పెడితే అందులో 19,96,000 ఎకరాలకు నూతన ఆయకట్టుని ఏర్పాటు చేశామని చెబుతున్నారు.

రా. 7.10

ఈ విషయంలో ప్రభుత్వం ఇచ్చే లెక్కలు ఎంత అన్యాయంగా ఉన్నాయంటే, జనవరి 26న గవర్నర్‌గారు ప్రసంగిస్తూ, 17,74,000 ఎకరాలకు నూతన ఆయకట్టుని మా ప్రభుత్వం 2004 – 2009 వరకు ఏర్పాటు చేసిందని చెప్పారు. ఫిబ్రవరి 15వ తేదీన గవర్నరు గారు ఉభయసభలనుద్దేశించి మాట్లాడుతూ, 19,96,000 ఎకరాలకు నూతన ఆయకట్టును ఏర్పాటు చేశామన్నారు. జనవరి 26 నుంచి ఫిబ్రవరి 15 లోపు ఈ 20 రోజుల్లో రెండు లక్షల ఎకరాలకు హఠాత్తుగా ఆయకట్టు ఎలా పెరిగిపోయింది? ఎలా వచ్చేసిందనే విషయాన్ని దయచేసి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా స్థిరీకరించిన ఆయకట్టు 3,08,000 ఎకరాలు అన్నారు. అలాగే ఫిబ్రవరి 20వ తేదీన రోశయ్యగారు బడ్జెటును ప్రవేశపెడుతూ, 19,76,000 ఎకరాలకు మాత్రమే నీళ్లు ఇచ్చామని చెప్పడం జరిగింది. గవర్నరు గారు 19,96,000 అంటే ఫిబ్రవరి 20 వ తారీఖు వచ్చేటప్పటికి రోశయ్య గారు 19,76,000 అంటున్నారండీ. అంటే సుమారుగా 20,000 ఎకరాలు ఈ షార్ట్ పిరియడ్‌లోనే ఎందుకు తగ్గిపోయినాయి. ఈ రకంగా ఇష్టం వచ్చినట్లు పెంచుకుంటూ, తగ్గించుకుంటూ వస్తుంటే, ఈ లెక్కలను ప్రజలు నమ్మాలా, లేదా? వాస్తవం ఎక్కడ ఉంది? ఈ వాస్తవాలన్నీ ఇలా ఉంటే, స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్ 2009లో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పుస్తకం పేజీ నెం.192లో 2000–2001వ సంవత్సరంలో 16,49,387 హెక్టార్ల ఆయకట్టుని అప్పటివరకూ పూర్తి చేశామని చెప్పారు. అదే 2008–09కి వచ్చేసరికి 16,69,447 హెక్టార్ల భూమికి మాత్రమే నూతన ఆయకట్టు పెరిగిందని చెప్పారు. అంటే కేవలం 20,000 హెక్టార్లకు మాత్రమే ఈ 10 సంవత్సరాలలో నూతనంగా ఆయకట్టు పెరిగిందని రాష్ట్ర ప్రభుత్వమే చెబుతోంది. ఇవన్నీ నేను చెప్పేవి కావు. అంటే 20,000 హెక్టార్లు అంటే, కేవలం 50,000 ఎకరాలకు మాత్రమే ఈ జలయజ్ఞంలో కానీ, మరే రకంగానైనా నూతనంగా ఆయకట్టు వచ్చినట్లు స్పష్టమవుతోంది. దీనివలన ఒక్కొక్క

ఎకరానికి కోటి రూపాయలు ఖర్చు పెట్టినట్లుగా కనపడుతోంది. పేజీ నెం. 192లో ఉన్నాయి, కావాలంటే వాస్తవాలను పరిశీలించుకోండి. నేను ప్రభుత్వం ఇచ్చిన లెక్కలనే చెబుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, దీనిపై ఒక సభా సంఘాన్ని ఏర్పాటు చెయ్యండి. ఏ ప్రాజెక్టు క్రింద క్రొత్తగా ఎంత ఆయకట్టు వచ్చింది. అలాగే ప్రాజెక్టుల వారీగా వివరాలు ఇవ్వమనండి. ఏ ప్రాజెక్టు క్రింద, ఎన్ని ఎకరాలు, ఏ గ్రామంలో నూతనంగా ఆయకట్టుని సృష్టించారో...

(అంతరాయం)

అయ్యా! మంత్రులు మీరు ఆగండి... మీ కంటే పెద్దలు, అనుభవజ్ఞులు, గౌరవనీయులు, విజ్ఞులు, ముఖ్యమంత్రిగారు ఉన్నారు. 17,74,000 గవర్నర్‌గారు చెప్పినటువంటి లెక్క ఎక్కడ? 19,96,000 ముఖ్యమంత్రిగారు చెప్పినటువంటి లెక్కలు ఎక్కడ? ఈ లెక్కలకు మీరు ఏమి జవాబు చెప్తారు? వాటిని చెప్పకుండా మీరు ఎక్కడెక్కడికో ఎందుకు వెడతారు.

(అంతరాయం)

అధ్యక్షా, రూ.1,13,660 కోట్లు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తున్నాము. కానీ ఇది చూస్తే, పేరు గొప్ప, ఊరు దిబ్బ బడ్జెట్‌లాగా ఉంది. దీని గురించి ఏ రకంగా పొగడమంటారు? కేటాయింపులు జరుగుతున్నాయి కానీ, ఖర్చులు జరగడం లేదు. గతంలోనూ, గత బడ్జెట్‌లోనూ ఇటువంటి హామీలను చాలా ఇచ్చారు...

(అంతరాయం)

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : (మైకు లేదు) 2004కి ముందు ఎన్ని ప్రాజెక్టులు కట్టారు మీరు? అది చెప్పండి...

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : నేను ఎక్కడా విమర్శించడం లేదు. ఉన్న వాస్తవాలను చెపుతుంటే, మీరు ఏవో మాటలు చెప్పి రోశయ్యగారి మనసుని మార్చకండి. ఆయన చాలా మంచి వారు, విజ్ఞులు, అనుభవజ్ఞులు, మీరు చెడగొట్టవద్దు. అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి.లను టాటా బిర్లాలను చేస్తామన్నారు. ఏది? ఒక టాటాని, ఒక బిర్లాని ఎస్.సి., ఎస్.టి.లలో చూపించమనండి. అదే రకంగా కోటి మంది మహిళలను లక్షాధికారులను చేస్తామన్నారు? ఏది? ఒక మహిళను లక్షాధికారిని చేశామని చూపెట్టమనండి అధ్యక్షా.

(అంతరాయం)

అధ్యక్షా, కోటి ఎకరాలకు సాగు నీరు ఇస్తామన్నారు? ఎక్కడ? ఎన్ని ఎకరాలకు ఇచ్చారు? ఇక్కడ చూస్తుంటే, 50,000 ఎకరాలే కనపడుతున్నాయి. అదే విధంగా పశుక్రాంతిలో కోటి పశువులను ఇస్తామన్నారు? ఎక్కడ ఇచ్చారు? కోటి రేషన్ కార్డులు క్రొత్తగా ఇచ్చామన్నారు? ఇచ్చినటువంటి కార్డులనే లాక్కుంటున్నారు. అలాగే

కోటి మందికి పింఛన్లు ఇచ్చామన్నారు. ఇచ్చినటువంటి పింఛన్లనే లాక్కుంటున్నారు. ఏం చెప్పినా సరే మన ప్రభుత్వం నోటి నుంచి అన్నీ లక్షలు, కోట్లే. ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు వాళ్ళసంక్షేమంలో కానీ, వాళ్ళ అభివృద్ధిలో కానీ అమలు అవలేదు కానీ అధ్యక్షా, రెండు విషయాలలో అమలు అయినాయి. మొదటిది అప్పులను రూ.1,25,000 కోట్లకు తీసుకువెళ్లారు. ఆ విషయంలో లక్షను దాటారు. రెండవది బడ్జెట్ విషయంలో కూడా రూ.1,16,000కే తీసుకు వెళ్ళారు. ఈ రెండు విషయాలలోనే లక్షలను, కోట్లను తీసుకువెళ్ళడం జరిగింది. గతంలో నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉండగా, వరల్డ్ బ్యాంకు నుంచి అప్పు తీసుకు వస్తే, ఆయనను వరల్డ్ బ్యాంకు జీతగాడు అని అన్నారు. 2004లో రూ.58,770 కోట్లు అప్పు ఉంటే, 2009కి రూ. 1,26,667 కోట్లు చేశారు. అంటే ఈ రోజున రాష్ట్రంలో రూ.19,600 తలసరి అప్పు ఉంది. ఆ రోజున దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు పుట్టబోయే బిడ్డకి కూడా అప్పుని సృష్టించారని అన్నారు. ఈ రోజు తాళి కట్టిన దగ్గరనుంచే మీరు అప్పుని సృష్టిస్తున్నారు. అసలు మీరు ఆ రోజున మమ్మల్ని ప్రపంచ బ్యాంకు జీతగాళ్ళని అన్నారు. ఇప్పుడు మిమ్మల్నేమనాలి. ప్రపంచ బ్యాంకు పాలేర్లు అని అనాలి. అలా అని రోశయ్య గారు మొన్న అసెంబ్లీలో ఒప్పుకున్నారు. అందుకనే కోట్ చేస్తున్నాను. ఈ రోజున ప్రపంచ బ్యాకు జీతగాళ్లు ఎవరో, ప్రపంచ బ్యాంకు పాలేర్లు ఎవరో తెలుస్తోంది.

(అంతరాయం)

ఎందుకంటే రోశయ్య గారు ఇచ్చిన బడ్జెట్ని చదువుతుంటే, రోడ్లకు రూ.3,165 కోట్లు, త్రాగు నీటికి సుమారు రూ.864 కోట్లు, అర్బన్ డెవలప్మెంట్కి రూ.1,670 కోట్లు ప్రపంచ బ్యాంకు నుంచి అప్పులు తెస్తున్నామంటున్నారు. అంటే దీనిని బట్టి మీరు ఎక్కడకు వెళ్ళి పోయారు? ప్రపంచ బ్యాంకు పాలేర్లు అయిపోయారా ! అదేమంటే మేము అప్పులు తీసుకువచ్చి స్నోలు, పౌడర్లు తయారు చేశామని రోశయ్య గారు అత్యంత అద్భుతంగా వివరించి చెబుతుంటారు. మీరు వచ్చి ఏం చేశారు? ప్రాజెక్టులు లేవు, కాలువలు త్రవ్వుతున్నారు. అంతా అడ్డగోలుగా జరుగుతోంది. అయినా, ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లు, బడుగు, బలహీన వర్గాలు స్నోలు, పౌడర్లు రాసుకోకూడదా ! మీ కాంగ్రెస్ వాళ్ళకు ఎందుకంత కడుపు మంట? వాళ్ళ మీద మీకు ఎందుకండీ అంత కడుపు మంట?

(అంతరాయం)

అధ్యక్షా, ఇక వ్యవసాయ శాఖకు వస్తే, నిజంగా మంత్రి రఘువీరా రెడ్డిగారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఎందుకంటే, పంటల భీమా పథకంలో రూ.801 కోట్ల రూపాయలను రికార్డు స్థాయిలో తీసుకు వచ్చారు. ఆయన తీసుకు వచ్చి రైతులకు ఇప్పించారు. నిజంగా మనస్ఫూర్తిగా ఆయనను అభినందిస్తున్నాను. కానీ, అనంతపురం, కడప జిల్లాలలో వాళ్ళే రైతులా? మా కృష్ణా జిల్లాలో రైతులు లేరా? ఆదిలాబాద్, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలలో రైతులు లేరా? అదేమంటే వాళ్లు పంటల బీమా కట్టలేదు అని మంత్రిగారు అంటున్నారు. ఆ దిశలో వాళ్ళని ప్రమోట్ చేయండి. అంతటి చైతన్యాన్ని కేవలం అనంతపురం, కడప జిల్లాలలోనే కాకుండా అక్కడ కూడా చూపించమంటున్నాము. మద్దతు ధరలు లేకుండా రైతులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా ఉయ్యూరు కృష్ణా జిల్లాలోని చెరకు రైతులు గత రెండు నెలలుగా ఉద్యమాలు, ఆందోళన చేస్తున్నారు. సమస్య ఎంత తీవ్రంగా ఉందంటే, ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మా నియోజకవర్గానికి చెందిన కాన్స్టిట్యుఎన్సీ మంత్రిగారు కూడా మాతో వచ్చి ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.

రా. 7.20

అంటే గవర్నమెంట్ కూడా ఈ రకంగా నిరసనలలో పాల్గొంటున్నది. పంచాయతీరాజ్ విషయానికి వస్తే చెప్పాల్సిన పనిలేదు. చెప్పుకుంటే మహాభారతం, భాగవతం, రామాయణాలు కలిసి సీతకష్టాలు అవుతాయి. పంచాయతీరాజ్‌ను ఎంఎల్ఏ రాజ్‌గా మార్చివేస్తున్నారు. ఇంకొక సందర్భంలో దాని గురించి చెబుతాను, చివరగా మద్యనిషేధం గురించి చెబుతాను. 1994-95 లో రూ. 1105 కోట్లు ఈ మద్యనిషేధం పైన ఆదాయం వస్తే 2010 లో ఒక్క జనవరి నెలలోనే రూ. 1173 కోట్లు ఆదాయం వచ్చింది. ఒక్క సంవత్సరానికి 1994 లో రూ. 1105 కోట్లు కాగా, 2010 జనవరి ఒక్క మాసంలోనే రూ. 1175 కోట్లు తెప్పించారు. అబ్బా, ఏమి ప్రగతి? మీ గొప్పదనం! శెభాష్! మంత్రిగారు ఎవరోగానీ వారికి మద్యరత్న బిరుదు ఇప్పిస్తే సరిపోతుంది. 2004 లో రు . 4497 కోట్లు ఆదాయం ఉంటే, ఈ సంవత్సరం రూ. 12240 కోట్లు వసూలు చేస్తున్నాము. 70 లక్షల మందికి రూ. 1932 కోట్లు ఖర్చుపెట్టి పెన్షన్లు ఇస్తున్నామని ఘనంగా చెప్పుకుంటూ అదే పేదప్రజల నుండి రూ. 12240 కోట్లు దోచివేస్తున్నారంటే ఇంతకంటే తెలివితేటలేముంటాయి? రఘువీరా రెడ్డిగారు మేము అమాయకులమని చెబుతున్నారు కాని ఎంత తెలివితేటలున్నవారు కూడా మీ ముందు బలాదూర్ అని తెలియజేస్తున్నాను. ఈవిధంగా మద్యపానంపైన ఆదాయం పెరగడం వలన మనం చింతిస్తున్నామా, గర్విస్తున్నామా ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోండి. మీరు గాంధీ వారసులా, బ్రాందీ వారసులా చెప్పండి. గాంధీ వారసులమని చెప్పుకుంటూ మద్యపానం పైన వేల కోట్లు వసూలు చేయవచ్చా? మీరే ఆలోచించండి. మీ ప్రభుత్వ పాలసీ ఏమిటి? ఒకసారి గౌరవ పెద్దలు రోశయ్యగారు చెప్పాలి. ఇదంతా ఎంత హాస్యంగా ఉందంటే, శాఖపేరు మద్య నిషేధ శాఖగా ఉండి ఇందులో మద్యం ఆదాయం విపరీతంగా పరవళ్లు తొక్కుతున్నది. కనీసం గౌరవనీయులు రోశయ్యగారు మద్యనిషేధ శాఖ పేరు మార్చి, మద్య ప్రోత్సాహక శాఖ అని పెడితే బాగుంటుంది. అలాగే పనిలో పనిగా ఆ మంత్రిగారికి మద్యరత్న బిరుదు ఇస్తే బాగుంటుందని తెలియజేస్తూ, చిట్టచివరగా ఈ బుక్‌లో రోశయ్యగారు చివరలో ఒక ముక్క చెప్పారు. వివిధ కేంద్రప్రభుత్వ పథకాలలో గణనీయమైన భాగం మనరాష్ట్రానికి ఇచ్చినందుకు సోనియాగాంధీగారికి, మనోమోహన్ సింగ్‌గారికి, ప్రణబ్ ముఖర్జీ గారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాని 8వ పేరాలో చెప్పారు. సంతోషం. మన రాష్ట్రం లాభపడితే, నేను కూడా కృతజ్ఞతలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. అదే పుస్తకంలో బడ్జెటు స్పీచ్‌లో రోశయ్యగారు ఈ రాష్ట్రానికి వరదలు వచ్చి, అతలాకుతలం కాబడి రూ.12,500 నష్టం వస్తే అంత గొప్పగా చెప్పుకునే కేంద్రం నుండి రూ. 1000 కోట్లు వచ్చింది. అందులో రూ. 500 కోట్లు విడుదల చేశారు. దానికోసం సోనియాగాంధీగారికి, మన్‌మోహన్ సింగ్‌గారికి కృత జ్ఞతలు చెప్పాలా సార్. ఇక రైల్వే బడ్జెటులో తీవ్రమైన అన్యాయం జరిగింది. పై పై మాటలు తప్ప న్యాయం ఏమాత్రం జరగలేదు. దేనికోసం కృతజ్ఞతలు చెప్పాలి? నేషనల్ హైవేస్ విషయంలో ఫిబ్రవరి 19 న విజయవాడ, హైదరాబాద్ నేషనల్ హైవేకి శంకుస్థాపన చేస్తామన్నారు. చేయలేదు. నేషనల్ హైవేస్‌లో మనకు జరుగుతున్న అన్యాయానికి కృతజ్ఞతలు చెబుతారా? పోలవరం, ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా ఇంతవరకు గుర్తించలేదు. దానికోసం కృతజ్ఞతలు చెబుతారా? 33 మంది ఎంపిలు మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తుంటే, క్యాబినెట్ మినిస్టరుగా కేవలం ఒక్కరు మాత్రమే ఉన్నారు. పక్కన కర్ణాటకకు ఏవిధంగా ఇచ్చారు? తమిళనాడుకు ఏ విధంగా ఇచ్చారు. కేవలం సహాయ మంత్రులుగా అతి కొద్దిమందికి ఇస్తే మాకు ఎటువంటి పనిలేదు, ఫైల్స్ రావడంలేదని మీటింగ్ పెట్టుకుని ప్రధానమంత్రిగారిని కలిసి వారికి చెప్పారు .

(గౌరవసభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు అభ్యంతరం తెలిపారు)

– సరే, మీరన్నట్లుగా మీము చేశాము కాబట్టి ప్రతిపక్షంలో వున్నాము. మీరు అధికార పార్టీ సభ్యులుగా చేస్తున్నారు రుద్రరాజుగారూ, ఒకరికి క్యాబినెట్ మినిస్టరు ఇచ్చారు. ఇది ఎంత అవమానం అని చాలా బాధపడుతున్నాను. మనకు మంత్రి పదవులు లేనందుకు తెలుగువాడిగా, తెలుగుప్రజలలో ఒకడిగా, ఆంధ్రుడిగా చాలా బాధపడుతున్నాను. దీనికి మనం సిగ్గుపడవద్దా? దీనికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. కృష్ణానదిపైన కర్ణాటకలో ప్రాజెక్టులు కట్టి మనకు నీళ్లు రానివ్వడంలేదు. గోదావరి పైన మహారాష్ట్ర వారు ప్రాజెక్టులు కట్టి నీళ్లు రానివ్వకుండా చేస్తున్నారు. దీనికి కృతజ్ఞతలు చెప్పుకోవాలా?

శ్రీ కె. రోశయ్య : రాజేంద్రప్రసాద్‌గారూ, మీ కన్‌క్లూజన్‌కు నేను అడ్డం రావడంలేదు. మధ్యలో మీరేమన్నారంటే, దేనికి వాళ్లకు ధన్యవాదాలు చెప్పాడం అన్నారు. ఎక్కడ ధన్యవాదాలు చెప్పాలో కృతజ్ఞతలు చెప్పాలో అక్కడ చెప్పాము. ఇంకా సహాయం రావలసినచోట సహాయం కావాలని అడిగాము. తిని తినలేదని వాకిట్లోకి వెళ్లి తిడితే న్యాయం కాదు. సహాయం జరిగినపుడు జరిగిందని చెప్పాలి. రైల్వే గురించి మాట్లాడారే, అది మాట్లాడదగింది కాదు. ఆలోచించండి. గతంలో ఏ ఏ రైల్వే ప్రాజెక్టులు వచ్చాయి? ఈసారి భారతదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏ రకమైన మర్యాద మన్నన చూపించారు. నిజాన్ని అప్రిషియేట్ చేయకపోతే కష్టం. వదిలిపెట్టండి. అది వేరు. మహిళా బిల్ పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి వీలుగా కేంద్రం క్రియేట్ చేశారు. That is U.P.A. Government. యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారికి, మన్‌మోహన్ సింగ్‌గారికి ధన్యవాదాలు చెప్పాము. రాజేంద్రప్రసాద్‌గారు మంచిపని చేస్తే వారు మంచిపని చేశారని చెప్పడంలో నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మంచి చెప్పను అని ఒట్టు వేసుకుంటే పద్ధతి కాదు. మీరు చాలా మాట్లాడారు . నేను జవాబు చెప్పదలచుకోలేదు. అది ఒక్కటీ దయచేసి కరక్టు చేసుకోవాలి .

MR. CHAIRMAN: Now the House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i.e. on Thursday, the 04th day of March, 2010.

(The House then adjourned at 7.28 p.m. to meet again at 10.00 a.m. on Thursday, the 04th day of March, 2010.